ఆదివారం
16•2•2020
కరీంనగర్
• వెల. రూ. 8
• సంపుటి 9 • సంచిక 232
• పేజీలు : 12 + 16 + 32 పేజీల ఆదివారం అనుబంధం

నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక

WWW. NTNEWS.COM
/NTDAILYONLINE

PUBLISHED FROM KARIMNAGAR I HYDERABAD I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD

- రాష్ట్ర బడ్జెట్‌పై చర్చించనున్న మంత్రివర్గం
- వాస్తవిక అంచనాలతో బడ్జెట్ రూపకల్పన
- ప్రతిపైసాకూ పక్కాగా లెక్క
- అనవసర పద్దులకు దూరం
- ఇప్పటికే పలు ప్రతిపాదనలు సిద్ధం

క్యాబినెట్ భేటీ నేడు

మార్చి మొదటివారంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు!

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

తెలంగాణ బడ్జెట్‌పై చర్చించేందుకు రాష్ట్ర మంత్రి వర్గం ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన ఆదివారం సాయంత్రం 4 గంటలకు ప్రగతి భవన్‌లో సమావేశం కానున్నది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు, కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావలసిన నిధులతోపాటు పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి తదితర అంశాలపై కూడా ఈ భేటీలో చర్చించనున్నట్టు తెలుస్తున్నది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి మొదటివారంలో ప్రారంభమయ్యే అవకాశమున్నది. ఈ నేపథ్యంలో బడ్జెట్ రూపకల్పనకు ప్రభుత్వం కసరత్తును వేగవంతం చేసింది. వచ్చే (2020-21) ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ఈ సమావేశాల్లో ప్రవేశపెడతారు. బడ్జెట్ రూపకల్పనకు సంబంధించి ఆర్థికశాఖ ఇప్పటికే పలు అంచనా ప్రతిపాదనలను సిద్ధంచేసినట్టు సమాచారం. కేంద్ర ప్రభుత్వం ఈ నెల 1న పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాత నెలకొన్న పరిస్థితులను గమనంలోకి తీసుకొని అధికారులు బడ్జెట్ లెక్కలను రూపొందిస్తున్నారు. దేశంలో నెలకొన్న ఆర్థిక మాంద్యం, కేంద్ర పన్నుల వాటాలో తగ్గుదల, గ్రాంట్లలో కోత, జీఎస్డీపీ (గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్ట్) వృద్ధిరేటు.. తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధంచేస్తున్నారు. ఆదాయవ్యయాలను పక్కాగా లెక్కిస్తున్నారు. అనవసర పద్దులకు పోకుండా అవసరమైన పనుల ప్రతిపాదనలను మాత్రమే ఆయా శాఖల నుంచి తెప్పించుకొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో చేసినట్టుగానే భారీ అంచనాలకు పోకుండా వాస్తవిక అంచనాలతో 2020-21 బడ్జెట్‌ను రూపొందించాలని సీఎం కేసీఆర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చినట్టు సమాచారం. 15వ ఆర్థికసంఘం సిఫారసుల

మిగతా 2వ పేజీలో

సహకార జయభేరి

830కిపైగా సంఘాల్లో టీఆర్ఎస్ మద్దతుదారుల ఘనవిజయం

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో మూడో వార్డు నుంచి డైరెక్టర్‌గా టీఆర్ఎస్ పార్టీ మద్దతుతో విజయం సాధించిన రాంచంద్రారెడ్డిని ఎత్తుకొని ఆనందం వ్యక్తం చేస్తున్న గులాబీ శ్రేణులు

- సీఎం కేసీఆర్ రైతు సంక్షేమ పథకాలకు కర్షకుల జేజేలు
- ప్యాక్స్ ఎన్నికల్లో 79.36% పోలింగ్ నమోదు
- నేడు 904 పీఏసీఎస్ చైర్మన్లు, వైస్ చైర్మన్ల ఎన్నిక
- డీసీసీబీ అధ్యక్ష ఎన్నికలకు 17న నోటిఫికేషన్
- రైతాంగానికి మంత్రి కేటీఆర్ ధన్యవాదాలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘాల (పీఏసీఎస్- ప్యాక్స్) ఎన్నికల్లోనూ గులాబీ జెండా సగర్వంగా రెపరెపలాడింది. శనివారం జరిగిన ఎన్నికల్లో టీఆర్ఎస్ మద్దతుదారులు విజయదుందుభి మోగించారు. 904 పీఏసీఎస్‌లకుగాను ఏకగ్రీవాలతో కలుపుకొని 830కిపైగా ప్యాక్స్‌ల్లో ఏకపక్షంగా విజయం సాధించగా.. ప్రతిపక్ష పార్టీల మద్దతుదారులు కనుచూపుమేరలో ఎక్కడా కనిపించని పరిస్థితి నెలకొన్నది. ఈ ఎన్నికల్లో అద్భుత విజయాన్ని అందించిన రైతాంగానికి టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కే తారకరామారావు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. సహకార ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటినుంచే టీఆర్ఎస్ మద్దతుదారులకు రైతాంగం పూర్తిగా వెన్నంటి నిలిచింది. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలుచేస్తున్న రైతు సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులైన కర్షకులు.. సహకార ఎన్నికల్లో టీఆర్ఎస్ మద్దతుదారులు గెలిస్తేనే తమకు తగిన న్యాయం జరుగుతుందని భావించి ఏకపక్షంగా తీర్పు ఇచ్చారు. నామినేషన్ల ఉపసంహరణ నాటికే 30 శాతానికిపైగా డైరెక్టర్లు ఏకగ్రీవమయ్యారు. మిగిలిన డైరెక్టర్ల పదవులకు జరిగిన ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గులాబీ మద్దతుదారులే గెలిచారు. సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా, వ్యవసాయానికి సరిపడ సాగునీరు, మిషన్ కాకతీయ, రుణమాఫీ ఇలా అనేక పథకాలు రైతుల మనసుల్లో నిలిచాయి. దీంతో అన్నదాతల గుండెల్లో కేసీఆర్ గూడుకట్టుకొన్నారు. సీఎంపై అన్నదాతలకున్న అపారమైన అభిమానం సహకార ఎన్నికల్లో ప్రస్ఫుటమైంది. సీఎం ఆదేశాలమేరకు సహకార ఎన్నికల్లో ఎమ్మెల్యేలే పూర్తి బాధ్యతలు తీసుకొని, అభ్యర్థులను ఎంపిక చేసుకొన్నారు. స్థానికంగా పార్టీ నాయకులను సమన్వయం చేసుకొని అభ్యర్థుల విజయంలో కీలకపాత్ర పోషించారు. పార్టీకోసం ఇన్నాళ్లు కష్టపడినవారిని, రైతాంగం సేవలో ఉన్నవారిని ఎంపిక చేశారు. రైతాంగం కష్టాలను తొలిగించిన కేసీఆర్ పార్టీని తాము గెలిపించుకొన్నామనే సంతృప్తి రైతాంగంలోనూ వ్యక్తమైంది.

మేడ్చల్ జిల్లాలో అత్యధికంగా ఓటింగ్

రాష్ట్రవ్యాప్తంగా 747 ప్యాక్స్‌లలో 6,248 ప్రాదేశిక నియోజకవర్గాలకు (డైరెక్టర్లకు) జరిగిన ఎన్నికల్లో 79.36% పోలింగ్ నమోదైంది. ఈ సంఘాల్లో మొత్తం 11,48,759 మంది ఓటర్లు ఉండగా, 9,11,599 మంది తమ ఓటుహక్కును వినియోగించుకొన్నారు. అత్యధికంగా మేడ్చల్ జిల్లాలో 89.82% ఓటింగ్ నమోదు కాగా, అత్యల్పంగా నారాయణ్‌పేట జిల్లాలో 55.78 % నమోదైనట్టు రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ ప్రకటించింది. మొత్తం 906 ప్యాక్స్‌లు ఉండగా, ఫిబ్రవరి 3న 904 ప్యాక్స్‌లలోని 11,653 డైరెక్టర్ల పదవులకు ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చారు. నామినేషన్ల

మిగతా 2వ పేజీలో

ఐటీశాఖకు ఈ గవర్నెన్స్ అవార్డు

ఆధునిక సాంకేతికతను సమర్థంగా వినియోగించుకొంటున్న ఈఎస్డీకి పురస్కారం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: తెలంగాణ ఐటీ శాఖలోని ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ (ఈఎస్డీ) విభాగానికి మరో అవార్డు లభించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ)ను వినియోగించి ప్రజలకు మెరుగైన సేవలందించడంతోపాటు పెన్షనర్లకు సెల్ఫీ ద్వారా లైఫ్ సర్టిఫికెట్లు అందజేస్తున్నందుకు ఈ-గవర్నెన్స్ క్యాటగిరీలో ఈ అవార్డును కైవసం చేసుకున్నది. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో శనివారం ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్ నిర్వహించిన టెక్నాలజీ సభలో తెలంగాణ ఈఎస్డీ ప్రాజెక్టు మేనేజర్ బజ్జూరి నరసింహారావు ఈ అవార్డును అందుకొన్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి ప్రజలకు అత్యుత్తమ సేవలందిస్తున్న రాష్ట్రాలకు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్ ఏటా ఈ అవార్డులను అందజేస్తున్నది.

ఉంటామో.. లేదో!

ఏజీఆర్ బకాయిల కేసు నేపథ్యంలో వొడాఫోన్ ఐడియా నిరాశ

సవరణ అభ్యర్థనపై సుప్రీంకోర్టు ఆదేశాలపైనే ఆధారం

బాకీలు చెల్లిస్తామని ప్రకటించిన సంస్థ

7

చికెన్ ధరలు (వెన్‌కాబ్) (రూ.)

ఫారం ధర	54.00	రిటైల్ లైవ్	76.00
డ్రెస్‌డ్	110.00	స్కిన్‌లెస్	125.00

గుడ్ల ధరలు (వందకు) (రూ.)

హైదరాబాద్	401.00	రంగారెడ్డి	401.00
మెదక్	401.00	కరీంనగర్	404.00
వరంగల్	404.00	డజన్ ధర	60.00

రూ.3481 కోట్లతో సీతమ్మసాగర్

బహుళార్థసాధక ప్రాజెక్టుగా నిర్మాణం

ఎల్లంపల్లి నుంచి మూడో టీఎంసీ తరలింపునకు రూ. 10,806 కోట్లు • వేర్వేరుగా ఉత్తర్వులు జారీ!

గోదావరి నీటి ప్రవాహం ఉన్నప్పుడు దుమ్ముగూడెం ఆనకట్ట (ఫైల్)

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

ఒకవైపు సాగునీరు.. మరోవైపు విద్యుదుత్పత్తి లక్ష్యంగా సీతమ్మసాగర్ (దుమ్ముగూడెం)ను రూ.3,481 కోట్లతో బహుళార్థసాధక ప్రాజెక్టుగా చేపట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా ఎల్లంపల్లి జలాశయం నుంచి శ్రీరాజరాజేశ్వర జలాశయం వరకు మూడో టీఎంసీని తరలించే పనులను రూ.10,806 కోట్లతో చేపట్టేందుకు కూడా ప్రభుత్వం అనుమతి ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చినట్టు సమాచారం. దుమ్ముగూడెం బరాజ్‌ను కేవలం సాగునీటికోసమే కాకుండా.. గోదావరిపై చెప్పుకోదగిన జలవిద్యుత్ కేంద్రం లేదనే లోటును తీర్చేలా ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు రూపకల్పన చేశారు. 37 టీఎంసీల నీటినిల్వతో చేపడుతున్న ఈ బరాజ్ వద్ద సాంకేతికంగా హెడ్ అనుకూలంగా ఉండటంతో ఏకంగా 320 మెగావాట్ల

మిగతా 2వ పేజీలో

11 సీఈ యూనిట్లుగా నీటిపారుదలశాఖ

పునర్వ్యవస్థీకరణకు ప్రతిపాదనలు సిద్ధం

పంప్‌హౌజ్‌లు, డాటా నిర్వహణకు రెండు విభాగాలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: తెలంగాణ నీటిపారుదలశాఖ పునర్వ్యవస్థీకరణకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. రాష్ట్రంలో పదకొండు సీఈ యూనిట్లుగా ఈ ప్రక్రియను చేపట్టాలని ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారులకు సూచించారు. ఈ క్రమంలో రెండ్రోజుల క్రితం నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శి రజత్‌కుమార్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ప్రతిపాదనలు కొలిక్కివచ్చాయి. సీఎం ఆదేశానుసారం ప్రత్యేకంగా కృష్ణా, గోదావరి ప్రాజెక్టుల

మిగతా 8వ పేజీలో

19న ఎంసెట్ నోటిఫికేషన్

21 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం • మార్చి 30 వరకు దరఖాస్తులకు గడువు

మే 4 నుంచి 11 వరకు ప్రవేశపరీక్షలు • షెడ్యూల్ జారీచేసిన ఉన్నత విద్యామండలి చైర్మన్ పాపిరెడ్డి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

రాష్ట్రంలోని ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కాలేజీలలో సీట్ల భర్తీకోసం మే 4 నుంచి 11వ తేదీవరకు నిర్వహించనున్న టీఎస్ ఎంసెట్-2020 షెడ్యూల్‌ను జారీచేశారు. ఈ షెడ్యూల్ ప్రకారం ఈ నెల 19న ఎంసెట్ నోటిఫికేషన్ విడుదలకానున్నది. శనివారం జేఎన్టీయూహెచ్‌లో నిర్వహించిన ఎంసెట్ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశానికి ఆ వర్సిటీ ఇంచార్జి వీసీ జయేశ్‌రంజన్ హాజరయ్యారు. షెడ్యూల్ విడుదల తర్వాత ఉన్నత విద్యామండలి చైర్మన్ తుమ్మల పాపిరెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 21 నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవడానికి విద్యార్థులకు అవకాశం కల్పించామన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు మార్చి 30 వరకు గడువు విధించామని వివరించారు. ఏప్రిల్ 20 నుంచి మే 1వ తేదీవరకు హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని చెప్పారు. గతంలో మాదిరిగానే ఈసారి కూడా పరీక్షలకు ఒక్క నిమిషం నిబంధన వర్తిస్తుందని, ఈ విషయంలో విద్యార్థులు, తల్లిదండ్రులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎంసెట్ కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ గోవర్ధన్ మాట్లాడుతూ.. గతంలో మాదిరిగానే ఈసారి ప్రవేశ పరీక్షల ఫీజులు నిర్ణయించామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీలతో పాటు పీహెచ్‌సీవారికి ఫీజులో 50శాతం మినహాయించామన్నారు. ఈ మేరకు జనరల్ అభ్యర్థులు రూ.800, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ

మిగతా 2వ పేజీలో

శనివారం మీడియాతో మాట్లాడుతున్న ఉన్నత విద్యామండలి చైర్మన్ తుమ్మల పాపిరెడ్డి



epaper.ntnews.com

విధ్వంసానికి సమాజంలో చోటులేదు

ట్విట్టర్‌లో మంత్రి కేటీఆర్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: పౌరసమాజంలో విధ్వంసచర్యలకు ఏమాత్రం చోటులేదని రాష్ట్ర పురపాలక, ఐటీ, పరిశ్రమలశాఖల మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. వాలంటైన్స్ డే (ప్రేమికుల దినోత్సవం) సందర్భంగా హైదరాబాద్‌లో బజరంగ్‌దళ్ కార్యకర్తలు విధ్వంసం సృష్టించడంపై శనివారం ఆయన ట్విట్టర్ ద్వారా స్పందించారు. 'విధ్వంస చర్యలకు పౌరసమాజంలో చోటులేదు. మరీ ముఖ్యంగా అందమైన హైదరాబాద్ నగరంలో అసలే చోటులేదు' అని ట్వీట్ చేశారు. బజరంగ్‌దళ్ కార్యకర్తల చర్యలను వెంటనే అరికట్టిన సైబరాబాద్ పోలీసులను మంత్రి కేటీఆర్ అభినందించారు.

శనివారం భువనేశ్వర్‌లో ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్ నిర్వహించిన టెక్నాలజీ సభలో అవార్డును అందుకొంటున్న తెలంగాణ ఐటీశాఖలోని ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ ప్రాజెక్టు మేనేజర్ బజ్జూరి నరసింహారావు

రేపటి నుంచి 'సమ్ ఇన్‌ఫ్రా' సదస్సు

హైదరాబాద్‌లో నిర్వహించనున్న సీఐఐ

మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక చర్చ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) దక్షిణాది రీజియన్ ఈ నెల 17, 18 తేదీల్లో హైదరాబాద్‌లోని ట్రైడెంట్ హోటల్‌లో 'సమ్ ఇన్‌ఫ్రా' సదస్సును నిర్వహించనున్నది. ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రభుత్వరంగ సంస్థలకు చెందిన ముఖ్య ప్రతినిధులు, పారిశ్రామిక నిపుణులు ఈ సదస్సులో పాల్గొని దక్షిణాది రాష్ట్రాల్లో మౌలిక సదుపాయాల సమీకృతాభివృద్ధిపై ప్రత్యేకంగా చర్చిస్తారు. భారత మౌలిక సదుపాయాల రంగం 2022 నాటికి ప్రపంచంలోనే మూడో అతిపెద్ద రంగంగా అభివృద్ధి చెందుతుందని, 2030 నాటికి దేశ నిర్మాణరంగం ట్రిలియన్ డాలర్లకు చేరే అవకాశమున్నదని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో మౌలిక సదుపాయాల రంగంలోకి విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు తీసుకోవాల్సిన విప్లవాత్మక నిర్ణయాలు, లాజిస్టిక్స్ విభాగంలో మల్టీమోడల్ హబ్‌ల పాత్ర తదితర అంశాలపై ఈ సదస్సులో ప్రత్యేకంగా చర్చించనున్నారు. దక్షిణాది నగరాల్లో వ్యర్థాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు అనుసరించాల్సిన విధానాలు, పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటు లాంటి అంశాలపై కూడా ఈ సదస్సులో చర్చించనున్నట్టు 'సమ్ ఇన్‌ఫ్రా' కో-చైర్మన్ సీ శేఖర్‌రెడ్డి తెలిపారు.

పడిపోతున్న రాత్రి ఉష్ణోగ్రతలు

ఉత్తర, వాయవ్య దిశలనుంచి వీస్తున్న గాలులు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో రాత్రి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఉత్తర, వాయవ్య దిశలనుంచి వీస్తున్న గాలుల ప్రభావం వల్ల దాదాపు రెండు నుంచి మూడు డిగ్రీల మేర తగ్గుతున్నాయి. ప్రస్తుతం వాయవ్య దిశనుంచి గాలులు వీస్తున్నట్టు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో శుక్రవారం అర్ధరాత్రి చలి అనూహ్యంగా పెరిగింది. సంగారెడ్డి జిల్లా కోహీర్, రంగారెడ్డి జిల్లా తాళ్లపల్లి, మంగళపల్లి, ఎలిమినేడు, వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట, మర్పల్లి, బంట్వారం, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా గిన్నెదారి, సిర్పూర్, మేడ్చల్ జిల్లా ఉప్పల్, కుత్బుల్లాపూర్, నాగర్‌కర్నూల్ జిల్లా బాలమూర్ తదితర ప్రాంతాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు 11నుంచి 12.5 డిగ్రీలుగా నమోదయ్యాయి. పగలు గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణంగా నమోదవుతున్నాయి. ఎండల తీవ్రత క్రమంగా పెరుగుతున్నది. రాగల మూడురోజులవరకు పొడివాతావరణం ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి రాజారావు తెలిపారు.

పంచాయతీరాజ్‌లో పదోన్నతులకు కమిటీ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: పంచాయతీరాజ్‌శాఖలో పదోన్నతుల కోసం కమిటీని ఏర్పాటుచేస్తూ ఆ శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా శనివారం ఉత్తర్వులు జారీచేశారు. మొదటి, ద్వితీయ శ్రేణుల్లోని గెజిటెడ్ పోస్టులకు కమిటీ సభ్యులు పదోన్నతులు కల్పించనున్నారు. కమిటీ కన్వీనర్‌గా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్, మెంబర్లుగా పంచాయతీరాజ్‌శాఖ ఈఎన్సీ, జాయింట్ సెక్రటరీ వ్యవహరించనున్నారు. కమిటీ రెండేండ్లపాటు కొనసాగనున్నది.

సహకార జయభేరి

మొదటిపేజీ తరువాయి...

ఉపసంహరణ తర్వాత 157 ప్యాక్స్‌లలో ఉన్న మొత్తం 2,017 మంది డైరెక్టర్లు ఏకగ్రీవమయ్యారు. మిగిలిన సొసైటీలలో 3,388 డైరెక్టర్ పదవులు కలిపి మొత్తం 5,405 ఏకగ్రీవమయ్యాయి. దీంతో శనివారం 747 సొసైటీల్లో 6,248 డైరెక్టర్ల పదవులకు పోటీపడ్డారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎన్నికలు జరుగగా, మధ్యాహ్నం 2 గంటలనుంచి కౌంటింగ్, ఫలితాలు వెలువడ్డాయి. ఆదివారం జరిగే చైర్మన్ల ఎన్నికల్లో 95 శాతానికిపైగా పదవులను టీఆర్ఎస్ మద్దతుదారులు గెలుచుకోనున్నారు. అనంతరం జరిగే జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) చైర్మన్లను కూడా గులాబీ పార్టీ సులువుగా గెలుచుకోనున్నది.

నేడు చైర్మన్ల ఎన్నిక

ప్యాక్స్‌లకు ఎన్నికైన 11,653 మంది డైరెక్టర్లు ఆదివారం 904 ప్యాక్స్‌లకు చైర్మన్, వైస్ చైర్మన్లను ఎన్నుకోనున్నారు. ఉదయం 9 గంటల నుంచి ఈ ప్రక్రియ ప్రారంభం కానున్నది. నామినేషన్ల స్వీకరణ తర్వాత చేతులెత్తే పద్ధతి ద్వారా చైర్మన్లను ఎన్నుకొంటారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్లు వారి పేర్లను అధికారికంగా వెల్లడిస్తారు. ప్యాక్స్ చైర్మన్లు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) అధ్యక్షులను ఎన్నుకొంటారు. ఈ నేపథ్యంలో డీసీసీబీ అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి ఈ నెల 17న నోటిఫికేషన్ జారీచేస్తారు. ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికనే డీసీసీబీ అధ్యక్షులను ఎన్నుకొంటారు.

భార్యాభర్తల విజయం

నారాయణపేట జిల్లా నర్వ మండలంలో డైరెక్టర్ పదవులకు జరిగిన ఎన్నికల్లో 2వ, 3వ ప్రాదేశిక నియోజకవర్గాల నుంచి టీఆర్ఎస్ మద్దతుతో పోటీచేసిన భార్యాభర్తలు తీలేటి స్వాతి, తీలేటి లక్ష్మీకాంత్‌రెడ్డి విజయం సాధించారు. కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం గట్టుదుద్దెనపల్లి విశాల సహకార సంఘం పరిధిలోని 4వ వార్డుకు జరిగిన ఎన్నికల్లో ఔదరి విజయతో పాటు వరకోలు శైలజకు చెరి సమానంగా 69 ఓట్లు చొప్పున వచ్చాయి. దీంతో డ్రా తీయగా టీఆర్ఎస్ మద్దతుదారు ఔదరి విజయ గెలుపొందారు. తిమ్మాపూర్ మండలం పోరండ్ల సొసైటీ పరిధిలోని 5వ వార్డులో ఇద్దరు అభ్యర్థులకు సమాన ఓట్లు రావడంతో ఎన్నికల అధికారులు టాస్ నిర్వహించగా, టీఆర్ఎస్ మద్దతుదారు నాంపెల్లి అంజనేయులును విజయం వరించింది. పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ పరిధిలో 7వ వార్డులో ఇద్దరికీ సమాన ఓట్లు రాగా, అధికారులు తీసిన లక్కీడ్రాలో కాంగ్రెస్ మద్దతుదారు బోగె లింగయ్య గెలుపొందారు. జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం పోరుమల్ల 5వ వార్డులో జంబుక సాయికుమార్, సల్ల భాగ్యకు సమాన ఓట్లు రావడంతో ఎన్నికల అధికారి టాస్ వేశారు. ఈ టాస్‌లో గెలుపు జంబుక సాయికుమార్‌ను (టీఆర్ఎస్) వరించింది. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెన్కేపల్లి-సైదాపూర్ ఎన్నికల్లో 4వ బ్లాక్‌లో గుండేటి జయకృష్ణ, కరీంనగర్‌లోని 9వ వార్డులో ఉల్లెందుల లక్ష్మి, తిమ్మాపూర్ మండలం పోరండ్ల సొసైటీ పరిధిలోని 9వ వార్డులో టీఆర్ఎస్ మద్దతుదారు గంకిడి చిన్న సత్యనారాయణరెడ్డి ఒక్క ఓటు తేడాతో విజయం సాధించారు.

శనివారం సహకార ఎన్నికల్లో విజయంతో సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం చీదెళ్లలో టీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

శనివారం జనగామ జిల్లా దేవరుప్పుల ఉన్నత పాఠశాలలోని పోలింగ్ బూత్‌లో కిక్కిరిసిన ఓటర్లు

రైతాంగానికి ధన్యవాదాలు: కేటీఆర్

పీఏసీఎస్ ఎన్నికల్లో అత్యద్భుతమైన విజయాన్ని అందించిన రాష్ట్ర రైతాంగానికి టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కే తారకరామారావు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. 90 శాతానికిపైగా సహకార సంఘాల్లో టీఆర్ఎస్ మద్దతుదారులు విజయం సాధించారని ఆయన ట్వీట్‌చేశారు. డీసీసీబీ, డీసీఎంఎస్ ఎన్నికల్లో వందకు వంద శాతం టీఆర్ఎస్ మద్దతుదారులు గెలుస్తారని ధీమా వ్యక్తంచేశారు.

ఉమ్మడి జిల్లాల్లో సహకార సంఘాల ఎన్నికల ఫలితాలు

జిల్లా పేరు	మొత్తం సంఘాలు	ఏకగ్రీవాలు	ఎన్నికలు జరిగినవి	టీఆర్ఎస్	కాంగ్రెస్	బీజేపీ	ఇతరులు
వరంగల్	97	13	84	76	08	-	-
నిజామాబాద్	144	38	106	105	-	01	-
నల్లగొండ	109	13	96	83	10	-	03
మెదక్	111	14	97	81	15	01	-
పాలమూరు	76	05	71	67	01	01	02
ఖమ్మం	97	36	61	46	04	-	11
కరీంనగర్	125	12	113	105	04	01	03
ఆదిలాబాద్	77	22	55	52	01	02	-
రంగారెడ్డి	68	04	64	52	09	01	02

ముహూర్తం

సూర్యోదయం: 6.43 గంటలకు

సూర్యాస్తమయం: 6.11 గంటలకు

వికారినామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరరుతువు, మాఘమాసం, కృష్ణపక్షం అష్టమి మధ్యాహ్నం 3.13 వరకు, తదుపరి నవమి, నక్షత్రం: విశాఖ ఉదయం 5.10 వరకు, తదుపరి అనురాధ సోమవారం తెల్లవారుజాము 4.54 వరకు, అమృతఘడియలు: సాయంత్రం 6.37 నుంచి రాత్రి 8.11 వరకు, రాహుకాలం: సాయంత్రం 4.45 నుంచి 6.11 వరకు, దుర్ముహూర్తం: సాయంత్రం 4.38 నుంచి 5.25 వరకు, వర్జ్యం: ఉదయం 9.07 నుంచి మధ్యాహ్నం 10.42 వరకు.

ఏడాదికి 530 టీఎంసీలు

- కాళేశ్వరం ద్వారా గోదావరి జలాలు ఎత్తిపోత
- నాలుగుదశాబ్దాల ప్రాణహిత ప్రస్థానంపై సీఎం అధ్యయనం
- కాలం మంచిగైతే కాళేశ్వరం మోటర్లకు విశ్రాంతి
- ఏడాది పొడవునా నిండుకుండల్లా జలాశయాలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

రాష్ట్రంలో సాగునీటి సరఫరా, వ్యవసాయం రూపురేఖలను మార్చే బృహత్తర ప్రాజెక్టు ఫలాలు సంపూర్ణంగా అందేందుకు రంగం సిద్ధమైంది. గతేడాది జూన్ 21న ప్రారంభించిన కాళేశ్వరం పథకం ద్వారా ఏడాదికి ఏకంగా 530 టీఎంసీల గోదావరి జలాలను ఎత్తిపోసే శాశ్వత కార్యాచరణపై సీఎం కేసీఆర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏటా సరాసరిన మూడువేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్న గోదావరిజలాల్లో వంద టీఎంసీలు కూడా వాడుకోవడం పెద్దసవాలు. మంచి వర్షాలు కురిసి.. అందునా మహారాష్ట్రలోని బాబ్లీ మీదుగా వరద వస్తే తప్ప శ్రీరాంసాగర్ ద్వారా ఆ నీటిని వాడుకోలేని పరిస్థితి. ఎస్సారెస్పీ ఒక్కసారి ఖాళీఅయితే మరుసటి ఏడాది వర్షాకాలం దాకా ఎదురుచూడాల్సిందే. ఇదంతా... కాళేశ్వరం ప్రాజెక్టుకు ముందు తెలంగాణ గోస. కానీ, కాళేశ్వర శకం మొదలయ్యాక 2019-20 నీటి సంవత్సరంలో దాదాపు 400 టీఎంసీల వరకు వినియోగం చేరింది. 2020-21 నీటి సంవత్సరంలో 530 టీఎంసీలు ఎత్తిపోసేలా శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు సీఎం కేసీఆర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. గోదావరిలోకి ప్రాణహిత జలాలు ఎంతమేరకు వస్తున్నాయి.. ట్రెండ్ ఎలా మారింది.. ఇలా అన్నికోణాల్లో కేంద్ర జలసంఘం గత 40ఏండ్ల రికార్డును సీఎం కేసీఆర్ ఔపోసన పట్టారు. వాటన్నింటినీ క్రోడీకరించి ఏడాదిలో కాళేశ్వరం ద్వారా 530 టీఎంసీలను ఎలా మళ్లించాలో వివరించారు. జూన్ నెలలో ప్రాణహితకు వరద మొదలై క్రమంగా పెరుగుతుంది. నవంబర్‌లో క్రమంగా తగ్గుముఖం పడుతుంది. ఈ రెండు నెలల్లో నెలకు 60 టీఎంసీల చొప్పున 120 టీఎంసీలను మళ్లించాలి. జూలై, ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో ప్రాణహిత నుంచి ఉధృతమైన వరద ఉంటుంది. ఈ నాలుగు నెలల్లో నెలకు 90 టీఎంసీల చొప్పున 360 టీఎంసీలు ఎత్తిపోయాలి. మిగిలిన ఆర్నెళ్లలో గరిష్ఠంగా 50 టీఎంసీలు ఎత్తిపోయాలి. ఇలా ఏడాదికి 530 టీఎంసీలను కాళేశ్వరం ద్వారా మళ్లించాలి.

శనివారం రాత్రి ఒకేసారి లక్ష్మీపంప్‌హౌజ్‌లోని 11 మోటర్ల నుంచి పరుగులు తీస్తున్న గోదావరి జలాలు

లక్ష్మీబరాజ్, పంప్‌హౌజ్‌ల అరుదైన రికార్డులు

కాళేశ్వరం ప్రాజెక్టు ఒకేరోజు.. ఒకే సమయంలో రెండు రికార్డులను నమోదుచేసింది. ఇందుకు లక్ష్మీబరాజ్, పంప్‌హౌజ్‌లు వేదికయ్యాయి. సీఎం కేసీఆర్ ఆదేశాలమేరకు అధికారులు శనివారం రాత్రి లక్ష్మీపంప్‌హౌజ్‌లో మోటర్లను ప్రారంభించారు. ఒక్కొక్కటిగా పంప్‌హౌజ్‌లోని మొత్తం 11 మోటర్లను విజయవంతంగా ఆన్‌చేశారు. తొలిసారిగా పంప్‌హౌజ్‌నుంచి రెండు టీఎంసీల జలాలు గ్రావిటీ కాల్వలోకి పరుగులు తీశాయి. సరస్వతి బరాజ్‌కు జలాలను తరలించేందుకు 13.5 కి.మీ. మేర చేపట్టిన ఈ గ్రావిటీ కాల్వలో ఒకేసారి 2 టీఎంసీలు పారడం కూడా ఇదే తొలిసారి. దీంతోపాటు లక్ష్మీబరాజ్ శనివారం రాత్రి నిండుకుండలా మారింది. సముద్రమట్టానికి 100 మీటర్ల ఎత్తులో నిర్మించిన ఈ బరాజ్ పూర్తిస్థాయి నిల్వసామర్థ్యం 16.17 టీఎంసీలు కాగా, శనివారం రాత్రి బరాజ్‌లో 100 మీటర్ల ఎత్తులో 16.17 టీఎంసీల మేర జలాలు కనువిందుచేశాయి. ఒకేరోజు బరాజ్‌లో పూర్తిస్థాయి నిల్వ, పంప్‌హౌజ్‌లో ఉంచి గరిష్ఠస్థాయి ఎత్తిపోతలు కొనసాగడం విశేషం. కాళేశ్వరం ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు, ఇంజినీర్లు బరాజ్‌లో నీటినిల్వ, ఎత్తిపోత, గ్రావిటీకాల్వలో నీటి తరలింపును పర్యవేక్షిస్తున్నారు.

ఏడాదికి రెండు పంటలు పక్కా

ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టులో రోజుకు రెండు టీఎంసీలను లిఫ్టుచేసే సామర్థ్యం ఉన్న మోటర్లు, వ్యవస్థ ఉన్నది. మూడో టీఎంసీ ఎత్తిపోతకు పనులు వేగంగా సాగుతున్నాయి. రోజుకు మూడు టీఎంసీల చొప్పున నెలకు 90 టీఎంసీలను ఎత్తిపోస్తే ఏడాదిలో రెండుపంటలకు సాగునీరందించవచ్చు. వర్షాలు కాస్త ఆలస్యమైనా వానకాలం పంటకు నిర్ణీత సమయంలో నీళ్లిచ్చేందుకు ముందుగానే రిజర్వాయర్లలో నిల్వలను సిద్ధంగా ఉంచుకోవచ్చు. తాజాగా శ్రీరాంసాగర్, మూడు బరాజ్‌లు, ఎల్లంపల్లి, శ్రీరాజరాజేశ్వర, లోయర్‌మానేరు జలాశయాల్లో 130 టీఎంసీలకు పైగా జలాలు సిద్ధంగా ఉన్నాయి. ఇందులో యాసంగి సాగునీరు, తాగునీటికి కొంత పోయినా.. రానున్న వర్షాకాలం సీజన్‌కు 90-100 టీఎంసీల నిల్వలు సిద్ధంగా ఉంటాయి. రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, బస్వాపూర్, గంధమల్ల రిజర్వాయర్లు కూడా అందుబాటులోకి వస్తే 300 టీఎంసీలు నిల్వ ఉండనున్నాయి. ఎప్పటికప్పుడు చెరువులను కూడా నింపనుండటంతో ఏడాదిలో రెండు పంటలకు సాగునీరు పక్కాగా అందనున్నది.

అవసరమైతేనే ఎత్తిపోత

కాళేశ్వరం ప్రాజెక్టు అందుబాటులోకి వచ్చినప్పటికీ అవసరమైతేనే మోటర్లను నడుపనున్నారు. ఎల్లంపల్లికి వరద వస్తే లక్ష్మీబరాజ్, సరస్వతి, పార్వతి బరాజ్‌లో ఎత్తిపోతలను నిలిపివేస్తారు. ఎస్సారెస్పీ సర్‌ప్లస్ అయితే ఎస్సారార్ జలాశయానికి రెండుదశల్లో ఎత్తిపోతలకు విశ్రాంతి ఇస్తారు. శ్రీరాజరాజేశ్వర జలాశయం నుంచి రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, బస్వాపూర్, గంధంమల్ల రిజర్వాయర్ల వైపు ఎప్పటికప్పుడు గోదావరిజలాలను తరలిస్తారు. క్రమంలోనే అవసరమైతే సింగూరు, ఆపై నిజాంసాగర్‌కు కూడా జలాల్ని తరలిస్తారు. మంజీరాకు వరదలొస్తే ఈ అవసరం ఉండదు.

రూ.3481 కోట్లతో సీతమ్మసాగర్

మొదటిపేజీ తరువాయి...

జలవిద్యుదుత్పాదనకు అవకాశం ఉన్నది. కృష్ణాపై 2,369 మెగావాట్ల సామర్థ్యంతో జలవిద్యుదుత్పత్తి కేంద్రాలు ఉండగా.. గోదావరిపై పోచంపాడు-36, నిజాంసాగర్-10, సింగూరు-15 మెగావాట్లతో మాత్రమే కేంద్రాలు ఉన్నాయి. దుమ్ముగూడెం నిర్మాణంతో గోదావరిపై జలవిద్యుదుత్పత్తి సామర్థ్యం 381 మెగావాట్లకు పెరుగనున్నది. ఈ బరాజ్ నిర్మాణం ద్వారా సీతారామ ప్రాజెక్టుకు పుష్కల నీటి లభ్యతతోపాటు పాత ఖమ్మం జిల్లా పరిధిలో చెప్పుకోదగిన రిజర్వాయర్ లోటుకూడా తీరనున్నది. సాగర్‌ఎడమ ఆయకట్టు పరిధిలో సాగునీటి కొరత ఏర్పడితే దుమ్ముగూడెం నుంచి తరలించే అవకాశం కూడా ఉంటుంది. ఇలా బహుముఖ ప్రయోజనాలున్న దుమ్ముగూడెం బరాజ్‌ను రూ.3,481 కోట్ల అంచనా విలువతో చేపట్టేందుకు గత డిసెంబర్‌లోనే తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కాళేశ్వరం ఎత్తిపోతల్లో భాగంగా ఎల్లంపల్లి జలాశయం నుంచి శ్రీరాజరాజేశ్వర జలాశయం వరకు రోజుకు రెండు టీఎంసీలను ఎత్తిపోసే ప్రక్రియ ఇప్పటికే కొనసాగుతుండగా.. మూడో టీఎంసీని కూడా తరలించేలా పనులు చేపట్టేందుకు ప్రభుత్వం గతంలోనే నిర్ణయించింది. ఎస్సారెస్పీ పునర్జీవ పథకం ద్వారా రోజుకు టీఎంసీ నీటిని శ్రీరాంసాగర్ జలాశయానికి తరలించేందుకు ఇప్పటికే వ్యవస్థ సిద్ధమైంది. ఈ క్రమంలో ఎల్లంపల్లి నుంచి రోజుకు మూడు టీఎంసీలను తరలించే వ్యవస్థ ఉండాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మూడో టీఎంసీని రెండుదశల్లో లిఫ్టుచేసి ఎస్సారెస్పీ వరదకాల్వలో పోసే పనులకు టెండర్లు పిలిచేందుకు అధికారులు రంగంసిద్ధం చేసినట్టు తెలిసింది.

జేఎన్టీయూహెచ్‌లో ఎంసెట్ షెడ్యూల్ విడుదలచేస్తున్న తుమ్మల పాపిరెడ్డి తదితరులు

19న ఎంసెట్ నోటిఫికేషన్

మొదటిపేజీ తరువాయి...

విద్యార్థులు రూ.400 పరీక్ష ఫీజు చెల్లించాలని చెప్పారు. రాష్ట్రంలో 16 ప్రాంతీయ కేంద్రాలు, ఏపీలో నాలుగు ప్రాంతీయ కేంద్రాలు, మొత్తం 55 పట్టణాల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటుచేశామని వివరించారు. ఆన్‌లైన్ పరీక్షలను ప్రతిరోజు రెండుపూటల్లో.. ఉదయం 10 గంటలకు, మధ్యాహ్నం ఒంటిగంటకు నిర్వహిస్తామని తెలిపారు.

మూసివేతకు దరఖాస్తులు

రాష్ట్రంలో జేఎన్టీయూహెచ్ ఆధ్వర్యంలో 2020-21 విద్యాసంవత్సరంనుంచి మూసివేయడానికి 15 కాలేజీలు దరఖాస్తు చేసుకున్నాయని కన్వీనర్ ప్రొఫెసర్ గోవర్ధన్ తెలిపారు. ప్రైవేటు ఇంజినీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ వంటి కాలేజీల భూమి, భవనాలకు సంబంధించి డాక్యుమెంట్లతో ఇప్పటివరకు 81 విద్యాసంస్థలే వర్సిటికీ దరఖాస్తు చేశాయని తెలిపారు. మరో 70 కాలేజీలవరకు డాక్యుమెంట్లు జతచేయలేదని చెప్పారు. ఈ సమావేశంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, ప్రొఫెసర్ వెంకటరమణ, సెక్రటరీ శ్రీనివాసరావు, ఈసెట్ కన్వీనర్ ముంజూర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంసెట్- 2020 పూర్తిస్థాయి షెడ్యూల్

వివరాలు	టీఎస్ ఎంసెట్ తేదీలు
ఎంసెట్ నోటిఫికేషన్ జారీ	ఫిబ్రవరి 19
ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం	ఫిబ్రవరి 21
ఆన్‌లైన్ దరఖాస్తులకు గడువు	మార్చి 30
దరఖాస్తులలో తప్పుల సవరణ	మార్చి 31 నుంచి ఏప్రిల్ 3 వరకు
రూ.500 ఆలస్య రుసుంతో దరఖాస్తుల గడువు	ఏప్రిల్ 6
రూ.1,000 ఆలస్య రుసుంతో దరఖాస్తుల గడువు	ఏప్రిల్ 13
రూ.5,000 ఆలస్య రుసుంతో దరఖాస్తుల గడువు	ఏప్రిల్ 20
రూ.10,000 ఆలస్య రుసుంతో దరఖాస్తుల గడువు	ఏప్రిల్ 27
హాల్‌టికెట్ల జనరేషన్	ఏప్రిల్ 17
హాల్‌టికెట్ల డౌన్‌లోడ్ ప్రక్రియ	ఏప్రిల్ 20 నుంచి మే 1 వరకు
ప్రవేశ పరీక్షలు:	
ఇంజినీరింగ్ విభాగం	మే 4, 5, 7 తేదీల్లో
ఫార్మసీ/అగ్రికల్చర్, మెడికల్ విభాగం	మే 9, 11 తేదీల్లో

లోకం పోకడ

భద్రత సరే.. అలవాట్లో పొరపాటుగా 'గోలిమార్' అనేరు.. జడుసుకొని పారిపోతాడు!

క్యాబినెట్ భేటీ నేడు

మొదటిపేజీ తరువాయి...

మేరకు కేంద్ర ప్రభుత్వం ఈసారి రాష్ట్రాల పన్నుల వాటాను 41 శాతానికి తగ్గించింది. దీంతో ఇప్పటివరకు కేంద్రంనుంచి రాష్ట్రానికి 2.437 శాతంగా వస్తున్న పన్నుల వాటా 2.133 శాతానికి తగ్గింది. పన్నుల వాటాలో తేడాతోపాటు ఈసారి పన్నుల రాబడి కూడా బాగా తగ్గుతున్నందున కేంద్రం నుంచి రావాల్సిన టాక్స్ డివల్యూషన్‌లో గండిపడుతున్నది. దీనివల్ల రాష్ట్రానికి దాదాపు రూ.2,400 కోట్ల వరకు నష్టం జరిగే అవకాశమున్నది. కేంద్రానికి రాబడులు తగ్గడం వల్ల ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తెలంగాణకు రూ.19,718 కోట్లు వస్తాయని మోదీ సర్కార్ అంచనావేయగా.. అందులో దాదాపు రూ.3,731 కోట్ల మేర కోతపడింది. కేంద్రప్రభుత్వ చర్యల వల్ల తలెత్తిన పరిణామాలు.. తెలంగాణ బడ్జెట్‌పై ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయి. వీటితోపాటు ఆర్థిక మాంద్యాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపైసాను పక్కాగా లెక్కించి కనీస అంచనాలతో 2020-21 బడ్జెట్‌ను రూపొందిస్తున్నది. దీనిపై ఆర్థికమంత్రి తన్నీరు హరీశ్‌రావు ఇప్పటికే తమశాఖ అధికారులతో సమావేశమై శాఖలవారీగా వచ్చిన అంచనాలను పరిశీలించారు. ఆర్థికమాంద్యం ప్రభావాన్ని, జాతీయస్థాయిలో నెలకొన్న ప్రతికూల పరిస్థితులను ముందే పసిగట్టిన సీఎం కేసీఆర్.. రాష్ట్ర ఉన్నతాధికారులను ఇప్పటికే అప్రమత్తం చేయడంతోపాటు అన్ని రంగాల్లో ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని స్పష్టంచేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సీఎం కేసీఆర్ ఆదేశించడంతో తదనుగుణంగా బడ్జెట్‌ను రూపొందించేందుకు అధికారులు కసరత్తుచేస్తున్నారు.

హైదరాబాద్ నెక్లెస్‌రోడ్‌లో శనివారం 'వీ లవ్ కేసీఆర్' లోగోను ఆవిష్కరిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



సిద్దిపేట జిల్లా గజ్వేల్‌బాలికల ఎడ్యుకేషన్ హబ్‌లో సీఎం కేసీఆర్ చిత్రపటం ఆకారంలో కూర్చున్న నాయకులు, విద్యార్థులు

రేపు మొక్కల పండుగ

- సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఉత్సాహంగా పాల్గొనండి
- మంత్రులు, ప్రజాప్రతినిధుల పిలుపు
- 17న సీఎం కేసీఆర్ చిత్రకళా ప్రదర్శన: మంత్రి తలసాని
- జలవిహార్‌లో 'వీ లవ్ కేసీఆర్' లోగో ఆవిష్కరణ
- ఆకుపచ్చ తెలంగాణకు కృషి: మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ/ ఖైరతాబాద్: ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు జన్మదినం సందర్భంగా సోమవారం (ఈనెల 17న) రాష్ట్రవ్యాప్తంగా మొక్కల పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లుచేస్తున్నారు. శనివారమే ప్రారంభమైన మొక్కలు నాటే కార్యక్రమం సోమవారం సీఎం జన్మదినం వరకు కొనసాగనున్నది. సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం పండుగలా జరుపుకోవాలని పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ పిలుపునిచ్చారు. జన్మదిన వేడుకలకు వేదికైన హైదరాబాద్ నెక్లెస్‌రోడ్‌లోని జలవిహార్‌లో శనివారం పాఠశాల విద్యార్థులతో కలిసి 'వీ లవ్ కేసీఆర్' లోగోను ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ బాల్యం నుంచి రాష్ట్ర సాధన, ముఖ్యమంత్రి వరకు ప్రస్థానంపై సోమవారం ఫొటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటుచేస్తున్నామని, దీన్ని ఐటీశాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభిస్తారని తెలిపారు. వేడుకల్లో భాగంగా తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో కళారూపాలను ప్రదర్శించనున్నట్టు చెప్పారు. సీఎం కేసీఆర్ తోపాటు రాష్ట్రప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని బల్కంపేట ఎల్లమ్మ దేవాలయం, సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని, బల్కంపేటలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎంపీ సంతోష్‌కుమార్ ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఆకుపచ్చ తెలంగాణ నిర్మాణం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా సిద్దిపేట జిల్లాలో లక్షకుపైగా మొక్కలను నాటాలని ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ పుట్టినరోజున ప్రతి ఒక్కరు కనీసం ఒక మొక్కను నాటి హరిత తెలంగాణ నిర్మాణంలో తమవంతు పాత్రను పోషించాలని మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్ నాచారంలోని ఢిల్లీ పబ్లిక్‌స్కూల్‌లో విద్యార్థులు వందల మొక్కలను నాటారు.

వ్యక్తిత్వ వికాస నిపుణుడు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, రచయిత విజయార్కే సంయుక్తంగా రచించిన 'కేసీఆర్ మహానాయకుడు' పుస్తకాన్ని పర్యాటకశాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ కలిసి శనివారం రవీంద్రభారతిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. 'కేసీఆర్ మహానాయకుడు, తెలంగాణ జాతిపిత' అని వ్యాఖ్యానించారు. సీఎం కేసీఆర్‌పై పుస్తకం రాసిన రచయితలను అభినందించారు. 17న సీఎం కేసీఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని క్రీడాశాఖ ఆధ్వర్యంలో హరితహారం, ఎల్బీ స్టేడియంలో సీఎం కప్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని చెప్పారు.

హరితమాట.. సామాజిక బాట

మూడ్రోజులు మహా హరితహారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపిన టీఎస్ఐఐసీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు.. 1.32 లక్షల మొక్కలను నాటనున్నట్టు వెల్లడించారు. అన్ని ఉద్యోగసంఘాల ప్రతినిధులు, నాయకులు, ఉద్యోగులు మొక్కలు నాటి సీఎం కేసీఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపాలని ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు కారం రవీందర్‌రెడ్డి, వీ మమత, మామిళ్ల రాజేందర్ కోరారు. అడవుల లోపల, వెలుపల లక్షల సంఖ్యలో మొక్కలను నాటాలని అటవీశాఖ పీసీసీఎఫ్ ఆర్ శోభ అధికారులను ఆదేశించారు. సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పిలుపులో భాగంగా ప్రతి విద్యాసంస్థలో మొక్కలు నాటనున్నట్టు టీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్టు చెప్పారు. సోమవారం పెద్దఎత్తున సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలంగాణ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు గంపా నాగేంద్ర, జనరల్ సెక్రటరీ వీ మోహన్‌రెడ్డి, ట్రెజరర్ చంద్రపాల్ మీడియాతో చెప్పారు. పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అంబర్‌పేటలోని డివిజన్ కార్యాలయ ప్రాంగణంలో హరితహారం కార్యక్రమం నిర్వహించనున్నట్టు కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ తెలిపారు. ప్రైవేటు కాలేజీలు, పాఠశాలల్లో మొక్కలు నాటాలని తెలంగాణ ప్రైవేటు డిగ్రీ, పీజీ కాలేజీ యాజమాన్యాల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్వీసీ ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి ఏ పరమేశ్వర్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు కోరారు.

సీఎం కేసీఆర్ అపు'రూపం'

ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ బాలికల ఎడ్యుకేషన్ హబ్‌లో శనివారం హరితస్ఫూర్తిని చాటేలా టీఆర్ఎస్ నాయకులు, విద్యార్థులు, పట్టణ ప్రజలు మొత్తం 2600 మంది మొక్కలను పట్టుకొని 66 వేల చదరపుమీటర్ల విస్తీర్ణంలో కేసీఆర్ ముఖం రూపంలో నిలబడ్డారు. డ్రోన్ ద్వారా తీసిన ఈ ముఖచిత్రం ఆకట్టుకుంటున్నది. ఈ కార్యక్రమంలో టీఎస్ఐఐసీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పన్యాల భూపతిరెడ్డి, పుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

- నమస్తే తెలంగాణ, గజ్వేల్

విదేశాల్లో కేసీఆర్ జన్మదిన వేడుకలు

సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకల్లో భాగంగా టీఆర్ఎస్ ఎన్నారైశాఖ ఆధ్వర్యంలో పలుదేశాల్లో మొక్కలు నాటారు. ఆస్ట్రేలియా ఎన్నారై శాఖ అధ్యక్షుడు కాసర్ల నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సిడ్నీ, అడిలైడ్, మెల్బోర్న్, బ్రిస్బేన్, గోల్డ్ కోస్ట్, బెండిగో, బల్లార్ట్ నగరాల్లో మొక్కలు నాటారు. సీఎం కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేకపూజలు చేసి, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో రాజేశ్ రాపోలు, రవియాదవ్, శ్రీకాంత్‌రెడ్డి, సాయిరాం ఉప్పు, రవిసాయి పాల్గొన్నారు. కువైట్‌లో టీఆర్ఎస్ ఎన్నారై అధ్యక్షురాలు అభిలాష గొడిశాల ఆధ్వర్యంలో, న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్‌లో టీఆర్ఎస్ ఎన్నారైశాఖ అధ్యక్షుడు విజయ్‌భాస్కర్‌రెడ్డి కొసన ఆధ్వర్యంలో కేక్ కోసి, మొక్కలు నాటారు.

మంత్రి తలసానికి రూ.5 వేలు జరిమానా

అనుమతిలేకుండా కటౌట్ ఏర్పాటుచేశారని చలాన్

సామాన్యుడి ఫిర్యాదుకు జీహెచ్ఎంసీ స్పందన

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: ఓ సామాన్యుడి ఫిర్యాదుకు తక్షణమే స్పందించిన జీహెచ్ఎంసీ.. రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రఫీశాఖల మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్‌పై నిబంధనల మేరకు చర్యలు చేపట్టింది. సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా అనుమతి లేకుండా హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో కటౌట్ ఏర్పాటుచేసినందుకు శనివారం రూ.5000 జరిమానా విధించింది. అక్రమంగా భారీ కటౌట్ ఏర్పాటుచేశారని, ఏమైనా సంఘటన జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని పేర్కొంటూ విశాల్ అనే వ్యక్తి జీహెచ్ఎంసీకి ఫిర్యాదుచేశారు. దీనిపై తక్షణమే స్పందించిన జీహెచ్ఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్, విజిలెన్స్, విపత్తుల నిర్వహణ విభాగం అధికారులు.. మంత్రి తలసానికి రూ.5000 జరిమానా విధించారు.

రాజ్యసభసభ్యుడు సంతోష్‌కుమార్ నేతృత్వంలో కొనసాగుతున్న గ్రీన్‌ఇండియా చాలెంజ్‌లో భాగంగా శనివారం జూబ్లీహిల్స్‌లోని తన కార్యాలయ ఆవరణలో మొక్క నాటి సెల్ఫీ తీసుకుంటున్న దర్శకుడు వీవీ వినాయక్

గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా మేడ్చల్ జిల్లా నాచారంలోని డీపీఎస్ పాఠశాలలో శనివారం మొక్క నాటుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, సాట్స్ చైర్మన్ ఏ వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు

- నమస్తే తెలంగాణ, ఉప్పల్

చెరువులో పడి తండ్రీకొడుకుల మృతి

కారేపల్లి రూరల్: బట్టలు ఉతికేందుకు వెళ్లి చెరువులో పడి తండ్రీకొడుకులు మృతిచెందారు. ఖమ్మం జిల్లా కారేపల్లి మండలంలోని గుంపెళ్లగూడెంకు చెందిన పిప్పాల సత్యనారాయణ(48), భార్య, కుమారుడు భరత్(14)తో కలిసి శనివారం బట్టలు ఉతికేందుకు చెరువుకు వెళ్లారు. తల్లిదండ్రులు బట్టలు ఉతుకుతుండగా భరత్ కాలు జారి చెరువులో పడిపోయాడు. గమనించిన సత్యనారాయణ కొడుకును కాపాడేందుకు వెంటనే నీటిలోకి దూకాడు. కాపాడే క్రమంలో ఇద్దరు నీటిలో మునిగిపోయి మృతిచెందారు.

NATIONAL SMALL INDUSTRIES CORPORATION
(A Govt. of India Enterprises)
Kushaiguda, Near Radhika Movieplex, Hyd-062
2 DAYS TRAINING PROGRAMME ON
SOLAR PV GRID CONNECTED POWER PLANTS
(Installation & Business Opportunities)
on 20 & 21 Feb. 2020 Time: 9 am to 5:30 pm
Venue: NSIC - TECHNICAL SERVICE CENTRE - AS Rao Nagar, Hyd.
Certificate will be issued by NSIC
COURSE CONTENT
• Solar PV Technology & Development
• Site Assessment & Feasibility Study
• Project Planning & Financials
• Careers in Solar PV & Business Roles
HANDS-ON TRAINING
• Case Studies KW - MW Projects
• Site Visit & R&D Lab Exposure
• Application for Softwares
• ROI & Pay back Calculations
WHO SHOULD ATTEND THIS?
• Architects • Entrepreneurs
• Ex-Service Men • Consultants
• Retired Employee • Contractors
• Students • Technicians
• Managers • Engineers
• SME's • Govt.Dept. • Corporates
• Business looking for Diversification
FEES: Rs.5,900
(Includes Training, Study Material & In-plant exposure visit Lunch & Tea)
For Admissions Call:
9908032577, 8767804952

అడవుల్లో అగ్గి నివారణకు చర్యలు

- బీడీ, సిగరెట్ కాల్చిపడేస్తే కఠినచర్యలు
- రంగంలోకి క్విక్ రెస్పాన్స్ టీమ్‌లు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: వేసవి ప్రారంభంకానున్న నేపథ్యంలో అగ్నిప్రమాదాల నివారణకు అటవీశాఖ మూడంచెల విధానాన్ని అనుసరిస్తున్నది. అడవుల్లోకి ప్రవేశాలపై ఆంక్షలు, నిరంతరనిఘా వంటి చర్యలు చేపట్టింది. నల్లమలతోపాటు కొన్ని అడవుల్లో జరిగిన అగ్నిప్రమాదాలకు మానవతప్పిదాలే కారణమని అటవీశాఖ గుర్తించింది. దీంతో నాగర్‌కర్నూల్ జిల్లాలోని అమ్రాబాద్ అటవీప్రాంతంతోపాటు ఆదిలాబాద్ జిల్లాలోని కవ్వాల్ పెద్దపులుల అభయారణ్యం, ఇతర అటవీప్రాంతాల్లో మనుషుల రాకపోకల్ని తగ్గించాలని నిర్ణయించింది. కాలిబాటన రక్షితప్రాంతాల్లోకి వెళ్లరాదని ఆంక్షలు విధించింది. అడవుల సమీపంలో బీడీ, సిగరెట్ కాల్చిపడేసినా, నిప్పురాజేసినా కఠినచర్యలు తప్పవని అటవీశాఖ హెచ్చరించింది. రాష్ట్రవ్యాప్తంగా 43 అటవీ రేంజ్‌ల పరిధిలో 1,106 ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలకు ఆస్కారమున్నదని గుర్తించింది. ఈ ప్రాంతాల్లో నిప్పును ఆర్పే బ్లోయర్ పరికరాలు, క్విక్ రెస్పాన్స్ టీమ్‌లను రంగంలోకి దించింది. అగ్నిప్రమాదాల నివారణకు అధికారులు స్థానికుల సహకారం తీసుకుంటున్నారు. 'అడవితల్లికి నిప్పు మనుగడకే ముప్పు' అంటూ ప్రచారం చేపట్టారు. ప్రజలు అడవుల్లోకి వెళ్లకుండా బయట సేద తీరడానికి ప్రత్యేకంగా సిట్ అవుట్లను ఏర్పాటుచేస్తున్నారు.

అమ్రాబాద్ అభయారణ్యంలో సందర్శకుల కోసం ఏర్పాటుచేసిన సిట్ అవుట్‌లు

నమస్తే తెలంగాణ
కరీంనగర్
ఆదివారం 16 ఫిబ్రవరి 2020
WWW.NTNEWS.COM

జయహో కేసీఆర్

కేసీఆర్..
తెలంగాణ సమాజంలో ఒక నామవాచకం కాదు..ఒక సర్వనామం
ఒక వ్యక్తి కాదు.. ఒక నిత్య చైతన్యవంతమైన సమాజం
జలజలా పూలు రాల్చే ఒక పొగడపూలచెట్టు కాదు..ఒక సతత హరితారణ్యం
ఎగసిపడిన ఒక ఉద్యమ కెరటం కాదు.. అభివృద్ధిని సమాజగతం చేసిన ఒక ఆచరణ సముద్రం.

విశ్లేషణ

జూలూరు గౌరీశంకర్

ఒక జీవిత కాలాన్ని ప్రజలకు అంకితం చేసి, ప్రజల కోసం పనిచేస్తూ కొనసాగుతుండటం అంత సులభమైంది కాదు. సమాజ మార్పుకోసం, సామాజిక అభివృద్ధికి, ప్రజల రక్షకునిగా నిలిచి పనిచేయడానికి మించినది ఈ లోకంలో మరొకటి లేదు. అందుకే వర్తమాన రాజకీయ చిత్రపటంలో కనిపించే నాయకులంతా నాయకులు కారు, ప్రజానాయకులమని ప్రకటనలు చేసుకునే వాళ్లంతా నాయకులుగా నిలువలేరు. ప్రజల మదిలో చెరగని సంతకం చేసిన నాయకునిగా కల్వకుంట్ల చంద్రశేఖరరావు చరిత్రలో నిలిచిపోతారు. కేసీఆర్ అన్న మూడక్షరాలు తెలంగాణ అన్న నాలుగక్షరాలు చరిత్రలో శిలాక్షరాలుగా నిలిచిపోతాయి.

ఇప్పటివరకు చరిత్రకారులను చదువుకున్నాం. ఆ చరిత్ర నిర్మాతలను అధ్యయనం చేసి వారి ఆచరణను చూసి ప్రేరణలు పొంది భవిష్యత్ తరాలు కొత్త అడుగులు వేయటం జరుగుతూ వస్తుంది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం ద్వారా తెలంగాణ నేల పులకించిపోయేవిధంగా అలుపెరగని ఉద్యమాన్ని చేపట్టి వెనుదిరిగి చూడకుండా, వెన్ను చూపకుండా ముందుకు సాగి రాష్ట్రం సాధించేదాకా విశ్రమించలేదు. రాజకీయ ప్రక్రియ ద్వారా టీఆర్ఎస్‌ను స్థాపించి మొత్తం తెలంగాణ సమాజం తరపున ధీశాలిగా నిలిచిపోరాడిన రాజకీయ దురంధరుడిగా ప్రజల హృదయాల్లో కేసీఆర్ నిలిచారు. రాష్ట్ర సాధకునిగా గెలిచారు. రాష్ట్రం వచ్చాక తిరిగి ఉద్యమకారుడి చేతికే రాష్ట్ర పాలనాపగ్గాలు ప్రజలే తమ చేతులతో అందించారు. అది ఒక్కసారి కాదు, రెండవసారి కూడా అందించారు. ప్రజలకు ఆయనపై ఉన్న నమ్మకాన్ని ఎన్నడూ వమ్ము చేయలేదు. పాతాళగంగను నేలపైకి తెచ్చి నీళ్లకు ఎదురీతనేర్పి బీడుభూములపైకి కాళేశ్వరం ప్రాజెక్టు జలాలను మళ్లించారు. కోటి ఎకరాలకు నీళ్లందించే భగీరథ తపస్సును కొనసాగిస్తున్నారు. తెలంగాణ మట్టి బిడ్డలందరి తరపున నిలిచి వాళ్లకోసం జలధారగా మారి ప్రవహిస్తున్న ప్రజా నాయకుడు కేసీఆర్.

కేసీఆర్ అపజయాలను ఓడించి, ఓడించి గెలిచిన వ్యక్తి. కమ్ముకొస్తున్న కారుచీకట్లను చీల్చుకుంటూ పోవటం, ఓడటం, పోరాడటం, కుట్రలను ఛేదించటం, గెలువటం అన్నింటి రుచిచూసి వచ్చినవాడు. చివరికి చావు నోటిదాక పోయి తిరిగొచ్చినవాడు కేసీఆర్. ఏదీ అనుకున్నంత సులభం కాదు, ఉద్యమమంటే ఒక జపం కాదు, అందుకోసం తపించటం, అందుకోసం అవసరమైతే తనను తాను హరించుకోవటానికి సిద్ధపడాలి. ఇదంతా కేసీఆర్ జీవితంలో చూడటం జరిగింది. తెలంగాణలో పధ్నాలుగేండ్లు ఉద్యమ వనవాసం చేసిన ఈ కాలం నాయకుడు కేసీఆర్. ఉద్యమకాలంలో కన్నీళ్లను దిగమింగి గుండె దిటువు చేసుకొని నిలిచాడు. ఉద్యమంలో ఎన్నెన్నో కలతలు, ఎన్నెన్నో ఒడిదుడుకులు, ఎన్నెన్నో కుట్రలు, కుతంత్రాలు, వెన్నుపోట్లు, మోసాలు, ద్రోహాలు వీటన్నింటిని ఎదుర్కొంటూ గుండెను దిటువుగా నిలుపుకొని నిలిచి రాజకీయ ప్రక్రియా ఉద్యమంలో కొనసాగటం అందరి వల్లా అయ్యే పని కాదు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక చాలామంది చాలా చాలా మాట్లాడుతున్నారు. కానీ ఆ పధ్నాలుగేండ్ల ఉద్యమ తెలంగాణ కేసీఆర్ పిలుపు కోసం ఎదురుచూసింది నిజం, కేసీఆర్ ఒక్కమాట చెబితే తెలంగాణ సమాజం కదిలివచ్చింది సత్యం.

రాజకీయ ప్రక్రియారథాన్ని నడుపుకొంటూ ముందుకుసాగటం అంత సులభమేమీ కాదు. ఆ రథచక్రాలు నడువాలంటే ఎన్నెన్నో వ్యూహాలు, ఎత్తుగడలు కావాలి. ఉద్యమరథాన్ని ముందుకుసాగకుండా చేసే శక్తుల్ని ఎదుర్కొంటూ సాగాలి. మంత్రి హోదాలో సకల సౌఖ్యాలు కళ్లముంగట ఉంటే వాటిని విసిరికొట్టి రాజ్యాన్ని వదిలి ఉద్యమ జెండా చేతపట్టుకొని ముందుకురావటం అందరికీ సాధ్యమయ్యేది కాదు. ఉద్యమ జెండా చేతబట్టుకోవటానికి ముందు ఏడెనిమిది నెలలు ఒక పరిశోధక విద్యార్థిగా మారిపోయి చరిత్రనంతా చదువుకున్నారు. చరిత్ర చెప్పిన పాఠాల్లోంచి తెలంగాణ ఎక్కడెక్కడ నిర్లక్ష్యపు నీడల్లోకి పోయిందో లోతుల్లోకి వెళ్లి తెలుసుకున్నారు. గతంలో తెలంగాణ కోసం 1969లో గర్జించిన కంఠాలలో మిగిలి ఉన్న వాళ్లదగ్గరకు తానే స్వయంగా వెళ్లి మాట్లాడారు. అట్లా తనను తాను పదును పెట్టుకుంటూ ఆలోచనాధారల్లో అధ్యయనాలు చేసుకుంటూ వెతుక్కుంటూ కొత్త ఉద్యమదారులు వేసుకుంటూ పోతున్న క్రమంలోనే ఆ తరం ఆలోచనాశీలి కొత్తపల్లి జయశంకర్ దగ్గరికి వెళ్లి ఆయనను అక్కున చేర్చుకున్నారు. ఇక జయశంకర్ జీవిత లక్ష్యం తెలంగాణే. ప్రజలందరి ఏకైక లక్ష్యమైన తెలంగాణ రాష్ట్రం కేసీఆర్‌తో సాధ్యమవుతుందని నమ్మి ఆయన వెంటే జయశంకర్ ఉన్నారు. 'తెలంగాణ రాష్ట్ర ప్రక్రియ ప్రారంభం' అన్న కేంద్రం చెప్పిన మాట విని జయశంకరుడు కన్నుమూశారు. 1948 నుంచి 52 వరకు, 1969 నుంచి మొదలైన ఉద్యమం 369 మంది అమరులు, ఆ తర్వాత పెద్దమనుషుల ఒప్పందాలు, ఉద్యమ విరామాలు, తెలంగాణను అడుగడుగునా అణగదొక్కిన ఆధిపత్యాలను అన్నింటిని లోతుగా అవగాహన చేసుకున్నారు. తనకుతాను కళ్లారా చూశారు. రోజులోని 15 నుంచి 16 గంటలవరకు ఉద్యమ చర్చలకు నెలలు నెలలు కేటాయించారు. ఏయే రంగాల్లో ఎక్కడెక్కడ ఎంతెంత నష్టం జరిగిందో లోతుల్లోకి పోయి చూసివచ్చారు. ఇంత కఠోర శ్రమ కేసీఆర్‌లో ఉన్నది. అందరి పేర్లు చెప్పటం సాధ్యం కాదుగానీ మలిదశ ఉద్యమానికి ముందు అన్నివర్గాల అన్ని రాజకీయపక్షాలు, తెలంగాణ మేధావులతో ఎన్నెన్నో గంటలు గడిపారు. అసెంబ్లీ దగ్గర్నుంచి ఆదిలాబాద్ అడవి చివరివరకు అన్ని కోణాలను పట్టిచూశారు. తెలంగాణ సమాజాన్ని విశ్లేషించుకుంటూ, సమాజ గమన సూత్రాలను అవగతం చేసుకుంటూ అడుగులు వేశారు. నాగార్జునసాగర్ ఎడమకాలువ నుంచి పాలమూరు మారుమూల పల్లెవరకు కలియదిరిగారు. నీళ్లు, నిధులు, కొలువులు అన్న నినాదానికి ఊపిరిపోశారు. భావజాల వ్యాప్తిని, ప్రజా సంఘాల ఐక్యతను చూసుకుంటూనే కీలకమైన రాజకీయ ప్రక్రియ జెండాను దేశమంతా ఎగురవేస్తూ కార్ల ర్యాలీ చేశారు. 39 రాజకీయపార్టీల చేత జై తెలంగాణ అనిపించారు. వ్యూహాలు, ఎన్నికల ఎత్తుగడల్లో భాగంగా కరుడుగట్టిన తెలంగాణ వ్యతిరేకుల చేత తెలంగాణ అనిపించారు. కాంగ్రెస్‌తో ఒకసారి ఎన్నికల జతకట్టి కేంద్రాన్ని ప్రత్యేక తెలంగాణకు ఒప్పించారు. టీడీపీ చివరికి తెలంగాణ రాష్ట్ర సాధనకు ఒప్పుకుంటూ తీర్మానం చేసేదాకా కేసీఆర్ వదిలిపెట్టలేదు. ఎర్ర జెండాలన్నీ తలూపాయి. మరోపక్క ఎగిసిన ఉద్యమాలు, గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి వరకు జరిగిన సభలు మామూలివి కావు. దేశ చరిత్రలోని చిరస్థాయిగా నిలిచిపోయే సింహగర్జనల వంటి సభలు లక్షల మందిని ఏకం చేయటం అసాధారణమైన పని. ఈ మహత్తర కర్తవ్యాన్ని ఆ ఒక్క బక్కప్రాణమే కొనసాగించింది. ఇది కఠోరశ్రమ కాదు. తెలంగాణ రాష్ట్రసాధన ఉద్యమాన్ని ప్రపంచ అస్తిత్వ ఉద్యమ చరిత్రలో ఒక మహాపాఠంగా నిలిచిపోయే విధంగా చేసిన ఘనమైన చరిత్ర కేసీఆర్‌ది. తెలంగాణ తల్లిని రూపకల్పన చేశారు. టీఆర్ఎస్ భవనాన్ని నిర్మింపజేసి అన్ని సంఘాలను నడిపించే ఉద్యమ కార్యాలయాన్ని నడిపించి ఉద్యమ మనోధైర్యాన్ని, సడలని సంకల్పాన్ని ఈ మట్టికి అందించారు. పధ్నాలుగేండ్లు టీఆర్ఎస్ ఉద్యమ పార్టీని కాపాడుకుంటూ కార్యకర్తలను రక్షించుకుంటూ ప్రతికూల సమయాన్ని అనుకూల సమయాలుగా మార్చుకొని ముందుకుసాగటమన్నది మహా పెనుగులాటే.

> కేసీఆర్ పిలుపునిస్తే తెలంగాణ అంతా ఒక్కసారిగా కదిలి ప్రతిధ్వనించేది. ఆయన పిలుపు కోసం ఈ నేల ఎదురుచూసింది. రోడ్డుమీదనే 'వంటావార్పు' కార్యక్రమాన్ని నిర్వహించండని పిలుపునిస్తే తెలంగాణలోని కోటిన్నర మంది కదిలివచ్చి వంటావార్పులో పాల్గొని విజయవంతం చేయటం మామూలు విషయం కాదు. తినే కంచాన్ని, గంటెను ఉద్యమ ఆయుధాలుగా మలిచి, పాటను ధూంధాంగా మార్చుకొని సాంస్కృతిక యుద్ధం కొనసాగించాడు. ఆమరణ నిరాహారదీక్ష చేబూని మృత్యువు ముఖద్వారం దాకా పోవటమేగాక మొత్తం దేశమే తెలంగాణ వైపు చూసేటట్లు చేసి 'తెలంగాణ రాష్ట్ర ప్రక్రియ ప్రారంభం' అన్న ప్రకటన తెప్పించారు. తెలంగాణ వస్తదన్న విశ్వాసాన్ని ప్రజల్లో కలిగించి ఉద్యమాన్ని నడిపించారు. శ్రీకాంతాచారి ఆత్మార్పణ చేసుకుంటే గుక్కబెట్టి ఏడ్చారు. మీ కోసమే ఈ తెలంగాణ ఆత్మబలిదానాలు చేసుకోవద్దని యువతకు పిలుపునిచ్చారు.

కేసీఆర్ పిలుపునిస్తే తెలంగాణ అంతా ఒక్కసారిగా కదిలి ప్రతిధ్వనించేది. ఆయన పిలుపు కోసం ఈ నేల ఎదురుచూసింది. రోడ్డుమీదనే 'వంటావార్పు' కార్యక్రమాన్ని నిర్వహించండని పిలుపునిస్తే తెలంగాణలోని కోటిన్నర మంది కదిలివచ్చి వంటావార్పులో పాల్గొని విజయవంతం చేయటం మామూలు విషయం కాదు. తినే కంచాన్ని, గంటెను ఉద్యమ ఆయుధాలుగా మలిచి, పాటను ధూంధాంగా మార్చుకొని సాంస్కృతిక యుద్ధం కొనసాగించాడు. ఆమరణ నిరాహారదీక్ష చేబూని మృత్యువు ముఖద్వారం దాకా పోవటమేగాక మొత్తం దేశమే తెలంగాణ వైపు చూసేటట్లు చేసి 'తెలంగాణ రాష్ట్ర ప్రక్రియ ప్రారంభం' అన్న ప్రకటన తెప్పించారు. తెలంగాణ వస్తదన్న విశ్వాసాన్ని ప్రజల్లో కలిగించి ఉద్యమాన్ని నడిపించారు. శ్రీకాంతాచారి ఆత్మార్పణ చేసుకుంటే గుక్కబెట్టి ఏడ్చారు. మీ కోసమే ఈ తెలంగాణ ఆత్మబలిదానాలు చేసుకోవద్దని యువతకు పిలుపునిచ్చారు.

ప్రత్యేక తెలంగాణ స్వప్నం సాకారమైన తర్వాత అసలు సిసలు యజ్ఞం మొదలైంది. అది అభివృద్ధి యజ్ఞం. నీటి పారుదల ప్రాజెక్టుల రీ డిజైనింగ్ మొదలుకొని కొత్త పంచాయతీరాజ్ చట్టం దాకా, రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన మొదలుకొని పల్లె పల్లెకు నల్లాల ద్వారా నీరందించటం దాకా అలుపు లేని ప్రయాణం. ఒకప్పుడు "What Bengal Thinks today India will Think tomarrow" అనేవాళ్లు. ఆ పరిస్థితి మారింది. ఇవాళ తెలంగాణ వైపు దేశం చూడటం మొదలుపెట్టింది. రైతుబంధును ఒడిషా ఒడిసిపట్టుకున్నది. రెవెన్యూ ప్రక్షాళనను పక్కనున్న ఆంధ్రప్రదేశ్ అందిపుచ్చుకుంటున్నది. తెలంగాణకు హరితహారం అంటే మహారాష్ట్రకు మణిహారం అంటూ ఊరూరా వనం పెంచే కార్యక్రమానికి మహారాష్ట్ర శ్రీకారం చుట్టబోతున్నది. మత సామరస్యానికి అచ్చమైన ఉదాహరణగా ఇవాళ హైదరాబాద్ దేశమంతా తనవైపు చూసేలా ఎవరికీ అందనంత ఎత్తులో నిలబడి ఉన్నది. ఒకప్పుడు భయంభయంగా నేను తెలంగాణవాడిని అని చెప్పుకోవడానికి సైతం సంకోచించిన సగటు తెలంగాణ వాసి ఇవాళ నేను తెలంగాణోన్ని అని గర్వంగా చెప్పుకుంటూ అస్తిత్వ ప్రకటన చేసే సందర్భం కళ్లముందు కనపడుతున్నది. ఇదంతా ఒక నిరంతర శ్రమ సంస్కృతి వల్ల మాత్రమే సాధ్యమైంది.

దేశ గమనాన్ని మార్చివేయగలమన్న ఉద్యమశక్తులకు ఒక దారిదీపం
ఉద్యమాన్ని, అభివృద్ధిని కలగలిపి రచించిన ఒక చైతన్యగీతం
తననుతానూ తగ్గించుకొని తన జన్మభూమి ముందు వినమ్రంగా నిలిచిన సంస్కారగానం
ఏ విశేషణంలోనూ ఒకేఒక్క సామాన్యుడు
సామాన్యుడికి పట్టా కట్టిన అసామాన్యుడు.

రేపు కేసీఆర్ పుట్టినరోజు. వలస పాలకుల పరాయిపాలన నుంచి విముక్తి కలిగించిన ఒక ధీర నాయకుడికి తెలంగాణ సమాజం కృతజ్ఞతలు తెలిపేరోజు. బీడు భూముల్లోకి గలగలా పారిన నీటి సవ్వడుల్లో నుంచి జలతరంగిణులు మోగించి హర్షం వ్యక్తంచేసే రోజు. ఆకుపచ్చ అరణ్యాల సాక్షిగా పికిలి పిట్టలు. గోరువంకలు శుభాకాంక్షలు చెప్పేరోజు.

కేసీఆర్‌కు కలలు కనడం తెలుసు. వాటిని సాకారం చేసుకోవడమూ తెలుసు. కళలు కురిపించడమూ తెలుసు. కారుణ్యం ప్రదర్శించడమూ తెలుసు. పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు.. జయహో కేసీఆర్.

(రేపు ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా..)

సంక్షేమసారథి

సందర్భం

కోలేటి దామోదర్

పధ్నాలుగేండ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం తెలంగాణ ప్రజలు చేసుకున్న అదృష్టం. దేశంలో ఎక్కడాలేని విధంగా, చరిత్రలో ఏ ముఖ్యమంత్రీ ఇంతవరకు అమలుచేయని సంక్షేమ, అభివృద్ధి పథకాలను కేసీఆర్ రాష్ట్రంలో అమలుచేస్తున్నారు. కేసీఆర్ ప్రారంభించిన అభివృద్ధి ప్రణాళికలు, కల్పించిన మౌలిక వసతులు రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి బంగారు బాటలు వేశాయి.

మిషన్ భగీరథ పథకం దేశంలోనే అతిపెద్ద మంచినీటి పథకం. ఇదొక ఇంజినీరింగ్ అద్భుతం. 2018 డిసెంబర్ నాటికి తెలంగాణలోని ప్రతి గడపకూ సురక్షితమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రారంభించిన ఈ పథకం గ్రామీణ ప్రాంత మహిళలకు వరప్రదాయిని. లక్షా ఆరు వందల కిలోమీటర్ల పైపులైన్ల ద్వారా పంపిణీ చేస్తున్న శుద్ధజలాలు 24 వేల 2 వందల పైచిలుకు గ్రామీణ ప్రాంతాల్లో 52 లక్షల 18 వేలకు పైబడిన కుటుంబాలకు, 65 మున్సిపాలిటీలలో 12 లక్షల 52 వేల కుటుంబాలకు అందుబాటులోకి వచ్చాయి. ఈ పథకం అమలు విషయమై 11 రాష్ట్రాలు అధ్యయనం చేశాయి. ఈ పథకం కేంద్ర ప్రభుత్వం, నీతిఆయోగ్ ప్రశంసలు అందుకున్నది.

తెలంగాణలో కోటి ఎకరాలకు నీరందించడమే లక్ష్యంగా ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టింది. కృష్ణా, గోదావరి నదులపై 23 మేజర్, 13 మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతున్నది. దశాబ్దాల తరబడి పెండింగ్‌లో ఉన్న పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని శరవేగంతో పూర్తిచేస్తున్నది.

దేశంలోనే కాళేశ్వరం ప్రాజెక్ట్ ఇంజినీరింగ్ అద్భుతం. ఈ పథకం ద్వారా గోదావరి జలాలను దాదాపు 40 లక్షల ఎకరాలకు అందివ్వడం జరుగుతున్నది. అత్యంత వేగంగా బరాజ్‌లు, ఎత్తిపోతలకు పంపుహౌజ్‌లు, కాల్వల నిర్మాణం పూర్తయింది.

కాకతీయరాజుల కాలంలో రాష్ట్రమంతటా చెరువులు కళకళలాడుతూ జలసమృద్ధి కలిగి ఉండేవి. కాలక్రమంలో ఆ చెరువులన్నీ పూడిపోయాయి. కేసీఆర్ ముఖ్యమంత్రి కాగానే మిషన్ కాకతీయ పథకాన్ని చేపట్టి, చెరువుల్లో పూడిక తీయించడంతో చెరువులన్నీ ఇప్పుడు జలకళను సంతరించుకున్నాయి.

పచ్చని చెట్లు నేలతల్లికి వస్త్రాలు. చెట్లుంటేనే వర్షాలు పడుతాయి. తెలంగాణ అటవీ సంపదంతా నిర్లక్ష్యానికి గురై తరిగిపోతున్నది. తెలంగాణలో అడవులను పునరుద్ధరించడానికి కంకణం కట్టుకున్న కేసీఆర్ రాష్ట్రంలో హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా ఎంపీ సంతోష్‌కుమార్ ప్రవేశపెట్టిన 'గ్రీన్ ఛాలెంజ్' సత్ఫలితాలనిస్తున్నది. ఈ పథకం కింద ప్రతి ఒక్కరూ మూడు చెట్లను నాటి, ఒక్కొక్కరూ మరో ముగ్గురికి ఈ ఛాలెంజ్‌ను అందివ్వాలి. ఈ పరంపర కొనసాగి, అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్రమంతా హరిత తెలంగాణగా రూపొందుతుంది.

సమైక్య రాష్ట్రంలో చాలినంత విద్యుత్ అందించకపోవడం వల్ల భూగర్భ జలాలపై ఆధారపడిన రైతులు నానా అగచాట్లు అనుభవించారు. రాష్ట్రం ఏర్పడిన అనతికాలంలోనే వ్యవసాయానికి పగటిపూట తొమ్మిది గంటల నాణ్యమైన కరెంటును ఇచ్చింది. 2018 జనవరి 1 నుంచి రైతులకు వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేస్తూ కేసీఆర్ ప్రభుత్వం కొత్త చరిత్రను సృష్టించింది.

పెట్టుబడి కోసం అప్పుచేసి రైతులు ఆర్థికంగా దిగాజారుతున్నారు. ఈ బాధల నుంచి రైతులను తప్పించడం కోసం పంటకు అవసరమైన పెట్టుబడి ప్రభుత్వమే సమకూర్చాలని కేసీఆర్ నిర్ణయించారు. ఎకరానికి రూ.5 వేల చొప్పున రెండు పంటలకు రెండు విడుతలుగా ఏడాదికి ఎకరాకు రూ. 10 వేలను ప్రభుత్వం అందిస్తున్నది.

సింగిల్ విండో పథకం ద్వారా త్వరితగతిన పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేయడం, రాయితీలు ప్రకటించడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతున్నది. టీఎస్-ఐపాస్ అమలులోకి వచ్చిన తర్వాత అనేక భారీ పరిశ్రమలు తెలంగాణ రాష్ట్రానికి తరలివస్తున్నాయి. హైదరాబాద్ నగరం చుట్టుపక్కలే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారు. ఐటీ శాఖామాత్యులు కేటీఆర్ ప్రోత్సాహ ప్రోద్బలాలతో ప్రపంచ ఐటీ దిగ్గజాలు ఇప్పుడు తెలంగాణ వైపే చూస్తున్నాయి. రాష్ట్రం ఇప్పుడు ఐటీ రంగంలో పెట్టుబడుల ఆకర్షణ, ఉద్యోగకల్పన, నూతన విధాన రూపకల్పన మొదలుకొని డిజిటల్ లావాదేవీల వరకూ దేశంలోనే ముందువరుసలో నిలిచింది. ఇటీవల నెలకొల్పిన టీ-హబ్ ఇంక్యూబేటర్ తెలంగాణ ఐటీరంగానికి మకుటాయమానం.

ప్రజా సంక్షేమమే పరమావధిగా కేసీఆర్ సమాజంలోని అసమానతలు తొలిగించి బలహీనులకు అండగా నిలిచారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ప్రభుత్వం పేద ప్రజలకు కనీస జీవన భద్రత కల్పించడానికి ప్రథమ ప్రాధాన్యం ఇచ్చింది. సాలీనా రూ.40 వేల కోట్లతో ప్రజా సంక్షేమం కోసం ఆసరా పింఛన్లు, బీడీ కార్మికులకు, ఒంటరి మహిళలకు, బోదకాలు బాధితులకు, దివ్యాంగులకు పింఛన్ పథకాలను ప్రవేశపెట్టింది. ఇవేగాక మైనారిటీ విద్యార్థుల కోసం గురుకులాలు, ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం, పేద ప్రజల కోసం గొర్రెలు, బర్రెల పంపిణీ పథకం, రంజాన్, క్రిస్మస్ పండుగల సందర్భాల్లో పేద మైనారిటీలకు దుస్తుల పంపణీ వంటి పథకాలు ఎంతో ప్రజాదరణ పొందాయి.

కంటివెలుగు పథకం ప్రవేశపెట్టి పేద ప్రజల కంటి జబ్బుల నివారణకు చర్యలు చేపట్టింది. ఊరూరా నేత్ర వైద్య శిబిరాలను ఏర్పాటుచేసి ప్రజల ముంగిట్లోకి కంటి వైద్యాన్ని తీసుకెళ్లింది. ప్రజలందరికీ హెల్త్ ప్రొఫైల్ రూపొందించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ సౌకర్యం ఇప్పటివరకూ మన దేశంలో ఎక్కడా లేదు. కేవలం సంపన్న దేశాల్లోనే అందుబాటులో ఉన్నది.

తల్లీబిడ్డల ఆరోగ్యానికి ఆరోగ్యలక్ష్మి పథకాన్ని, గర్భవతులైన మహిళల సంక్షేమానికి అమ్మఒడి పథకాన్ని, ప్రభుత్వ దవాఖానలో ప్రసవించిన స్త్రీలకు కేసీఆర్ కిట్ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా నిరుపేద యువతుల వివాహాలకు ఆర్థికసాయం అందుతున్నది. ఇవేగాక ఒక్కొక్కరికీ ఆరు కిలోల బియ్యాన్ని, హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యాన్ని సరఫరా చేయడంతో పాటు అంగన్వాడీ టీచర్లకు, ఆశా వర్కర్లకు వేతనాలను 150 శాతం వరకూ పెంచింది.

బీసీల సంక్షేమానికి కార్పొరేషన్ల ఏర్పాటుతో పాటు అత్యంత వెనుకబడిన తరగతుల అభివృద్ధి కోసం కూడా ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసింది సీఎం కేసీఆరే. ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం జనాభా నిష్పత్తికి అనుగుణంగా ప్రగతి నిధిని ఏర్పాటుచేసింది. ఇలా సకలరంగాల్లో సంక్షేమానికీ, అభివృద్ధికీ పెద్దపీట వేస్తున్న ప్రభుత్వానికి మనందరం అండగా ఉండాల్సిన అవసరం ఉన్నది.

> తల్లీబిడ్డల ఆరోగ్యానికి ఆరోగ్యలక్ష్మి పథకాన్ని, గర్భవతులైన మహిళల సంక్షేమానికి అమ్మఒడి పథకాన్ని, ప్రభుత్వ దవాఖాన లో ప్రసవించిన స్త్రీలకు కేసీఆర్ కిట్ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా నిరుపేద యువతుల వివాహాలకు ఆర్థికసాయం అందుతున్నది. ఇవేగాక ఒక్కొక్కరికీ ఆరు కిలోల బియ్యాన్ని, హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యాన్ని సరఫరా చేయడంతో పాటు అంగన్వాడీ టీచర్లకు, ఆశా వర్కర్లకు వేతనాలను 150 శాతం వరకూ పెంచింది.

(వ్యాసకర్త: రాష్ట్ర పోలీస్ గృహ నిర్మాణ సంస్థ చైర్మన్)

దేశం కోరుకుంటున్న నేత

కశ్మీర్ నేతల నిర్బంధం ప్రతి విషయంలోనూ రాజ్యాంగ ఉల్లంఘనకు ప్రతీక. రాజ్యాంగంలోని అధికరణం 21 ఉల్లంఘిస్తూ స్వేచ్ఛను హరిస్తున్నారు. ఒమర్ అబ్దుల్లాపై చేస్తున్న ఆరోపణలన్నీ పనికిమాలినవి.

మార్కండేయ కట్జూ

బీజేపీ మూడోసారి అధికారం చేజిక్కించుకున్న తర్వాత అధికారమంతా మోదీ-షా ఇద్దరి చుట్టే తిరుగుతున్నది. వారి అధికార భాగస్వామ్యం నెహ్రూ-పటేల్, వాజపేయి-అద్వానీ లాంటిది కాదు. ఢిల్లీ ఎన్నికల తర్వాత అమిత్ షా తన సరికొత్త రాజకీయ దశలోకి ప్రవేశించారు.

శేఖర్ గుప్తా

దేశంలో ద్రవ్యోల్బణం వేగంగా పెరుగుతూ సాధారణ ప్రజల బతుకులను భారంగా మారుస్తున్నది. సామాన్యులు రోజువారీ అవసరాలు తీరక నకనకలాడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ పేదల ఆర్థిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలి.

అశోక్ గెహ్లాట్

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి రైతుల రుణమాఫీ గురించి చేసిన వాగ్దానాలన్నీ వట్టిమాటలుగానే మిగిలాయి. ఈ విషయంలో కమల్‌నాథ్ మాటలన్నీ గాలిమాటలే.

ప్రీతి గాంధీ

విశ్లేషణ

ప్రొఫెసర్ తాటికొండ రమేష్

వ్యూహాత్మకంగా గత పోరాటాలకు భిన్నంగా శాంతియుతంగా, వివిధ రాజకీయ దృక్పథాలను, ఆలోచనలను మధించి అందరిని కలుపుకుపోయి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ ఆ తర్వాత పరిపాలనారంగంలోనూ వినూత్న విధానాలతో దేశ ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నారు.

కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో సాగునీటి కష్టాలు తీరాయి. లక్షల ఎకరాలకు నీరిచ్చేవిధంగా రూపుదిద్దుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు రైతాంగానికి కల్పతరువుగా మారింది. సాగునీటి ప్రాజెక్టులకు ఆర్థిక చేయూత ఇవ్వాల్సిన కేంద్రం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా తెలంగాణ పట్ల వివక్ష చూపించింది. అయినప్పటికీ కేసీఆర్ ఎక్కడా వెనక్కి తగ్గలేదు. అందరూ అబ్బురపడేలా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ సాకారం చేశారు. మిషన్ కాకతీయ పథకం మూలంగా చెరువులు నిండి గ్రామాల్లో జలకళ ఉట్టిపడుతున్నది. భూగర్భ జలాలు పెరిగాయి. వ్యవసాయరంగంతో పాటు దాని అనుబంధ కులవృత్తులను ప్రోత్సహించే దిశగా కేసీఆర్ తీసుకున్న నిర్ణయం ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. గొర్రెల పంపిణీ, చెరువుల్లో చేపలు వేయడం వంటి పథకాలతో గ్రామస్థాయిలో ఆర్థికవృద్ధి సాధ్యమైంది. మిషన్ భగీరథ ద్వారా తాగునీరు ప్రతి గ్రామాన్ని చేరుతున్నది.

వ్యవసాయరంగాన్ని మరింత బలోపేతం చేయడం కోసం రైతులకు ఎకరాకు రైతుబంధు పథకం ద్వారా రూ.10 వేలు అందించడం కేసీఆర్ గొప్ప విధానపరమైన ఆలోచన. అందుకే 2018లో ప్రపంచ దేశాల్లోని 20 వినూత్న పథకాల్లో ఒకటిగా రైతుబంధు నిలిచింది. అట్లనే కేంద్ర ఆర్థికసర్వే 2019-20 రైతుబంధు పథకాన్ని వినూత్నమైన నవకల్పనగా అభివర్ణించింది. ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్.స్వామినాథన్ రైతుబంధు పథకాన్ని రైతులకు గొప్ప వరప్రదాయనిగా అభివర్ణించారు. వ్యవసాయరంగానికి విద్యుత్‌కు అవినాభావ సంబంధం ఉంటుంది. గతంలో ఎప్పుడో ఒకసారి వచ్చిపోయే విద్యుత్‌తో తెలంగాణ రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురయ్యేది. రాష్ట్రం వచ్చిన తర్వాత డిమాండ్ పెరిగినప్పటికీ 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నన్న ఏకైక రాష్ట్రం

జగ్గీ వాసుదేవ్..
దొంగబాబా

- భార్యను చంపేశాడు.. భూములు లాక్కున్నాడు
- వాటర్‌మ్యాన్ రాజేంద్రసింగ్ తీవ్ర ఆరోపణలు

రాజేంద్రసింగ్

జగ్గీవాసుదేవ్

భోపాల్: ఈశా ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రముఖ ఆధ్యాత్మిక గురువు జగ్గీ వాసుదేవ్‌పై మెగసెసె అవార్డు గ్రహీత, వాటర్ మ్యాన్(జల వనరుల పరిరక్షకుడు)గా ప్రసిద్ధి చెందిన రాజేంద్ర సింగ్ తీవ్ర ఆరోపణలు చేశారు. జగ్గీ వాసుదేవ్ తనను తాను సద్గురువుగా చెప్పుకోవచ్చని, వాస్తవానికి ఆయన దొంగబాబా అని విమర్శించారు. నీటిహక్కు చట్టంపై మంగళవారం జరుగబోయే సెమినార్‌లో పాల్గొనేందుకు భోపాల్‌కు చేరుకున్న రాజేంద్రసింగ్ శనివారం మీడియాతో మాట్లాడారు. నదుల పునరుజ్జీవనానికి మిస్డ్‌కాల్ ఇవ్వండి అంటూ జగ్గీ వాసుదేవ్ గతంలో నడిపించిన ప్రచారంపై నిప్పులు చెరిగారు. 'ఎంత మోసం ఇది. మిస్డ్‌కాల్స్‌తో నదులు పునరుజ్జీవనం అవుతాయా?' అని ఆయన ప్రశ్నించారు. జగ్గీ వాసుదేవ్ తన భార్యను కూడా హత్యచేశారని ఆరోపించారు. వినోభాభావే భూదాన ఉద్యమం కింద కోయంబత్తూర్‌లో రైతులకు పంపిణీ చేసిన భూములను జగ్గీ వాసుదేవ్ కబ్జా చేశారని, ప్రస్తుతం ఈ కేసు కోర్టులో నడుస్తున్నదని తెలిపారు. కాంగ్రెస్‌కు మద్దతునిస్తున్న కంప్యూటర్ బాబాపైనా ఆయన విమర్శలు గుప్పించారు. అధికారం కోసం తహతహలాడేవారు నదులను రక్షించలేరని, ఉద్యమంలో ప్రజలను భాగస్వాములను చేస్తేనే అది సాధ్యమవుతుందన్నారు. రాజేంద్రసింగ్ ఆరోపణలను ఈశా ఫౌండేషన్ ఖండించింది. ఆ ఆరోపణలు అవాస్తవం, నిరాధారమని తెలిపింది. మతిస్థిమితం లేకపోవడం వల్ల లేదా ఈ విధంగా పేరుపొందాలనే నీచ ఆలోచన వల్ల ఇలాంటి వ్యాఖ్యలు చేసి ఉండొచ్చని విమర్శించింది.

శనివారం సీఏఏ నిరసనకారులతో నిండిపోయిన ముంబైలోని ఆజాద్ మైదాన్

'కన్నడ బోల్ట్'కు కోచింగ్

- కంబళ రేసర్ శ్రీనివాస గౌడపై ప్రశంసల వర్షం
- అతడిని అంతర్జాతీయ స్థాయి అథ్లెట్‌గా తీర్చిదిద్దాలంటూ కేంద్రానికి సూచనలు
- సానుకూలంగా స్పందించిన కేంద్ర క్రీడా మంత్రి కిరణ్ రిజిజు
- సాయ్ నుంచి గౌడకు పిలుపు..


శ్రీనివాస గౌడ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: ప్రపంచంలోనే అత్యంత వేగంగా పరుగెత్తే జమైకాకు చెందిన ప్రఖ్యాత అథ్లెట్ ఉసేన్ బోల్ట్‌ను కూడా తల దన్నేరీతిలో పరుగులు తీసిన కర్ణాటకకు చెందిన కంబళ క్రీడాకారుడు శ్రీనివాస గౌడపై ప్రముఖులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఇప్పటివరకూ వెలుగుచూడని ఈ జాతి రత్నానికి సరైన తర్ఫీదునిచ్చి అథ్లెటిక్స్‌లో అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనేలా చేయాలని ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్ర తదితరులు కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. దీనిపై స్పందించిన కేంద్ర క్రీడాశాఖ మంత్రి కిరణ్ రిజిజు.. శ్రీనివాస గౌడకు స్పోర్ట్స్‌అథారిటీ ఆఫ్ ఇండియా(సాయ్) నిపుణుల ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి, అతడి ప్రతిభకు మరింత మెరుగు పెడుతామని చెప్పారు. ఈ నేపథ్యంలో గౌడకు సాయ్ నుంచి పిలుపు అందింది. సోమవారం అతడిని బెంగళూరు కేంద్రానికి తీసుకురావడానికి రైలు టికెట్లు బుక్ చేశామని ఆ సంస్థ చెప్పింది.

కర్ణాటకలో సంప్రదాయంగా నిర్వహించే కంబళ క్రీడా పోటీల్లో 142.50 మీటర్ల దూరాన్ని కేవలం 13.62 సెకండ్లలో చేరుకున్న శ్రీనివాస గౌడపై ఆనంద్ మహీంద్రా, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీ మురళీధర్ రావు, కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ వంటి ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా ప్రశంసలు కురిపించారు. శ్రీనివాస గౌడకు 100 మీటర్ల అథ్లెట్‌గా సరైన తర్ఫీదును ఇవ్వడం ద్వారా లేదా ఒలింపిక్ క్రీడల్లో కంబళ క్రీడను ప్రవేశపెట్టడం ద్వారా.. అతనికి బంగారు పతకం వచ్చేలా చేయాలని ఆనంద్ మహీంద్ర కేంద్ర మంత్రి కిరణ్ రిజిజును కోరారు. దీనికి స్పందించిన మంత్రి.. శ్రీనివాసను సాయ్‌కు పిలిపిస్తామని, అక్కడ నిపుణులైన కోచ్‌లు అతనికి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. 'సాయ్ అత్యున్నత నిపుణులు నిర్వహించే పరీక్షల కోసం శ్రీనివాస గౌడను పిలిపిస్తాం. ఒలింపిక్ క్రీడల్లో భాగంగా నిర్వహించే అథ్లెట్ పోటీలకు కావలసిన ప్రమాణాలపై మనదగ్గర చాలామందికి సరైన అవగాహన లేదు. నైపుణ్యం కలిగిన వాళ్లను ఎట్టి పరిస్థితుల్లో వదులుకోం' అని ట్వీట్ చేశారు. గౌడకు సరైన తర్ఫీదునిస్తే దేశానికి కచ్చితంగా మంచి పేరు తీసుకొస్తాడని బీజేపీ నేత పీ మురళీధర్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు, శ్రీనివాస గౌడని సోమవారం బెంగళూరు సాయ్ కేంద్రానికి తీసుకురావడానికి రైలు టికెట్లు బుక్ చేశామని సాయ్ ట్విట్టర్‌లో పేర్కొంది. అక్కడి కోచ్‌లు అతనికి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపింది. అలాగే క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్న ఔత్సాహికులను వెలికితీసేందుకు ప్రయత్నిస్తామని ట్వీట్ చేసింది. తనపై ఇంతటి ప్రశంసల వర్షం కురుస్తున్నప్పటికీ, శ్రీనివాస గౌడ మాత్రం ఎంతో వినయంగా స్పందించారు. కంబళ పోటీలో పరిగెత్తిన తనను ప్రఖ్యాత అథ్లెట్ ఉసేన్ బోల్ట్‌తో పోలుస్తున్నారని, ఆయన ప్రపంచ ఛాంపియన్ అని, కానీ తాను బురద నేలల్లో పరిగెత్తేవాడినని మీడియాతో వ్యాఖ్యానించటం విశేషం.

ఎలా కొలిచారు?

శ్రీనివాస గౌడపై ఒకవైపు ప్రశంసలు వెల్లువెత్తుతుండగా, మరోవైపు కొందరు అథ్లెట్ నిపుణులు ఈ విషయంలో పెదవి విరుస్తున్నారు. 'కంబళ క్రీడల్లో శ్రీనివాస గౌడ దున్నపోతుల వెనుక పరిగెత్తాడే తప్ప, వాటి ముందు కాదు. అలాగే, 9.55 సెకండ్లలో గౌడ 100 మీటర్ల దూరాన్ని చేరుకున్నాడని అంటున్నారు. ఈ సమయాన్ని స్టాప్‌వాచీ, చేతి గడియారం లాంటి సాధనాలతో లెక్కించారా?' అని ఓ నిపుణుడు ప్రశ్నించాడు. అంతర్జాతీయ అథ్లెట్ క్రీడల్లో సమయాన్ని లెక్కించేందుకు ఎలక్ట్రానిక్ గడియారాల్ని ఉపయోగిస్తారని వెల్లడించాడు.

అమిత్‌షా నివాసం వరకు
నేడు మార్చ్
షాహీన్‌బాగ్ ఆందోళనకారుల ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: పౌరసత్వ సవరణ చట్టాన్ని (సీఏఏ) వెనక్కి తీసుకోవాలన్న డిమాండ్‌తో ఢిల్లీలోని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా నివాసం వరకు ఆదివారం మార్చ్ నిర్వహించనున్నట్లు 'షాహీన్‌బాగ్' నిరసనకారులు ప్రకటించారు. ఢిల్లీలోని షాహీన్‌బాగ్‌లో శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. సీఏఏపై హోం మంత్రి అమిత్ షాను కలిసేందుకు తాము సిద్ధమని, అయితే తమను చర్చలకు పిలిచే బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదన్నారు. సీఏఏతో ఎవరికైనా సమస్య ఉంటే తనను కలిసి చర్చించవచ్చని అమిత్‌షా ఇటీవల పేర్కొన్న నేపథ్యంలో ఆయన నివాసానికి వెళ్లాలని నిర్ణయించినట్లు చెప్పారు. హోం మంత్రిని కలిసేందుకు ఎలాంటి ప్రతినిధి బృందాన్ని పంపడం లేదని, తామందరమూ ప్రతినిధులమేనని పేర్కొన్నారు. సీఏఏ వ్యతిరేక నిరసనలకు షాహీన్‌బాగ్ కేంద్రస్థానంగా మారిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా మహిళలు అక్కడ నిరవధిక దీక్ష చేపడుతున్నారు. కాగా, అమిత్ షాతో సమావేశానికి ఇప్పటివరకు ఎలాంటి విజ్ఞప్తులు రాలేదని హోం శాఖ వర్గాలు తెలిపాయి.

దేశద్రోహం కేసులో అరెస్టయిన
టీచర్‌కు, తల్లికి బెయిల్
పాఠశాలలో ప్రదర్శించిన నాటకంలో మోదీని దూషించారని ఆరోపణలు

బెంగళూరు, ఫిబ్రవరి 15: సీఏఏ, ఎన్నార్సీపై పాఠశాలలో నిర్వహించిన నాటకంలో ప్రధాని మోదీని దూషించారన్న ఆరోపణలపై దేశ ద్రోహం కేసు కింద అరెస్టయిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి, ఓ విద్యార్థిని తల్లికి శుక్రవారం బెయిల్ మంజూరైంది. ఉత్తర కర్ణాటకలోని బీదర్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు జడ్జి వారికి షరతులతో కూడిన బెయిల్ మంజూరుచేశారు. రూ.లక్ష చొప్పున వ్యక్తిగత పూచీకత్తు సమర్పించాలని ఆదేశించారు. విచారణకు సహకరించాలని, అధికారులు ఆదేశించినప్పుడల్లా విచారణకు హాజరుకావాలని, సాక్ష్యాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించకూడదని స్పష్టంచేశారు. గత నెల 21న నాలుగు, ఐదు, ఆరో తరగతుల విద్యార్థులు ఆ పాఠశాలలో ఈ నాటకాన్ని ప్రదర్శించారు. ఆవీడియో సామాజిక మాధ్యమాల్లో కనిపించింది. తొలుత మోదీకి సంబంధించిన వ్యాఖ్యలు లేవని, ఒక విద్యార్థిని తల్లి వాటిని నాటకంలో జోడించగా, టీచర్ దాన్ని అనుమతించారని అధికారులు తెలిపారు. నీలేశ్ రక్ష్యాల్ అనే సామాజిక కార్యకర్త ఫిర్యాదుతో జనవరి 31న వారిద్దరినీ దేశద్రోహం కేసు కింద పోలీసులు అరెస్ట్‌చేశారు.

అసమ్మతి దేశద్రోహం కాదు!

- అది ప్రజాస్వామ్యానికి రక్షణ ఛత్రం
- అసమ్మతివాదులపై జాతివ్యతిరేక ముద్ర.. రాజ్యాంగంపై దాడే
- సుప్రీంకోర్టు న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ వ్యాఖ్య

జస్టిస్ చంద్రచూడ్

అహ్మదాబాద్, ఫిబ్రవరి 15: అసమ్మతి దేశద్రోహం కాదని, అది ప్రజాస్వామ్యానికి రక్షణ ఛత్రం వంటిదని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పేర్కొన్నారు. అసమ్మతివాదులపై జాతివ్యతిరేకులుగా ముద్రవేయడం రాజ్యాంగ విలువలపై, ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడిచేయడంతో సమానమని వ్యాఖ్యానించారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో శనివారం నిర్వహించిన 'జస్టిస్ పీడీ దేశాయ్ స్మారక 15వ ఉపన్యాస' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 'ద హ్యూస్ దట్ మేక్ ఇండియా: ఫ్రం ఫ్లూరాలిటీ టు ఫ్లూరలిజం' అనే అంశంపై ఆయన ప్రసంగించారు. ప్రభుత్వ వ్యతిరేక స్వరాలు వినిపించే గొంతుకలను బలవంతంగా మూయించడం దేశ బహుళత్వానికి పెద్దముప్పుగా పరిణమిస్తుందన్నారు. దేశవ్యాప్తంగా సీఏఏ, ఎన్నార్సీకి వ్యతిరేకంగా ఉవ్వెత్తున ఉద్యమం ఎగిసిపడుతున్న సమయంలోనే జస్టిస్ చంద్రచూడ్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకున్నది. సీఏఏ నిరసనల్లో ఆస్తుల విధ్వంసానికి సంబంధించి యూపీ సర్కారు ఆందోళనకారుల నుంచి సొమ్ము రికవరీ చేయడంపై దాఖలైన వ్యాజ్యాలను విచారిస్తున్న ధర్మాసనంలో చంద్రచూడ్ భాగస్వామి. ఆయన ప్రసంగంలోని ప్రధానాంశాలు..

అణచివేత చట్టవిరుద్ధం

అసమ్మతిని అణచివేయడం అంటే రాజకీయంగా, ఆర్థికంగా, సాంస్కృతికపరంగా, సామాజికంగా అభివృద్ధిని అడ్డుకోవడమే. ప్రశ్నించేతత్వాన్ని, అసమ్మతిని అణగదొక్కడానికి అధికార యంత్రాంగాన్ని వినియోగించి భయాన్ని సృష్టించడం, ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టడం నిబంధనల ఉల్లంఘన కిందికి వస్తుంది. ప్రజల వ్యక్తిగత స్వేచ్ఛను, వాక్ స్వాతంత్ర్యాన్ని కాపాడేందుకే అధికార యంత్రాంగాన్ని వినియోగించాల్సి ఉంటుంది. అసమ్మతివాదులపై ఏకపక్షంగా దేశద్రోహులుగా, ప్రజాస్వామ్య వ్యతిరేకులుగా ముద్రవేయడం అనేది రాజ్యాంగ విలువలను కాపాడుతామన్న మన నిబద్ధతపై దాడిచేయమే. ఇది ప్రజల వ్యక్తిగత స్వేచ్ఛను, వాక్ స్వాతంత్ర్యాన్ని ఉల్లంఘించినట్టే. అసమ్మతి గళాలను పరిరక్షించడమంటే.. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఒక ప్రభుత్వం అభివృద్ధి, సమాజ సమన్వయం కోసం మనకు ఒక చట్టబద్ధమైన ఆయుధాన్ని అందించినట్టు అవుతుంది.

ప్రజాస్వామ్యానికి అసలైన పరీక్ష

ప్రజాస్వామ్య వ్యవస్థకు చర్చలు, భిన్న వాదనలే ప్రాణం. దేశంలోని ప్రతి వ్యక్తి తన వాదనను స్వేచ్ఛగా, బలంగా వినిపించే వాతావరణాన్ని కల్పించడమే ప్రజాస్వామ్యానికి అసలైన పరీక్ష. ప్రజాస్వామ్యాన్ని మనం ఏర్పాటు చేసుకున్న వ్యవస్థలు మాత్రమే నిర్వచించలేవు. సమాజం నుంచి వచ్చే భిన్న స్వరాలను గుర్తించడం, వాటికి విలువ ఇవ్వడం, స్పందించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని గుర్తించవచ్చు. ఆదర్శవంతమైన సమాజం మైనార్టీ వర్గాల అభిప్రాయానికి విలువ ఇస్తుంది. ఆ సమాజం నుంచి వెలువడే ప్రతి నిర్ణయం ఏకాభిప్రాయంగా ఉంటుంది. భిన్న వాదనలకు రాజ్యాంగబద్ధత ఉన్నది. దీనికి పరిరక్షించడానికి ప్రభుత్వాలు కృషిచేయాలి. ఇతరుల మనోభావాలను, అభిప్రాయాలను మనం గౌరవించాలి.

బహుళత్వానికి ముప్పు

ప్రభుత్వ వ్యతిరేక స్వరాలు వినిపించే నోళ్లను బలవంతంగా మూయించడం, అసమ్మతిని అణచివేయడం దేశ బహుళత్వానికి పెద్దముప్పుగా పరిణమిస్తాయి. మన దేశంలో బహుళత్వం అనే భావన.. భిన్న రాష్ట్రాలు, జాతులు, భాషలు, నమ్మకాల సమ్మేళనం అన్నదానిని, వాటిని పరిరక్షించే నిబద్ధతను నొక్కి చెప్తుంది. మేధస్సును అణచివేయడం మనస్సాక్షిని లేదా దేశాన్ని అణగదొక్కడంతో సమానం. జాతీయ ఐక్యత అనేది భాగస్వామ్య సాంస్కృతిక విలువలను సూచిస్తుంది. అంతేకాకుండా దేశంలోని ప్రతి వ్యక్తికి ప్రాథమిక హక్కులతోపాటు స్వేచ్ఛ, భద్రత కల్పిస్తామన్న రాజ్యాంగ మూల సూత్రానికి అది నిదర్శనంగా నిలుస్తుంది. భిన్న సంస్కృతులకు, వైవిధ్యానికి, అసమ్మతికి చోటివ్వడం ద్వారా దేశం నిరంతరం మార్పులు చెందుతున్నదని, 'ఈ దేశం ప్రతి ఒక్కరిది' అన్న భావనను పెంపొందిస్తున్నామని పునరుద్ఘాటించినట్టు అవుతుంది' అని జస్టిస్ చంద్రచూడ్ చెప్పారు.

ఈ దేశం అందరిదీ

'దేశం అనే భావనపై ఒక వ్యక్తి లేదా ఒక సంస్థ గుత్తాధిపత్యాన్ని పొందలేదు. హిందూ దేశం లేదా ముస్లిం దేశం అన్న భావనను మన రాజ్యాంగ నిర్మాతలు తిరస్కరించారు. వారు మన దేశాన్ని 'గణతంత్ర రాజ్యం'గా మాత్రమే నిర్వచించారు. భవిష్యత్తు తరాల వారు భిన్నత్వంలో ఏకత్వాన్ని పాటిస్తూ 'మనమంతా భారతీయులం' అనే భావనతో కలిసిమెలిసి ఉంటారని మన పూర్వీకులు నమ్మారు. భారతీయతకు సజాతీయత అనేది నిర్వచనం కాదు. మన వైవిధ్యం మన బలహీనత కాదు. సమాజంలో భిన్నత్వాన్ని గుర్తిస్తూనే ఏకత్వ భావనను పెంపొందించుకునే సామర్థ్యమే మన బలానికి మూలం. వైవిధ్యానికి భారతదేశం నిలయం. మన దేశ మనుగడ అనేది శరీరం రంగు, మాట్లాడే భాష, పూజించే దేవుళ్లకు అతీతంగా సంతోషమయ జీవితాన్ని కోరుకుంటున్నామని చాటిచెప్తుంది' అని జస్టిస్ చంద్రచూడ్ పేర్కొన్నారు.

రైతుకు రూ.3 లక్షల వరకు
పంట రుణం!
నిర్మలాసీతారామన్ వెల్లడి

న్యూఢిల్లీ: వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి దేశవ్యాప్తంగా రైతులకు అందించే వ్యవసాయ రుణాల పరిమితిని పెంచుతున్నట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ పేర్కొన్నారు. రైతులు సంవత్సరానికి ఏడుశాతం వడ్డీ చొప్పున గరిష్ఠంగా రూ.3 లక్షల వరకు స్వల్పకాలిక రుణాలను పొందే అవకాశం ఉంటుందన్నారు. శనివారం ఆమె ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపుచేసే దిశగా కీలక చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగా పలు పథకాల అమలుకు బడ్జెట్‌లో రూ.1.6 లక్షల కోట్లు కేటాయించినట్టు తెలిపారు. పీఎం కిసాన్ పథకానికి రూ.75వేల కోట్లు కేటాయించామన్నారు. బ్యాంకులు రైతులకు అందిస్తున్న రుణాలకు కేంద్రం పర్యవేక్షిస్తున్నదని చెప్పారు. క్షేత్రస్థాయి నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు అన్నదాతలకు అందించే రుణ పరిమితిని పెంచినట్టు తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రుణాల లక్ష్యం రూ.13.5 లక్షలకోట్లు కాగా.. 2020-21లో రూ.15 లక్షల కోట్లు లక్ష్యంగా నిర్ణయించామని వెల్లడించారు. సాధారణంగా ఏటా రుణ లక్ష్యాన్ని 9 శాతం పెంచుతారని, తాము 11 శాతం పెంచామని చెప్పారు.

శ్రీలంక సైన్యాధిపతిపై
అమెరికా నిషేధం

వాషింగ్టన్: తమ దేశంలోకి రాకుండా శ్రీలంక సైన్యాధిపతి లెఫ్టినెంట్ జనరల్ షవేంద్ర సిల్వపై అమెరికా నిషేధం విధించింది. 2009లో శ్రీలంకలో జరిగిన అంతర్యుద్ధంలో షవేంద్ర చట్టవిరుద్ధంగా పౌరులను చంపారని ఆరోపించింది. 'అంతర్యుద్ధం సమయంలో షవేంద్ర భారీగా మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడినట్టు ఐక్యరాజ్యసమితితో పాటు పలు సంస్థలు గుర్తించాయి. ఈ ఘటనకు సంబంధించి విశ్వసనీయ సమాచారం ఉన్నది. ఇది తీవ్రమైన చర్య' అని అమెరికా విదేశాంగ మంత్రి మైక్ పాంపియో చెప్పారు. షవేంద్రతో పాటు అతడి కుటుంబ సభ్యులు కూడా అమెరికాలో ప్రవేశించేందుకు అనర్హులని తెలిపారు. మరోవైపు, షవేంద్రపై అమెరికా నిషేధం విధించడంపై శ్రీలంక ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆయనపై వచ్చిన ఆరోపణలకు సంబంధించిన సమాచారం విశ్వసనీయతను పరిశీలించి నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని అమెరికాకు విజ్ఞప్తి చేసింది.

కాలిపోయిన వ్యాన్‌ను పరిశీలిస్తున్న పోలీసులు

నలుగురు చిన్నారులు
సజీవ దహనం

- పంజాబ్‌లో పాఠశాల వ్యాను దగ్ధం
- పిల్లలపాలిట మృత్యువుగా మారిన కాలంచెల్లిన స్కూల్ వ్యాను

ఛండీగఢ్, ఫిబ్రవరి 15: మొదటిరోజు పాఠశాలకు వెళ్తున్న ఆ చిన్నారికి అదే చివరి రోజు అయింది. డబ్బులకు కక్కుర్తిపడి కాలం చెల్లిన వ్యాన్‌ను కొనుగోలు చేసిన ఓ పాఠశాల నిర్లక్ష్యం నలుగురు పసిమొగ్గల్ని చిదిమేసింది. పంజాబ్‌లోని సంగ్రుర్ జిల్లాలో శనివారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. పాఠశాల విద్యార్థులు ప్రయాణిస్తున్న వ్యానులో మంటలు చెలరేగడంతో నలుగురు చిన్నారులు దుర్మరణం పాలయ్యారు. జిల్లాలోని లోంగోవాల్-సిడ్సమాచార్ రహదారిపై ఈ దారుణం చోటుచేసుకున్నది. లోంగోవాల్ గ్రామంలోని ఓ ప్రైవేట్ పాఠశాలకు చెందిన 12 మంది విద్యార్థులు పాఠశాల ముగిసిన అనంతరం స్కూల్ మినీ వ్యానులో ఇండ్లకు తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు వ్యానులో మంటలు చెలరేగాయి. ఈ హఠాత్పరిణామాన్ని అక్కడే పొలాల్లో పనిచేస్తున్న కొందరు కూలీలు గమనించి వ్యానులో నుంచి వెంటనే ఎనిమిది మంది పిల్లల్ని రక్షించారు. అయితే మరో నలుగురు పిల్లలు మంటలకు ఆహుతయ్యారు. మృతుల్లో మూడేండ్ల బాలిక కూడా ఉన్నట్టు పోలీసులు తెలిపారు. ఘటనపై పంజాబ్ సీఎం అమరీందర్ సింగ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంపై న్యాయ విచారణకు ఆదేశించారు. ప్రమాదానికి కారణమైన వ్యానుకు ఎప్పుడో కాలం చెల్లిందని, ప్రస్తుతం కండిషన్‌లో లేదని ప్రాథమిక విచారణలో తేలినట్టు పోలీసులు తెలిపారు. ప్రమాదంలో కన్నుమూసిన మూడేండ్ల బాలిక పాఠశాలకు మొదటిసారిగా వచ్చిందని, మృతుల్లో ఇద్దరు ఒకే కుటుంబానికి చెందిన వాళ్లని సంగ్రుర్ ఎంపీ, ఆమ్‌ఆద్మీ పార్టీ నాయకుడు భగవత్ మన్ తెలిపారు.

సామాజిక సమస్యలపై దృష్టిపెట్టండి
సీఎస్ఐఆర్ సొసైటీ సమావేశంలో శాస్త్రవేత్తలకు మోదీ పిలుపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: దేశం ఎదుర్కొంటున్న పోషకాహారం లోపం వంటి సామాజిక సమస్యలపై శాస్త్రవేత్తలు దృష్టిసారించాలని ప్రధాని నరేంద్రమోదీ సూచించారు. శనివారం ప్రధాని అధ్యక్షతన 'కౌన్సిల్ ఫర్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్' (సీఎస్ఐఆర్) సొసైటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. దేశంలో వర్చువల్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయాల్సిన అవసరమున్నదని, తద్వారా మారుమూల విద్యార్థులకు కూడా సైన్స్ చేరువవుతుందని చెప్పారు. సైన్స్‌వైపు యువ విద్యార్థులను ఆకర్షించాల్సిన అవసరం ఉందన్నారు. నీటి సంరక్షణ, వ్యవసాయ ఉత్పత్తులకు అదనపు విలువను జోడించడం ద్వారా 'పోషకాహార లోపం' వంటి సామాజిక సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని శాస్త్రవేత్తలను కోరారు. ప్రపంచ శ్రేణి ఉత్పత్తుల అభివృద్ధి కోసం సంప్రదాయ పరిజ్ఞానాన్ని ఆధునిక సైన్స్‌తో మిళితం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు, సీబీఎస్ఈ బోర్డ్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని మోదీ సూచించారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులను ఎగ్జామ్ వారియర్స్‌గా అభివర్ణించారు.

నిరసనలతోనే దేశానికి స్వాతంత్ర్యం
అహింసపై ఇప్పటికీ ప్రజల్లో విశ్వాసం ఉండడం మన అదృష్టం: బాంబే హైకోర్టు
చట్టబద్ధ పాలనంటే మెజార్టీ పాలన కాదని వ్యాఖ్య

ముంబై/న్యూఢిల్లీ: ఏదైనా చట్టానికి వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలిపే వారిని దేశ ద్రోహులుగా, జాతి వ్యతిరేకులుగా నిందించకూడదని బాంబే హైకోర్టుకు చెందిన ఔరంగాబాద్ బెంచ్ స్పష్టంచేసింది. పౌరసత్వ సవరణ చట్టానికి (సీఏఏ) వ్యతిరేకంగా మహారాష్ట్రలోని బీదర్ జిల్లాలో శాంతియుతంగా నిరసన తెలిపేందుకు తనకు, ఇతరులకు అనుమతి ఇవ్వాలని ఇష్తెఖార్ షేక్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు పై విధంగా వ్యాఖ్యానించింది. నిరసన చేపట్టడానికి జిల్లా కలెక్టర్, పోలీసులు అనుమతి నిరాకరించడంతో షేక్ కోర్టును ఆశ్రయించారు. శాంతియుత నిరసనలు చేపట్టేందుకు ప్రజలకు హక్కు ఉన్నదని, ఒక చట్టాన్ని వ్యతిరేకించినంత మాత్రాన అలాంటి వారిని దేశ ద్రోహులుగా పరిగణించకూడదని న్యాయమూర్తులు టీవీ నలవాడే, ఎంజీ సేవికర్ పేర్కొన్నారు. 'శాంతియుత నిరసనలతోనే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించింది. దేశ ప్రజలు ఇప్పటికీ ఆ మార్గాన్నే అనుసరిస్తున్నారు. ఇప్పటికీ దేశంలో చాలా మంది ప్రజలు అహింసపై విశ్వాసం కలిగి ఉండడం మన అదృష్టం. మనకు రాజ్యాంగం 'రూల్ ఆఫ్ లా'(చట్టబద్ధ పాలనను) ప్రసాదించింది.. 'రూల్ ఆఫ్ మెజారిటీ' (మెజారిటీ పాలనను) కాదు. సీఏఏ వంటి చట్టాలను వ్యతిరేకించాలనికొందరు భావించవచ్చు.దానిపై శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వారికి హక్కు ఉన్నది' అని కోర్టు పేర్కొంది.

మోకీలు మార్పిడిలో ఆధునిక సాంకేతికత - నావిగేషన్ / రోబోటిక్స్

నావిగేషన్ సహాయంతో మోకీలు మార్పిడిలు ఎంతో కాలంగా జరుగుతున్న నేపథ్యంలో గత కొన్నాళ్లుగా రోబోటిక్స్ సహాయంతో మోకీళ్ళ మార్పిడి ఆపరేషన్ చేయబడుతుంది.

అతి తక్కువ కండకోత వల్ల మృదు కణజాలాన్ని ఖచ్చితమైన విధంగా సమతౌల్యపరచడం వల్ల పేషెంటుకు నొప్పి తక్కువగా ఉండడం, త్వరగా కోలుకోవడం అనేవి సాంప్రదాయ పద్ధతిలో చేసే శస్త్రచికిత్సల కంటే ఈ రోబోటిక్ పద్ధతిలో చేయడం వల్ల మరింత మెరుగైందని చెప్పవచ్చు.

రోబోటిక్స్ వల్ల ప్రయోజనాలు:
- ఖచ్చితమైన అలైన్‌మెంట్
- చిన్న గాయం, తక్కువ నొప్పి
- అవసరమైనంత వరకే ఎముక కోత
- సహజమైన మోకీలు అనే భావన
- ఇంప్లాంట్ మన్నికలో పెరుగుదల
- హాస్పిటల్ లో ఎక్కువ రోజులు ఉండకపోవడం, త్వరగా కోలుకోవడం

ఎముక యొక్క పాడయిన భాగాన్ని ఖచ్చితంగా గుర్తించి, అవసరమైన వరకే, కేవలం పాడయిన భాగాన్ని మాత్రమే తీయడంలో ఈ రోబోటిక్స్ సహాయపడుతుంది. ఇంప్లాంట్ యొక్క పరిమాణం ఖచ్చితంగా బేరీజు వేసి ఖచ్చితమైన స్థానంలో అమర్చడం వలన ఈ రోబోటిక్స్ శస్త్రచికిత్సల వల్ల మెరుగైన ఫలితం సాధించవచ్చు. ఈ పద్ధతి అత్యంత ఆధునికమైన, అత్యంత విలువైన కీలు మార్పిడిని అందిస్తుంది. అనగా మోకాలు పునర్నిర్మాణం జరిగిన విధంగా, ఇంప్లాంట్ ఎక్కువకాలం మన్నడం వలన పేషెంటు పూర్వ స్థితికి చేరుకోగలరు.

మనందరికి తెలిసిన విధంగా టెక్నాలజి మరియు వైద్యం అనేవి దినదినాభివృద్ధి చెందుతున్న వ్యవస్థలు. టెక్నాలజి మరియు జీవిత సంరక్షణ అనుసంధానంలో ఇనుమడింపబడిన రోబోటిక్స్ శస్త్రచికిత్సలు ఖచ్చితమైన ఫలితాలు సాధించడంలో ఇంతకు ముందు వాటికంటే ఎ

కుమ్మరి కళ్యాణ వేదిక

కుమ్మరి కులస్తుల పెళ్ళి సంబంధాల కోసం సంప్రదించండి

దేవరుప్పల యాదగిరి కుమ్మరి
బడంగ్‌పేట్, హైదరాబాద్ జిల్లా
Cell: 9640972206

నమస్తే తెలంగాణ కళ్యాణమస్తు

...మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

కురుమ-యాదవ ప్రత్యేకం



కురుమ-యాదవ విదేశి, ఇంజినీర్స్, SWE, డాక్టర్స్ Govt/PVT., బిజినెస్ మరియు 2వ సంబంధాలకై సంప్ర: కులజులు ఆదరిస్తున్న విశ్వసనీయమైన నెం.1 సంస్థ
www.kurumapellipandhiri.com

కోళిక శ్రీనివాసరావు కురుమ
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

కురుమ పెళ్ళి పందిరి, DSNR, HYD.
9396649499, 9393001666

భాగ్యలక్ష్మి రెడ్డి మ్యాట్రిమోని

రెడ్డి వధూవరులకు ప్రత్యేకముగా చూడబడును
H.O.: తార్నాక, షాప్ నం.48, హుడా కాంప్లెక్స్, Konala Bhagyalakshmi Reddy, M.A.
President: Telangana Marriage Links.
B.O. : Beside Santoshimaatha Temple, Backside RTC Bus Depot, Dilsukhnagar,
Whatsapp: 9866044439
bhagyalakshmireddymatrimoni@gmail.com

వధువు కావలెను

★ రెడ్డి డాక్టర్: 31Yrs, 6'2", MBBS, Goverment Employee, Medical, Officer, 40,000/- PM, 10 Crores Property వరునికి తగిన వధువు కావలెను. 9246960888

★ రెడ్డి డాక్టర్: 32Yrs, 5'7", MBBS, DA, DNB, Doctor, 1.20LPM Well Settled వరునికి తగిన వధువు కావలెను. 9248064777

★ రెడ్డి : 28Yrs, 5'9", MS, SWE, USA, 90KPA, 10 Crores Property వరునికి తగిన వధువు కావలెను. 9701960229

★ రెడ్డి : 30Yrs, 5'9", MS, SWE, USA, 90KPA, 14Crores Property వరునికి తగిన వధువు కావలెను. 9246960888

★ రెడ్డి : 29Yrs, 5'10", B.Tech, MBA, SWE, USA, 130KPA, 25Crores Property వరునికి తగిన వధువు కావలెను. 9248064777

★ రెడ్డి : 33Yrs, 5'11", MS, SWE, Austria, 5200 Euros P/A 2Crores Property వరునికి తగిన వధువు కావలెను. 9701960229

★ రెడ్డి : 36Yrs, 5'8", BBA, MBA, SWE, Canada, 3.5 LPM, Well Settled వరునికి తగిన వధువు కావలెను. 9246960888

★ రెడ్డి : 27Yrs, 5'8", B.Tech, SWE, Bangalore, 24LPA, వరునికి తగిన వధువు కావలెను. 9248064777

★ రెడ్డి : 31Yrs, 5'9", B.Tech, HDFC Manager, 25 LPA, 20Crores Property వరునికి తగిన వధువు కావలెను. 9701960229

★ రెడ్డి రెండవ పెళ్ళి : 35Yrs, 5'7", MS, SWE, USA, 160KPA, Well Settled వరునికి తగిన వధువు కావలెను. 9246960888

వరుడు కావలెను

★ రెడ్డి డాక్టర్: 25Yrs, 5'4", MBBS, Preparing for PG, Doctor, 2 Crores Property వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777

★ రెడ్డి డాక్టర్: 29Yrs, 5'5", B.H.M.S, Doctor, 40,000/- PM, వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888

★ రెడ్డి: 26Yrs, 5'2", B.Tech, MS, SWE, USA, 80KPA, Well Settled వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229

★ రెడ్డి: 25Yrs, 5'3", B.Tech, MS, SWE, USA, 90KPA, 2Crores Property వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777

★ రెడ్డి: 29Yrs, 5'8", MS, SWE, USA, 90KPA, 2Crores Property వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888

★ రెడ్డి: 25Yrs, 5'5", MS, SWE, Australia, 50LPA, 1 Crore Property వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229

★ రెడ్డి: 29Yrs, 5'3", B.Tech, MS, Germany, 8Crores, Property వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777

★ రెడ్డి: 26Yrs, 5'3", B.Tech(IIIT), MS, SWE, Bangalore, 27LPA, 40Crore Property వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888

★ రెడ్డి: 26Yrs, 5'2", M.Sc, AEO, (Government employee) 35,000/- PM, వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229

★ రెడ్డి రెండవ పెళ్ళి : 31Yrs, 5'5", Opthamatic, Doctor, 1LPM, వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777

తెలంగాణ రెడ్డిలకు మాత్రమే

కేవలం తెలంగాణలో రెడ్డి వివాహ సంబంధాలు కుదర్చగల ఏకైక వివాహ వేదిక: కీసరి మోహన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో, Head Office: 4-7-312, Koti, Chadarghat, Sai Baba Temple, Hyd.
మా బ్రాంచీలు: (1) B.N.రెడ్డి నగర్, సాగర్‌రోడ్. (2)అల్మాస్‌గూడ, బడంగ్‌పేట్ నగర పంచాయతీ, Hyd. Regn.No. 997/2009.
Ph: 9246573006, 9348067006.
E-mail: keesarimb@gmail.com, www.keesarimarriages.com
Native: తిరుగండ్లపల్లి, మర్రిగూడ, నల్గొండ

వధువు కావలెను

★ రెడ్డి (Now in Hyd.): 1989/ 5'11"/ BE/ MS/ USA/ H1/ 150K/ 6 Cr. ★1991/ 5'9"/ MBA/ France/ 200K/ Abudabi/ 40 Cr. సంప్ర॥ కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

★ రెడ్డి (Now in Hyd.): 1991/ 5'11"/ BE/ IIT/ MS/ USA/ 260K/ 10 Cr/ H1. ★1983/ 5'11"/ BE/ MS/ USA/ H1/ 130K/ 8 Cr. సంప్ర॥ కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

★ రెడ్డి : 1990/ 5'10"/ BE/ MS/ USA/ H1/ 75K/25 Cr. ★1990/ 5'4"/ BE/ MS/ USA/ H1/ 100K/ 5 Cr. సంప్ర॥ కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

★ రెడ్డి : 1986/ 5'8"/ BE/ MS/ USA/ 130K/ Green Card/ 6 Cr. ★1989/ 5'6"/ BE/ MS/ USA/ 220K/ H1/ 8 Cr. సంప్ర॥ కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

★ రెడ్డి : 1985/ 5'9"/ BE/ MS/ Canada/ PR/ 110K/ 30 Cr ★1985/ 5'9"/ B.Sc/ MS/ 90K/ Australia/ Citizen/ 8 Cr. సంప్ర॥ కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

★ రెడ్డి : 1987/ 5'9"/ DMRD/ Radiology/ 15 Cr ★1991/ 5'8"/ MD/ Gen.Med/ 12L P/A/ 10 Cr. సంప్ర॥ కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

★ రెడ్డి : 1990/ 6'0"/ BE/ M.Tech/ IIT/ 21L P/A/ 5 Cr ★1985/ 5'11"/ BE/ 31L P/A/ 60 Cr. సంప్ర॥ కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

★ రెడ్డి : 1991/ 5'5"/ BE/ 18L P/A/ 5 Cr. ★1982/ 5'6"/ M.Com/ B.Ed/ 7L P/A/ 20 Cr. సంప్ర॥ కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

★ రెడ్డి : 1985/ 6'0"/ BE/ MBA/ 25L P/A/ 25 Cr. ★1987/ 5'8"/ BE/ MS/ 20L P/A/ 100 Cr. సంప్ర॥ కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

★ రెడ్డి : రెండోపెళ్ళి: 1981/ 5'6"/ BE/ USA/ Citizen/ 270K/ 10 Cr ★1987/ 5'8"/ BE/ MBA/ 12L P/A/ 10 Cr. సంప్ర॥ కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

వరుడు కావలెను

★ రెడ్డి: 1996/ 5'4"/ BE/ MBA/ 6L P/A/ 3 Cr. ★1996/ 5'2"/ BE/ 3L P/A/ 2 Cr. సం॥ కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

★ రెడ్డి: 1998/ 5'4"/ BE/ 4L P/A/ 4 Cr ★1992/ 5'4"/ Govt. Job/ Officer/ AE/ 15L P/A/ 3 Cr. సం॥ కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

★ రెడ్డి: 1992/ 5'6"/ M.Sc/ 3L P/A/ 40 Lakhs ★1979/ 5'5"/ M.A/ B.Ed/ 1 Cr. సం॥ కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

★ రెడ్డి: 1994/ 5'4"/ MD/ Gen. Med/ Only One/ 5 Cr★1994/ 5'6"/ MS/ OBG/ 10 Cr. సం॥ కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

★ రెడ్డి: 1993/ 5'7"/ MD/ Dermotology/ 50 Cr ★1988/ 5'6"/ MD/ Radiology/ 12L P/A/ 3 Cr. సం॥ కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

★ రెడ్డి: 1990/ 5'5"/ MD/ Paedriatrics/ 122P/A/ 8 Cr ★1991/ 5'3"/ MD/ Psychiatry/ 1 Cr. సం॥ కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

★ రెడ్డి: 1990/ 5'3"/ BE/MS/ USA/ H1/ 200K/ 2 Cr ★1991/ 5'5"/ BE/ IIT/ MS/ USA/ 180K/ 15 Cr. సం॥ కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

★ రెడ్డి: 1992/ 5'2"/ BE/MS/ USA/ H1/ 90K/ 2 Cr ★1991/ 5'8"/ BE/ BITS/ MS/ USA/ H1/ 130K/ 6 Cr. సం॥ కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

★ రెడ్డి: 1992/ 5'6"/ BE/MS/ USA/ 100K/ H1/ 2 Cr ★1992/ 5'7"/ BE/ MS/ USA/ H1/ 80K/ 2 Cr. సం॥ కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

★ రెడ్డి: రెండోపెళ్ళి: 1991/ 5'4"/ BE/M.Tech/ 6L P/A/ 3 Cr ★1988/ 5'3"/ BE/ MBA/ 12L P/A/ 5 Cr సం॥ కీసరి మోహన్ రెడ్డి. Ph: 9246573006.

కళ్యాణ వేదికలు

★ T.Bhoom Reddy Marriage Bureau for Local, Abroad Matches. Cont: H-13/1, Near Ahobilamutt, D.D.Colony, Hyd. Ph: 040-27425273, 8790123939, 9347225273

★ రజక మ్యారేజ్ బ్యూరో: Drs., Engrs., A.E., Bank, J.T.O., Teachers, USA, Kamala Pandu, New Bowenpally, Sec-bad-11. kp.rajaka@gmail.com. Ph: 9676673789, 9949871493

★ శ్రీశ్రీశ్రీ కొమురవెల్లి మల్లన్న వివాహ వేదిక: ప్రత్యేకముగా యాదవులకు, కురుమలకు, లేట్, 2వ & ఇతర కులాలవారికి సంబంధాలు చూడబడును. Hyd. 9701552985, Whats App: 7680857955

★ అంబిక మ్యారేజ్ బ్యూరోలో అన్ని కులముల వారికి తగిన సంబంధం చూపబడును. 1st 2nd, విడో, లేట్ మ్యారేజ్. క్యాథలిక్స్ & యాదవ్స్‌కు స్పెషల్. ఫోన్: 9989397199/8008169445

★ Shubhamuhurtham Matrimony. Shamshabad. Free Registration for all Castes, all Religions. Cell: 9494851561, 9553839005

వధువు కావలెను

★ ఏమీ ఇచ్చుకోలేని, ఎవరూ లేని ఆడపిల్లలను, పెళ్ళి చేసుకొని వారికి జీవితాన్ని ఇవ్వాలనుకునే పెళ్ళి కొడుకుల కోసం బోయ వాల్మీకి సింగిల్స్ డాట్ కాం వివాహ పరిచయ వేదిక మార్చి 8న హైదరాబాద్‌లో. 8919175794/8247461851

★ డైరెక్ట్/రెడ్డి 1989: Ht: 5'4", MSc., 8.5 Lakhs P/A, Working in Hyd, Required B.Pharmacy/ B.Tech చేసి Hydలో Job చేస్తున్న అమ్మాయి (Any Reddy) కావలెను. సంప్ర: 9493936056

★ చాకలి/డైవర్సీ/42/5.8 ఎత్తు/MCA/ PGDCA/నెట్ సెంటర్/నెలకు 20,000/-, 20 లక్షల ఆస్తి/పిల్లలు లేరు/కుల ప్రసక్తి లేదు/ అమ్మ Govt. పెన్షనర్/డైరెక్ట్/Cont :9573293378

★ కమ్మ: 31, 6'0", Very Fair ఆర్మీలో ఉద్యోగం (M.H, Secunderabad) per year Income, 6.50 Lakhs, 2.0 Cr ప్రాపర్టీ కలదు. వెల్ సెటిల్డ్ కుంటుంబం నుండి అందమైన వధువు కావలెను. సెల్: 96768 62245

★ రెడ్డి: 26/5'3", MBA ప్రముఖ కళాశాలలో అకౌంటెంట్, per year Income, 3.60 Lakhs, 2.0 Cr ప్రాపర్టీ కలదు. వెల్ సెటిల్డ్ కుంటుంబం నుండి అందమైన వధువు కావలెను. సెల్: 99088 62245

★ SC మాల, హిందూ అమ్మాయి కావలెను. VRA Job చేస్తున్న వరునికి సంప్రదాయపు అమ్మాయి కావలెను. అర్జెంట్ (డైరెక్ట్) ఫోన్: 9121582194

www.avinashreddy.com

రెడ్డి వధూవరుల వివాహ సంబంధాలకై సంప్రదించండి: 690, RoadNo.3, BanjaraHills, Hyd.
Tuesday Holiday, Timings: 10 AM to 5 PM, avinash11818@gmail.com
93933 11818

వధువు కావలెను

★ Reddy BE BITS, 29, 5'9", BE, SWE, 195 K, 15 Crores. Cont:Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy MBBS,MS, DNB, 29, 5' 11", Doctor, Handsome. Cont:Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy BE(NIT),MBA, 29, 5'9", 30L P/A, Handsome. Cont:Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy Citizen, Divorce, 42, BE, MS, SWE, 250K, USA. Cont:Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy Citizen, USA, 29, 6', 400 K, Rich, Handsome. Cont:Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy BE,MBA, 29, 5'11", SWE, 120K, USA, H1, 15 Crores. Cont:Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com

వరుడు కావలెను

★ Reddy MBBS,MS, 27, 5'4", PG Doctor, 50 Crores, Hyd. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy BE, M Tech, 25, 5'7", Reserch Scientist, 10 L P/A. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy BE,MS (USA), 25, 5' 7",, SWE, 25 Crores. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy Divorce, 27, 5' 4", MS, H1, USA, Rich, Fair. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy MBBS, 25, 5'6", Doctor, Hyd, Fair & Slim. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy 29, 5'4", Rich Family, Hyderabad, Fair & Slim. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

వరుడు కావలెను

★ Reddy Telangana, BE, MBA, 24, 5'3", Hyderabad, Very Rich. Cont: Road-3, 690, Banjara Hills, Hyderabad. www.avinashreddy.com
93933 11818

వరుడు కావలెను

★ Reddy Hyderabad, 23, 5'6", MS, 30 Crores, Fair & Slim. Cont: Road-3, 690, Banjara Hills, Hyderabad. www.avinashreddy.com
93933 11818

★ Reddy BE, M.Tech, 30, 5'11", Project Manager, Rich. Cont:Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy MBBS,MS, 29, 5'11", Doctor, Handsome, Hyd. Cont:Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy Canada, BE,MBA, 29,5' 10", SWE, 85 K, 15 Crores. Cont:Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy Ongole, BE,MS USA, 13 Crores, 26, 5'9", H1. Cont:Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy Bengaluru, BE, 26, 5' 8", Sr Engineer, 16 L P/A. Cont:Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy BE,MS, 28, 5' 9", 110 K, 2 Crores, USA Cont:Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy Canada BE,MS, 28, 6' 3", 65 K, Handsome. Cont:Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy USA, 32, 5'10", B Pharm, MS, USA, H1, 120 K, Fair. Cont:Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy MBBS, 24, 5' 2", Doctor, Very Rich, Hyderabad. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy Canada, BE, MBA(IIM), 27, 5'2", 1.5 Crores, Fair. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy BE, 26, 5' 4", SWE, 7.5 L P/A, 5 Crores, Hyd. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy MBBS, 24, 5'7", Doctor, Hyd, 25 Crores, Fair & Slim.Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy BE,MS, 28, 5' 2", SWE, 150 K, H1, USA, Fair. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy BE,MS, 27, 5'4", SWE, H1, USA, 4 Crores. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy Bengaluru, BE, MBA, 28, 5'4", Designer, Fair & Slim.Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy 10 Crores, BE, MBA, 24, 5'3", Fair & Slim. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

గౌడ, ఈడిగ, శెట్టిబలిజ

మొదటి, రెండవ వధూవరుల వివాహ సంబంధాలకై సంప్రదించండి

"శుభమస్తు" మ్యారేజ్ బ్యూరో
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
ఎస్. శారదా గౌడ్ 9490479371
ఎస్. రాములు గౌడ్ 8790690309

మాల మహానాడు వివాహ ఐక్య వేదిక

ప్రభుత్వ అమోదితము 614/2011. ఆఫీస్: కరీంనగర్, హన్మకొండ, హైదరాబాద్
SC & ST, అన్ని వర్గాల (1, 2వ, లేట్/ఆలస్యమైన) పెళ్ళి సంబంధాల కోసం సంప్ర.॥
ఒక సారి మా సంస్థ నందు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి పెళ్ళి సంబంధం కుదిరే వరకు సర్వీస్ ఇవ్వబడును.
సాగి సుమోహన్, రాష్ట్ర అధ్యక్షులు. జి.సరోజ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
9849009989, 9032727919, 9059126256

భ్రమరాంభ మ్యారేజ్ బ్యూరో

ఒన్లీ మున్నూరు కాపు
All over Telangana (Since:1996)
డాక్టర్స్/ఇంజనీర్స్/గౌట్/NRI/బిజినెస్ మీరు కోరిన పెళ్ళి సంబంధాలకు సంప్రదించండి. కరీంనగర్.
సెల్: 9948483542, 9515987410

ముదిరాజ్ మ్యారేజ్ బ్యూరో

ఫాస్ట్ సెటిల్‌మెంట్ Regd.No. 122/1989
మీ అందరికీ లిబ్లిక్‌డే శుభాకాంక్షలతో...
మీ పిల్లలకు కావలసిన దేశ/విదేశ మరియు ఇంజనీర్స్, డాక్టర్స్, Govt., Pvt. జాబ్స్, బిజినెస్, 1వ, 2వ, సంబంధాలకై సంప్రదించండి. ఫిబ్రవరిలో (మాఘ మాసం) మార్చి నెలలో మీ పిల్లలకు వివాహం చేయదలచిన వారు ఈ రోజే రిజిస్ట్రేషన్ చేసుకోండి.
WhatsApp No.9346790631, Cell No. 9346244891
Office: D.No. 8-2-413, Flat No. 101, 1st Floor, Kummariguda, Near Regional Passport Office, Tagore Secondary School Back Side, Secunderabad-500003

ఆదర్శ మ్యాట్రిమోని గౌడ్స్ స్పెషల్

గత 25 సంవత్సరాలుగా అమెరికా, యూరప్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలలో పనిచేస్తున్న H1, L1, F1, H-2, H-2B గ్రీన్‌కార్డ్ హోల్డర్స్, సిటీజన్స్, పర్మనెంట్ రెసిడెన్స్ (పిఆర్) కలిగివున్న అబ్బాయిలు, అమ్మాయిల పెళ్ళి సంబంధాలు అత్యధికంగా సెటిల్ చేస్తున్న అగ్రగామి సంస్థ. కులాంతర వివాహాలు, రెండవ సంబంధాలు లేట్ మ్యారేజెస్ అత్యధిక ప్రపోజల్స్ కలవు. వంగాల బి.ఆర్. గౌడ్, సుజాత ఫౌండర్స్, వీధి నెం. 8, గౌడ హాస్టలు కాంప్లెక్స్, హిమాయత్ నగర్, హైదరాబాద్, తెలంగాణ.
వంగాల బి.ఆర్. గౌడ్
ఫౌండర్ ఆదర్శ మ్యాట్రిమోని

నోట్: హిమాయత్‌నగర్, వీధి నం. 8 లోగల మా కార్యాలయ ఆవరణంలో గల నాగదేవత గుడి మహిమ వల్ల మా వద్ద రిజిస్టరైన ప్రపోజల్స్ త్వరగా సెటిల్ అవుతున్నాయి. మీరు కూడా రిజిస్ట్రేషన్ చేసుకొని ప్రయోజనం పొందగలరు.

9989951626
9393032233
E-Mail: adarshamarriagebureau@gmail.com

వధువు కావలెను

★ USAలో పని చేస్తున్న వరుడికి USAలో పని చేస్తున్న వధువు కావలెను. BC కులాలకు ప్రాధాన్యత. 9989951626, 9393032233

★ గౌడ్: బెంగుళూరు జంట నగరాలలో మరియు తెలంగాణ ప్రాంతాలలో పని చేస్తున్న సాఫ్ట్‌వేర్ వధువులు కావలెను 9989951626, 9393032233

★ USAలో పని చేస్తున్న అన్ని కులముల వధువులు వెంటనే కావలెను. 9393032233, 9989951626

★ కులాంతర వివాహాలకై సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు వధువులు వెంటనే కావలెను. 9393032233, 9989951626

★ గౌడ్: 28,29Y, 5'7", Fair, Dental Doctor గ్రేటర్‌లో సెటిల్ అయిన అబ్బాయికి Dental Doctor అమ్మాయి కావలెను. 9393032233

★ గౌడ్: 28, 29, 30Y, B.Tech సాఫ్ట్‌వేర్ 1K అబ్బాయికి వధువు కావలెను. ఫోన్ నెం. 040-35925817

★ ముదిరాజ్: 32Y, 5'8" Virginia USAలో పనిచేస్తున్న వరుడికి USA వధువు కావలెను. బిసి కులాలకు ప్రాధాన్యత. 9393032233

★ గౌడ్: USAలో H1, F1, L1 Green Card Holders కలరు. USA వధువులు కావలెను. 9393032233

వరుడు కావలెను

★ జంట నగరాలలో పని చేస్తున్న Dental Doctor వధువులకు వరులు కావలెను. 9393032233, 9989951626

★ 2nd Marriage అన్ని కులముల వారు కావలెను. అన్ని ప్రాంతాల వారికి ప్రాధాన్యత 9989951626, 9393032233

★ SC మాల: 38 Years, MS London వధువుకు కులాంతర వరుడు కావలెను. USA, UK, ఆస్ట్రేలియా వారికి ప్రాధాన్యత 040-35925817

★ గౌడ్: 34 Years, USA, Green Card Holder వధువుకు, USA Green Card Holder Citizen వరుడు కావలెను. 040-35925817

★ గౌడ్: 29 Years, B.Tech సాఫ్ట్‌వేర్, 80K, గ్రేటర్: జాబ్ చేస్తున్న వధువుకు వరుడు కావలెను. 9989951626

★ గౌడ్: 26 Years, M.Tech Assist Manager వధువుకు ప్రభుత్వ ఉద్యోగి వరుడు కావలెను. 9393032233

★ గౌడ్: USAలో H1, F1, L1 Green Card Holders కలరు. USAలో ఉద్యోగులు వరులు కావలెను. 9393032233

★ గౌడ్: 28,29Y, Dental Doctor గ్రేటర్‌లో క్లినిక్ నడుపుతున్న Doctor వరుడు కావలెను. 9393032233

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో

అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి.
H.O.: తార్నాక, షాప్ నెం.48, హుడా కాంప్లెక్స్, Konala Bhagyalakshmi Reddy, M.A.
President: Telangana Marriage Links.
B.O.: Beside Santoshimaatha Temple, Backside RTC Bus Depot, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను

★ కాపు: 29Yrs, 5'11", BE, MS, SWE, USA, 100 KPA, గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777

★ మున్నూరు కాపు: 31Yrs, 6'2", MS, SWE, USA, 130 KPA గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

★ పద్మశాలి: 30Yrs, 5'9", B.Tech, Govt Bank Employee, 7 LPA గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229

★ గౌడ్: 29Yrs, 5'8", M.Tech, B.Tech (IIT), SWE, Hyd, 18 LPA గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777

★ ముదిరాజ్: 28Yrs, 5'9", PG, B.Tech, Civil Engineer, 80,000/- PM గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

★ నాయి బ్రాహ్మణ్: 30Yrs, 5'6", BA, IIT Electrition, SWE, 30,000/- PM గల Well Settled వరుడికి తగిన వధువు కావలెను. 9701960229

★ వెలమ (Cast No Bar): 31Yrs, 5'11", MS (USA), SWE, USA, 100 KPA గల వరుడికి తగిన కులపట్టింపులు లేని వధువు కావలెను. 9248064777

★ SC మాల(హిందూ): 34 Yrs, 5'10", MBBS, MD, DM, Doctor, Chandigarh, 80,000/- PM గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

★ SC మాదిగ (హిందూ): 29Yrs, 5'11", M.Pharmacy, Govt Bank Employee, 6 LPA, Hyd గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229

★ కమ్మ (రెండవ పెళ్ళి): 33 Yrs, 6 Feet, BA, Bussiness, Hyd, 10 LPA గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777

వరుడు కావలెను

★ కాపు: 27Yrs, 5'4", B.Tech, MS (USA), SWE (USA) వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

★ మున్నూరు కాపు: 28Yrs, 5'6", B.Tech, MS, SWE, USA, 80 KPA గల వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777

★ బ్రాహ్మిణ్: 25Yrs, 5'2", B.Tech, MBA,SWE, Hyd, 10 LPA గల వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229

★ గంగపుత్ర: 27Yrs, 5'3", B.Tech, SWE, Hyd, 8 LPA, గల వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

★ ముదిరాజ్: 28Yrs, 5'3", B.Tech, Diploma, Music Teacher, Hyd, 40 KPM గల వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777

★ గౌడ్స్: 30Yrs, 5'2", MS, SWE (USA), 3 LPM గల వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229

★ రజక: 32Yrs, 5'4", MBA, Reasearch Analysist, Hyd, 4 LPA వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

★ SC మాల (హిందు): 27 Yrs, 5 Feet, B.Tech, SWE, 65000/- PM గల వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777

★ SC మాదిగ: 28Yrs, 5'2", M.Tech, Bank Employee, 30,000/- PM గల వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229

★ Cast No Bar (రెండవ పెళ్ళి): 32 Yrs, 5'5", B.E, SWE, 10 LPA, గల వధువుకు తగిన కులపట్టింపులు లేని వరుడు కావలెను. 9246960888

వరుడు కావలెను

★ ST (KOYA): 35/5'/Govt. Emp., Well Settled వధువుకు అదే కులానికి చెందిన Govt./Pvt ఎంప్లాయి వరుడు కావలెను. ఫోన్: 9652720485, 9640162132

4 లైన్ల ప్రకటనకు
400/-
ప్రతి అదనపు లైనుకు
100/-
కళ్యాణమస్తు
8-2-603/1/7, 8, 9, Krishnapuram, Road. No.10, Banjara Hills, Hyderabad - 500034.
80966 77819

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, abroad Matches Fast Settlement: (For Reddy's Only) (Telangana) Cont:K.C. Reddy, Address: 106, A.K. Enclave, Phase-II, 8-2-350, Road No.3, Banjara Hills (Near A.P.Furniture Mall), Hyd.
Ph: 9849321309 / 9347807015
Email: kcreddy43@gmail.com

వధువు కావలెను

★ Reddy/ MBBS/ V.Smart/ 28/ 5'10/ 300 Cr/ Both Parent Doc own Hospital Need any graduate * Cont K.C. Reddy-Hyd. Ph:9849321309.

★ Reddy/ Divercee/ B.Tech/ MBA(ISB) 34/ 5'10"/ 70L/ Yr/ 50 Cr (Prop) * MS/ USA Citizen/ 46/ 5'11"/ 50 Cr * Res-Doc-USA 38/ 6'/ 100Cr * Cont K.C. Reddy. Ph:9849321309.

★ Reddy/ B.Tech/ 35/5'11"/ Rich/ 31L/Yr Income/ 60 Cr-Prop-Needs any grad-beautiful * Cont K.C. Reddy-Hyd. Ph:9849321309, 9347807015.

★ Reddy/ USA/ Green Card/ Now in Hyd/ V.Smart/ 29/ 5'10"/ B.Tech/ MS/ MBA/ Ph.D/ 25 Cr (Prop) * Cont K.C. Reddy-Hyd. Ph:9849321309, 9347807015.

★ Reddy/ IIT/ IIM/ B.Tech/ MBA/ 29/ 6'/ 30L/ Yr/ 15 Cr * 36/ 5'6"/ 30 Cr * 25/ 5'9"/ 30L/ Yr/ 40 Cr * 32/ 5'7"/ 42L/Yr/ 15 Cr * 27/ 6'/ 178K * Cont K.C. Reddy-Hyd. Ph:9347807015.

★ Reddy/ B.S/MS/ USA/ Citizen * 28/5'11"/ 200K/ 30 Cr * 30/ 5'11"/ 120K/ 20 Cr * Cont K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph:9347807015.

★ Reddy/ B.Tech/ MBA/ Business * 26/ 6'/ 500 Cr *28/ 5'11"/ 400 Cr * 26/ 5'10"/ 400 Cr * 29/ 6'/ 300 Cr * 30/ 5'11"/ 200 Cr * 32/ 5'9"/ 200 Cr *Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309.

★ Reddy/ B.Tech/ MS/ Business * 27/ 5'8"/ 100 Cr * 27/ 6'/ 80 Cr * 31/ 5'8"/ 100 Cr * 29/ 5'9"/ 180 Cr * 30/ 6'/ 200 Cr * 32/ 5'10"/ 180 Cr *Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309.

★ Reddy/ B.Tech/ Business/ 29/ 5'11"/ 80 Cr * 26/ 5'11"/ 100 Cr * 27/ 5'10"/ 100 Cr * 30/ 5'10"/ 80 Cr * 30/ 5'7"/ 100 Cr * 34/ 5'9"/ 50 Cr *Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015.

★ Reddy/ B.Tech/ MBA/ Business * 33/ 5'10/ 40 Cr * 30/ 6'/ 50 Cr * 32/ 5'11"/ 300 Cr * 29/ 5'6"/ 50 Cr * 29/ 6

WWW.NTNEWS.COM

వాణిజ్య

నమస్తే తెలంగాణ

ఆదివారం 16 ఫిబ్రవరి 2020 [కరీంనగర్] 7

బకాయిలైతే చెల్లిస్తాం.. కానీ!

భవిష్యత్తుపైనే ఆందోళన: వొడాఫోన్ ఐడియా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: ఏజీఆర్ బకాయిలను చెల్లిస్తామని వొడాఫోన్ ఐడియా శనివారం ప్రకటించింది. సుప్రీం కోర్టు ఆదేశానుసారం సవరించిన స్థూల ఆదాయం (ఏజీఆర్) బకాయిలను తీర్చే పని మొదలు పెట్టినట్లు తెలిపింది. ఎంత చెల్లించాల్సి ఉందన్న దానిపై మదింపు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. 'టెలికం శాఖకు మేము ఇవ్వాల్సిన ఏజీఆర్ ఆధారంగా లెక్కించిన బకాయిలు ఎంత ఉన్నాయి? అనేది పరిశీలిస్తున్నాం. కొద్ది రోజుల్లోగా బాకీలను తీరుస్తాం' అని బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ)కు వొడాఫోన్ చెప్పింది. ఏజీఆర్ బకాయిల చెల్లింపు కేసులో తమ ఆదేశాలను లెక్క చేయడం లేదని టెలికం శాఖపై, సంస్థలపై అత్యున్నత న్యాయస్థానం శుక్రవారం ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ కేసు తదుపరి విచారణను వచ్చే నెల 17కు వాయిదా వేసిన కోర్టు.. టెలికం కంపెనీలకు, టెలికం శాఖలకు విచారణకు హాజరు కావాలంటూ నోటీసులు జారీ చేసింది. కాగా, టెలికం రంగ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వానికి విశిష్ట అధికారాలుండాలని సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సీవోఏఐ) గట్టిగా అభిప్రాయపడింది. సుప్రీం కోర్టు తాజా ఆదేశాల నేపథ్యంలో ప్రభుత్వ విస్తృత అధికారాలు, అవకాశాలు పెరుగాల్సిన అవసరం ఉందని సీవోఏఐ డైరెక్టర్ జనరల్ రాజన్ మాథ్యూస్ పీటీఐతో మాట్లాడుతూ అన్నారు.

సుప్రీం ఆదేశాలపైనే ఆధారం

సుప్రీం కోర్టులో తాము దాఖలు చేసిన సవరణ అభ్యర్థనపై వచ్చే ఆదేశాలపైనే తమ వ్యాపారం ఆధారపడి ఉంటుందని వొడాఫోన్ ఐడియా ప్రకటించింది. అనుకూలంగా వస్తే భారత్‌లో వొడాఫోన్ ఐడియా టెలికం కంపెనీ ఉంటుందని, లేనిపక్షంలో ఉండదన్న సంకేతాలను ఇచ్చింది. వొడాఫోన్ ఐడియా ఏజీఆర్ బకాయిలు రూ.53,038 కోట్లుగా ఉన్నాయి. ఇందులో స్పెక్ట్రం బకాయిలు రూ.24,729 కోట్లు, లైసెన్స్ ఫీజు బాకీలు రూ.28,309 కోట్లుగా ఉన్నాయి. మరోవైపు సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం గడువులోగా బకాయిలను చెల్లించని సంస్థలపై న్యాయపరంగా చర్యలు తీసుకునేందుకు టెలికం శాఖ యోచిస్తున్నట్లు సమాచారం. అక్టోబర్ 31, నవంబర్ 13, డిసెంబర్ 2, జనవరి 20, ఫిబ్రవరి 14 తేదీల్లో టెలికం సంస్థలకు టెలికం శాఖ నోటీసులు పంపినట్లు చెబుతున్న సంబంధిత వర్గాలు.. సోమవారం దీనిపై ఓ కీలక నిర్ణయం వెలువడవచ్చన్న అంచనాలు వేస్తున్నాయి.

బ్యాంకులపైనే భారం: ఎస్బీఐ

ప్రతి గ్రామంలో పేదప్రజలు ఉంటారు. వారిని ఆదుకునేందుకు ఎవరో ఒకరు నడుంబిగించక తప్పదు. వారి ముఖంలో చిరునవ్వు చిందించేందుకు ముందుకు వచ్చింది ఓ సంస్థ. రైతుల బాగుకోసం నిరంతరం కృషి చేస్తూనే ఉన్నారు ఆ దంపతులు. రైతుల సంపాదనను మెరుగుపరచడమే వారి ధ్యేయం.

మహారాష్ట్రలోని గ్రామాలలో నివసిస్తున్న ప్రజలకు ఒకప్పుడు ఏడాదికి రూ. 50 వేలు సంపాదించడానికి గొడ్డు చాకిరి చేసేవారు. ఇప్పుడా పనిని ఇష్టంతో చేసుకుంటూ మరికొన్ని పంటలను పండిస్తూ ఏడాదికి రూ. 3 లక్షల వరకు సంపాదిస్తున్నారు. దీనికంతటికీ కారణం ఒక సంస్థ అయితే దానిని నడిపిస్తున్నది మాత్రం ఆ దంపతులు. 65 ఏండ్ల అర్జున్ దగాడు రెండు ఎకరాల పొలంలో వరి పంట పండించేవాడు. తర్వాత 'స్వదేస్ ఫౌండేషన్' సాయంతో మరికొంత పొలం సాగుచేయాలనుకున్నాడు. అందులో పుచ్చకాయలు, రకరకాల పువ్వులు, కూరగాయలు మొదలైనవి పండిస్తున్నాడు. ఏడాదికి 3 లక్షల వరకు సంపాదిస్తున్నాడు. అర్జున్ తనతోపాటు 16 మంది రైతులకు అవగాహన కల్పిస్తూ వారికి జీవనోపాధి కల్పిస్తున్నాడు. ఆ సంస్థ పేరు 'స్వదేస్ ఫౌండేషన్'. దీని వ్యవస్థాపకులు జరీనా, రోనీ స్క్రూవాలా. ఈ సంస్థ ఆరోగ్యం, పోషకాహారం, విద్య, నీరు, పారిశుధ్యం, ఆర్థిక అభివృద్ధి అనే నాలుగు ప్రధాన కార్యక్రమాలను చేపడుతున్నది. వీటితోపాటు వేలమంది రైతులకు శిక్షణ ఇస్తుంది. ఈ శిక్షణ అంత సులువైంది కాదు. శిక్షణ ఇచ్చేందుకు 700 మందికిపైగా వలంటీర్లు ఉన్నారు. మూడు వందలకు పైగా ఉద్యోగులు ఉన్నారు. ఏదైనా సమస్య వస్తే ప్రభుత్వం, దాతలు, నిపుణులు, ఇతరులు కలిసి పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నారు. ఇవేకాకుండా పాఠశాలలు, ఉపాధ్యాయులతో కలిసి పనిచేయడం, ఈ-లెర్నింగ్‌ను ప్రవేశపెట్టడం, పిల్లలకు స్కాలర్‌షిప్‌లను అందించడం ద్వారా మెరుగైన అభ్యాస వాతావరణాన్ని కల్పించడానికి విద్యారంగంలో కూడా కృషి చేస్తున్నారు. ఆ గ్రామప్రజలను సంతోషంగా ఉంచడమే వీరి బాధ్యత అంటున్నారు జరీనా, రోనీ స్క్రూవాలా.

అతి ఎప్పటికైనా అనర్థమే

కూరగాయలు, పండ్లు ఇలా ఏవైనా ఆరోగ్యాన్నిచ్చేవే. కానీ వాటి మోతాదు మించితేనే అనారోగ్యం తలెత్తుతుంది. కొన్ని పండ్లు, ఆహారపదార్థాలను ఎక్కువగా తీసుకోకూడదు. అవేంటి? వాటిని ఎక్కువగా తింటే వచ్చే నష్టాలేంటి?

- బొప్పాయి వల్ల అనేక లాభాలున్నాయి. కానీ ఇది ఎక్కువగా తీసుకుంటే ఇందులో ఉండే బీటా కెరోటిన్ వల్ల చర్మం రంగు మారుతుంది. కళ్లు తెల్లగా మారుతాయి. చేతులు పచ్చరంగులోకి మారే అవకాశం ఉంది. కామెర్లు కూడా వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా గర్భినులు అస్సలు బొప్పాయిని తీసుకోవద్దు.
- ఉప్పు అధికంగా తింటే నాలుక రుచిని గుర్తించలేదు. దాని ఫలితంగా ఏది తిన్నా నాలుక సహించదు. ఉప్పు అధికంగా తినే వారికి శరీరంలో వాపులు వస్తుంటాయి. మడమ భాగంలో ఉబ్బుతుంది.

- ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్న తెల్లబియ్యంలో ఫైబర్ శాతం తక్కువ. కార్బోహైడ్రేట్స్ బియ్యంలో ఎక్కువగా ఉంటాయి కాబట్టి అన్నం తినడం మానేస్తే బరువు తగ్గిపోతారు. అన్నం ఎక్కువగా తింటే ఒంట్లో షుగర్ లెవెల్స్ పెరుగుతాయని వైద్యులు చెబుతున్నారు.
- వంటల్లో నూనె ఎక్కువగా వాడటం వల్ల గుండెజబ్బులు వచ్చే అవకాశం ఎక్కువ. అజీర్తి సమస్యలు కూడా వచ్చే అవకాశాలున్నాయి. నూనెను అవసరానికి మించి వంటల్లో వాడితే శరీరంలో కొవ్వు పేరుకుపోతుంది. దీనివల్ల గుండె పనితీరు మందగిస్తుంది.
- ఫాస్ట్‌ఫుడ్ ఎక్కువగా తీసుకుంటే అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉంది. ఫాస్ట్‌ఫుడ్‌లో అన్ని పదార్థాలు పరిమాణానికి మించి వాడుతారు. ఉప్పు, కారం, మసాలాలు, చైనాసాల్ట్. ఇవన్నీ అనారోగ్యాన్ని కలిగించేవే.

'భీష్మ' సింగిల్ ఫరెవర్ అంటూనే మరోవైపు పెళ్లి పనులకు శ్రీకారం చుట్టారు యువహీరో నితిన్. ఏప్రిల్ 16న ఆయన తన చిరకాల ప్రేయసి షాలినిని పెళ్లాడబోతున్న విషయం తెలిసిందే. మరోవైపు ఆయన కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'భీష్మ' ('సింగిల్ ఫరెవర్' ఉపశీర్షిక') ఈ నెల 21న ప్రేక్షకులముందుకురానుంది. వెంకీ కుడుముల దర్శకుడు. ఈ నేపథ్యంలో నితిన్ 'నమస్తే తెలంగాణ'తో ప్రత్యేకంగా సంభాషించారు. కాబోయే శ్రీమతి షాలినితో పరిచయం, ప్రేమ తాలూకు ఆసక్తికరమైన ముచ్చట్లతో పాటు 'భీష్మ' సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

మా ప్రేమకథలో సినిమా ట్విస్ట్‌లు లేవు!

'భీష్మ' .. సింగిల్ ఫరెవర్ అంటూ మీరేమో పెళ్లికి రెడీ అయిపోయారు?

• నా సినిమా క్యాప్షన్‌కు పూర్తి విరుద్ధంగా పెళ్లిచేసుకోబోతున్నా (నవ్వుతూ). 'భీష్మ' సినిమా షూటింగ్ మధ్యలో ఉన్నప్పుడే పెళ్లి గురించి ప్రస్తావన వచ్చింది. అయితే సినిమా విడుదలయ్యాక చేసుకుందామని వేచి చూశాను.

మీకు కాబోయే శ్రీమతి షాలినితో పరిచయం ఎలా ఏర్పడింది?

• కొందరు కామన్‌ఫ్రెండ్స్ ద్వారా 2012లో షాలినితో పరిచయం జరిగింది. మొదట కొన్ని నెలలు స్నేహితులుగానే ఉన్నాం. ఇద్దరి అభిరుచులు, మనస్తత్వాలు కలవడంతో పరస్పరం ప్రేమను వ్యక్తం చేసుకున్నాం.

పెళ్లి గురించి చెప్పగానే ఇంట్లో వాళ్లేమన్నారు?

• ఓ ఏడాది క్రితమే పెళ్లి గురించి అమ్మానాన్నకు చెప్పాను. ఎలాంటి సినిమా ట్విస్టులు లేకుండా వారు అంగీకరించారు. పెళ్లి ఎంతో బాధ్యతతో కూడుకొని ఉంటుంది. ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. అందుకే నేను పెళ్లిచేసుకోవడానికి కాస్త ఎక్కువ సమయం పట్టింది.

ఎనిమిదేళ్ల ప్రేమ ప్రయాణం ఎలా సాగింది?

• షాలిని నన్ను బాగా అర్థం చేసుకుంటుంది. సినిమారంగంలో ఉన్నవారు ఎప్పుడూ బిజీగా ఉంటారు. వ్యక్తిగత జీవితానికి సమయం ఎక్కువగా ఉండదు. ఇవన్నీ తెలిసి కూడా షాలిని ప్రతి అడుగులో నాకు మద్దతుగా నిలిచింది. కెరీర్ విషయంలో ఎంకరేజ్ చేసింది. ఈ ఎనిమిదేళ్లలో మా మధ్య అప్పుడప్పుడు చిన్న మనస్పర్థలు తలెత్తాయి. ఆ సందర్భాల్లో షాలిని చొరవ తీసుకొని నన్ను శాంతింపజేసేది. అందుకే ఆమె అంటే నాకు అంత అభిమానం.

పెళ్లితో సినిమాల్లోని లవర్‌బాయ్ ఇమేజ్‌కు గుడ్‌బై చెబుతున్నారన్నమాట..?

• నాకు లవర్‌బాయ్ ఇమేజ్ అస్సలు ఇష్టం ఉండదు (నవ్వుతూ). మంచి హీరో అని అందరూ అనుకుంటే చాలు. పెళ్లి ద్వారా జీవితంలోని కొత్తదశలోకి అడుగుపెట్టబోతుండటం చాలా ఆనందంగా ఉంది.

షాలినిలో మీకు బాగా నచ్చిన లక్షణాలు ఏమిటి?

• ప్రతి విషయంలో పరిణితితో ఆలోచిస్తుంది. తనకు ఏమాత్రం గర్వం ఉండదు. ఆఫీస్‌బాయ్ నుంచి బాస్‌ల వరకు అందరి పట్ల ఒకే రకమైన మర్యాదతో ప్రవర్తిస్తుంది. అన్నింటికంటే ముఖ్యంగా నన్ను బాగా అర్థం చేసుకుంటుంది.

'భీష్మ' బ్యాచిలర్ ఫరెవర్ కథేమిటి?

• దర్శకుడు వెంకీ కుడుముల 'దిల్' తరహాలో మీతో సినిమా చేయాలనుకుంటున్నా అని చెప్పాడు. అతను నా అభిమాని. యాక్షన్, ఎంటర్‌టైన్‌మెంట్, లవ్‌స్టోరీతో 'భీష్మ' స్క్రిప్ట్‌ను తీర్చిదిద్దాడు. ఓ అభిమానిగా నా నుంచి తాను కోరుకునే అంశాలన్ని జోడించి అద్భుతమైన కథను సిద్ధం చేశాడు. ప్రేమకథతో పాటు ఆర్గానిక్ ఫ్యామిలీ అనే ఇంట్రెస్టింగ్ పాయింట్‌ను ఈ సినిమాలో చర్చించబోతున్నాం.

మీ పాత్ర చిత్రణ ఎలా ఉంటుంది?

• గత సినిమాలకు పూర్తి భిన్నంగా ఉంటుంది. సరికొత్త బాడీ లాంగ్వేజ్, ఎనర్జీతో కనిపిస్తాను. ఇందులో నేను మీమ్ క్రియేటర్‌గా కనిపిస్తా. మీమ్స్‌ను అనుకరిస్తూ నేను చెప్పే సంభాషణలు ఫన్నీగా ఉంటాయి. ఎవరితోనైనా మీమ్స్ భాషే మాట్లాడుతుంటా.

దాదాపు 20ఏళ్లుగా హీరోగా కొనసాగుతున్నారు.

నితిన్, షాలిని

• నితిన్ వివాహం షాలినితో ఏప్రిల్ 16న దుబాయ్‌లో జరగనున్న విషయం తెలిసిందే. అదే నెల 21న హైదరాబాద్‌లో రిసెప్షన్ ఏర్పాటు చేయబోతున్నట్లు నితిన్ చెప్పారు. ఇదిలావుండగా శనివారం హైదరాబాద్‌లో నితిన్ ఇంట పెళ్లి పనులు మొదలయ్యాయి. కుటుంబ సభ్యుల సమక్షంలో 'పసుపు-కుంకుమ' కార్యక్రమం జరిగింది. దీనికి సంబంధించిన ఫొటోలను నితిన్ ట్విట్టర్ ద్వారా పంచుకున్నారు.

• దర్శకుడు వెంకీ కుడుముల త్రివిక్రమ్ శిష్యుడు. ఆయన తరహాలోనే 'భీష్మ' సినిమాలో చక్కటి కామెడీ పంచ్‌లుంటాయి. మూడునాలుగు సన్నివేశాల్లో త్రివిక్రమ్ స్టైల్ తప్పకుండా కనిపిస్తుంది.

• విచిత్రమేమిటంటే నేను సిక్స్‌ప్యాక్, కొత్త హెయిర్‌స్టైల్..ఇలా విభిన్నంగా ట్రై చేసిన సినిమాలు ఏవీ ఆడలేదు. 'ఇష్క్'లో ఎలాంటి స్టైల్‌ను ఫాలో కాలేదు. కూల్‌గా చేసిన ఆ సినిమా పెద్ద విజయం సాధించింది (నవ్వుతూ).

• పరిశ్రమలో నేను, వరుణ్‌తేజ్ చాలా క్లోజ్. మంచి కథ వస్తే ఇద్దరం కలిసి మల్టీస్టారర్ సినిమా చేసే ఆలోచనలో ఉన్నాం. ఒకప్పుడు నేను పెద్దగా మాట్లాడేవాణ్ణి కాదు. రిజర్వ్‌డ్‌గా ఉండేవాణ్ణి. ఇప్పుడు మాత్రం బాగానే మాట్లాడుతున్నా అని అందరూ అంటున్నారు.

ఈ ప్రయాణంలో రావాల్సినంత గుర్తింపురాలేదన్న అసంతృప్తి ఏమైనా ఉందా?

• లక్కీగా ఇండస్ట్రీలో ఇంకా ఉన్నాను (నవ్వుతూ). కెరీర్ ఆరంభంలో వచ్చిన జయం, దిల్, సై వంటి భారీ విజయాల ప్రాతిపదికన చూస్తే తప్పకుండా నేను కోరుకున్న స్థాయిలో లేననే అనుకుంటున్నా. నాకొచ్చిన ఫ్లాప్స్‌తో పోల్చుకుంటే ఇప్పుడున్న స్థానం పట్ల హ్యాపీగా ఉన్నా. ఎందుకంటే వరుస పరాజయాలు పలకరించినా సినిమా అవకాశాలపరంగా ఎప్పుడూ ఎదురుచూడాల్సిన అవసరం రాలేదు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం నెట్స్ లెవల్‌కి వెళ్లే ప్రణాళికతో చాలా హార్డ్‌వర్క్ చేస్తున్నా.

భవిష్యత్తులో మీ కెరీర్‌ను ఎలా ప్లాన్ చేసుకోబోతున్నారు?

• కెరీర్, వ్యక్తిగతపరంగా 2020 నా జీవితంలో గేమ్‌ఛేంజర్‌గా భావిస్తున్నా. ఈ ఏడాది నేను నటిస్తున్న నాలుగు సినిమాలు విడుదలకాబోతున్నాయి. ప్రతిభావంతులైన దర్శకులు, విభిన్న కథలతో సినిమాలు చేస్తున్నా. వివాహంతో కొత్త ఇన్నింగ్స్‌కు శ్రీకారం చుడుతున్నా. ఇవన్నీ ఉన్నాయి కాబట్టే ఈ ఏడాది నా కెరీర్‌లో చాలా ప్రత్యేకమని అనుకుంటున్నా.

ప్రస్తుతం ఇన్నోవేటివ్ కంటెంట్‌తో వచ్చే సినిమాలకు ఆదరణ ఎక్కువవుతున్నది. అగ్రహీరోలు కూడా ప్రయోగాలకు సిద్ధమవుతున్నారు. సినిమాల ఎంపికలో మీరు ఎలాంటి ప్రమాణాల్ని పాటించాలనుకుంటున్నారు?

• 'అ ఆ' వంటి పెద్ద హిట్ తర్వాత కూడా 'లై' అనే విభిన్న కాన్సెప్ట్‌ను ఎంచుకున్నా. అది కమర్షియల్‌గా విజయం సాధించలేదు. ప్రేక్షకులకు ఏ సినిమాలు నచ్చుతాయో అనే విషయంలో మాకు ఎప్పుడూ ఓ కన్ఫ్యూజన్ ఉంటుంది. ఒక్కోసారి ప్రయోగాలు ఫలించవు. అప్పుడు కమర్షియల్ సినిమాలు చేస్తేనే బాగుండేది కదా అనిపిస్తుంది. కాబట్టి రెండు జోనర్స్‌ని బ్యాలెన్స్ చేస్తూ సినిమాల్ని ఎంచుకుంటున్నా. భవిష్యత్తులో కూడా ఇదే పంథాను కొనసాగిస్తా.

వ్యక్తిగతంగా 'భీష్మ' మీకు ఎలాంటి సంతృప్తినిచ్చింది?

• వందకు తొంభైఐదు శాతం సంతృప్తినిచ్చింది. సినిమా అవుట్‌పుట్ చూసి హ్యాపీగా ఫీలయ్యా. 'అ ఆ' తర్వాత నా కెరీర్‌లో తిరిగి ఆ రేంజ్ సినిమా అవుతుందని అనుకుంటున్నా.

'రంగ్‌దే' సినిమా ఎలా ఉండబోతుంది?

• 'ఇష్క్' తరహాలో చక్కటి రొమాంటిక్ ఎంటర్‌టైనర్ అది. 'రంగ్‌దే'లో నేను 24ఏళ్ల యువకుడి పాత్రలో కనిపించబోతున్నా. కథ విన్నప్పుడు నా వయసు కంటే చిన్న పాత్ర చేయడం ఎలా ఉంటుందో అని ఆలోచించా. అయితే దర్శకుడు వెంకీ అట్లూరి ప్రత్యేకంగా నా క్యారెక్టర్‌ను డిజైన్ చేశాడు. ఆ సినిమా కోసం బరువు తగ్గి కాలేజీ విద్యార్థిగా యంగ్‌లుక్‌తో కనిపించబోతున్నా. ఇక చంద్రశేఖర్ ఏలేటి దర్శకత్వంలో చేయబోతున్నా సినిమా 80 శాతం జైలు నేపథ్యంలో నడుస్తుంది. కమర్షియల్ మీటర్‌లో ఉండే ప్రయోగాత్మక చిత్రమది.

ఏమైపోతానే.. మనసిక ఆగేలా లేదే..

విశ్వంత్, నిత్యాశెట్టి

విశ్వంత్, సంజయ్‌రావు, నిత్యాశెట్టి నాయకానాయికలుగా నటిస్తున్న చిత్రం 'ఓ పిట్టకథ'. చెందుముద్దు దర్శకుడు. భవ్య క్రియేషన్స్ పతాకంపై వి.ఆనందప్రసాద్ నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తయింది. మార్చి 6న ప్రేక్షకులముందుకురానుంది. ఈ చిత్రంలోని 'ఏమైపోతానే..మనసిక ఆగేలా లేదే' అనే పాటను వాలైంటైన్స్ డే రోజున పూజాహెగ్డే చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ పాట గురించి నిర్మాత చెబుతూ 'అమలాపురం, కాకినాడ పరిసర ప్రాంతాల్లో ఈ గీతాన్ని తెరకెక్కించాం. సన్నివేశం మూడ్‌కు తగినట్లుగా లొకేషన్‌లో విజువల్స్ తీశాం. ఆ తర్వాత హైదరాబాద్‌లో ట్యూన్‌కు రూపకల్పన చేశాం. ఇంతకుముందు దర్శకుడు వంశీ 'లేడీస్ టైలర్' సినిమాలోని ఓ పాట కోసం ఇలాంటి ప్రయోగం చేశారు. ఆ తరహాలోనే మేము చేసిన ప్రయోగం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచుతుంది' అన్నారు. గ్రామీణ నేపథ్యంలో జరిగే కథ ఇదని, ప్రతి సన్నివేశం నవ్వుల్ని పంచుతుందని దర్శకుడు తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: సునీల్‌కుమార్, సంగీతం: ప్రవీణ్ లక్కరాజు, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: అన్నే రవి, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: చెందుముద్దు.

'పునాదిరాళ్లు' దర్శకుడి మృతి

రాజ్‌కుమార్

ప్రముఖ కథానాయకుడు చిరంజీవి తొలిచిత్రం 'పునాదిరాళ్లు'కు దర్శకత్వం వహించిన గూడపాటి రాజ్‌కుమార్ (75) శనివారం హైదరాబాద్‌లో కన్నుమూశారు. ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. రాజ్‌కుమార్ స్వస్థలం కృష్ణా జిల్లా ఉయ్యూరు. కాలేజీ రోజుల్లోనే ఆయన నాటకాలు వేసేవారు. విజయవాడలో డిగ్రీ పూర్తిచేసుకొని 1966లో హైదరాబాద్‌కు వచ్చారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయుడిగా నారాయణగూడలో రెండేళ్లపాటు పనిచేశారు. అప్పుడే సినిమాలపై ఇష్టం పెరిగింది. తొలి నుంచి అభ్యుదయ భావాలు కలిగిన ఆయన సమాజ హితాన్ని కాంక్షిస్తూ సినిమాలు తీయాలనుకునేవారు. అలా పాతబస్తీలోని జహనుమాలోని సదరన్ మూవీస్ స్టూడియోలోకి అడుగుపెట్టారు. అక్కడ అనసూయ, రహస్యం సినిమాలకు సహ దర్శకుడిగా పనిచేశారు. ఆ అనుభవంతో 'పునాదిరాళ్లు' చిత్రాన్ని తీశారు. ఈ సమాజం మాకొద్దు, మన ఊరిగాంధీ, ఇంకా తెలవారదేమి, తాండవకృష్ణ తరంగం, మా సిరిమల్లి వంటి చిత్రాలకు ఆయన దర్శకత్వం వహించారు. 'పునాదిరాళ్లు' దర్శకుడిగా రాజ్‌కుమార్‌కు మొదటి చిత్రం. ఈ సినిమా ఐదు నంది అవార్డులను దక్కించుకొని సంచలనం సృష్టించింది. తొలి సినిమాకే ఐదు నంది పురస్కారాలను సాధించి రాజ్‌కుమార్ ప్రత్యేక గుర్తింపును పొందారు. రాజ్‌కుమార్ మృతిపట్ల పలువురు సినీ ప్రముఖులు సంతాపం ప్రకటించారు.

గుండెగిల్లి ప్రాణం తీయొద్దే..

దుల్కర్ సల్మాన్, రీతూవర్మ

దుల్కర్ సల్మాన్, రీతూవర్మ జంటగా నటించిన తమిళ రొమాంటిక్ థ్రిల్లర్ 'కణ్ణుమ్ కణ్ణుమ్ కుళ్లయడిత్తా' చిత్రం తెలుగులో 'కనులు కనులను దోచాయంటే' పేరుతో ప్రేక్షకులముందుకొస్తోంది. దేసింగ్ పెరియసామి దర్శకుడు. కె.ఎఫ్.సి ఎంటర్‌టైన్‌మెంట్స్ తెలుగు హక్కులను దక్కించుకుంది. ఈ నెల 28న విడుదలకానుంది. ఈ సినిమాలోని 'గుండెగిల్లి ప్రాణం తీయొద్దే' గీతాన్ని శనివారం విడుదల చేశారు. మసాలా కాఫీ సంగీతం అందించిన ఈ బాణీకి సామ్రాట్ నాయుడు, పూర్ణాచారి సాహిత్యం అందించారు. 'రెండు జంటల ప్రేమకథ ఇది. విలాసవంతమైన జీవితానికి అలవాటుపడిన వాళ్లు ఏం చేశారు? ఎలాంటి సమస్యల్లో చిక్కుకున్నారు? అన్నదే చిత్ర కథ. ఉత్కంఠతతో ఆకట్టుకుంటుంది' అని దర్శకుడు తెలిపారు.

అంతా అమ్మదీవెన

జీవిత, ఆమని

సీనియర్ కథానాయిక ఆమని ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'అమ్మదీవెన'. శివ ఏటూరి దర్శకత్వంలో ఎత్తరి మారయ్య, ఎత్తరి చిన మారయ్య, ఎత్తరి గురవయ్యలు నిర్మించిన ఈ చిత్ర ట్రైలర్‌ను సీనియర్ నటి జీవిత రాజశేఖర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జీవిత మాట్లాడుతూ 'పెళ్లి తర్వాత ఆమని మళ్లీ సినిమాల్లో బిజీ అవడం ఆనందంగా ఉంది. తెలుగు సినీ పరిశ్రమలో స్త్రీ ప్రధాన పాత్రల సినిమాలు పెరగాల్సిన అవసరం వుంది. స్త్రీ శక్తిని ఎవ్వరూ ఆపలేరు. 'అమ్మ దీవెన' విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని తెలిపారు. బాధ్యత లేని భర్తతో ఓ భార్య ఐదుగురు పిల్లల్ని అన్నీ తానై ఎలా ప్రయోజకుల్ని చేసింది అనేది ఈ చిత్ర కథాంశమని నిర్మాతలు తెలిపారు.

వసంతకాలంలో..

నయనతార

నయనతార కథానాయికగా నటించిన ఓ తమిళ చిత్రం 'వసంతకాలం' పేరుతో తెలుగులో అనువాదమవుతున్నది. చక్రి తోలేటి దర్శకుడు. దామెర వి.ఎస్.ఎస్.శ్రీనివాస్ నిర్మాత. ఈ నెల 21న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. నిర్మాత చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'కథానాయిక ప్రధాన చిత్రమిది. ఇందులో నయనతార మూగ, చెవిటి యువతి పాత్రలో కనిపిస్తుంది. ఓ ఇంటిలో తనపై జరిగిన హత్యాయత్నం నుంచి ఆమె ఎలా తెలివిగా తప్పించుకుందన్నదే చిత్ర ఇతివృత్తం. హారర్ మర్డర్ థ్రిల్లర్‌గా ఆకట్టుకుంటుంది' అన్నారు. ఈ చిత్రంలో భూమిక, ప్రతాప్‌పోతన్ ముఖ్యపాత్రల్ని పోషించారు. యువన్‌శంకర్ రాజా సంగీతాన్నందించారు.

ప్రేమికుల రోజున..

నిఖిల్, సిమ్రాన్, కీర్తన్

పదిహేను, పద్దెనిమిది, ఇరవై నాలుగు వయసులలో ప్రేమ దాని పర్యవసానాల కథాంశంతో రూపొందుతున్న చిత్రం '15-18-24'. మాడుపూరి కిరణ్ కుమార్ దర్శకత్వంలో స్రవంతి ప్రసాద్, కిరణ్‌కుమార్ నిర్మిస్తున్న ఈ చిత్ర ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్‌ను ప్రముఖ నాయిక మెహరీన్ ప్రేమికుల రోజు సందర్భంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ 'ప్రేమికుల రోజున మా ప్రేమ కథ మోషన్ పోస్టర్‌ను విడుదల చేయడం ఆనందంగా వుంది. ఇటీవల ఫైట్‌మాస్టర్ విజయ్ నేతృత్వంలో ఆర్ఎఫ్‌సీలో షూట్ చేసిన పోరాట సన్నివేశాలు, యాక్సిడెంట్ సన్నివేశాలు చిత్రానికి హైలైట్‌గా ఉంటాయి' అని తెలిపారు. నిఖిల్ దేవాదుల, కీర్తన్, ఉపేందర్, సాహితి, సిమ్రాన్ సానియా, పారుల్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సహ నిర్మాతలు: బీవీ శ్రీనివాస్, బొద్దుల సుజాత శ్రీనివాస్.

నమస్తే తెలంగాణ
చింతన
[కరీంనగర్]
ఆదివారం 16 ఫిబ్రవరి 2020

పర్వదినాలు

విజయ ఏకాదశి

- జానకి జయంతి లేదా సీతా అష్టమి, శ్రీ కాళహస్తిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం(నేడు)
- విజయ ఏకాదశి (19వ తేది)
- పక్ష ప్రదోషమి వ్రతం (20వ తేది)
- మహాశివరాత్రి, పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం, శ్రీనివాస మంగాపురం కళ్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల ముగింపు (21వ తేది)

ధర్మమార్గం

వెలసిన సమ్మక్క ఆనకట్ట

మన రాష్ట్రంలోని పలు బ్యారేజీలు (ఆనకట్టలు), రిజర్వాయర్లకు దేవతల పేర్లతో భారతీయ ధార్మికతను చాటిచెబుతున్న తెలంగాణ ప్రభుత్వం తాజాగా మరొక డ్యాముకు ప్రపంచ ప్రసిద్ధ వనదేవత సమ్మక్క పేరు పెట్టింది. గోదావరి నదిపై నిర్మితమవుతున్న తుపాకుల గూడెం బరాజ్ (బ్యారేజీ)కు ఆమె పేరు పెడుతున్నట్టు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఇటీవల ప్రకటించారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మక మహాజాతర (కుంభమేళా స్థాయిలో)గా పేరొందిన మేడారంలోని పవిత్ర గద్దెపైకి ప్రతి రెండేండ్లకు ఒకసారి అడవిలోని నిర్దిష్ట ప్రదేశం నుంచి వచ్చి కొలువుదీరి భక్తుల కోర్కెలను ఈడేర్చే ప్రధాన వనదేవతనే సమ్మక్క. ఈ నిర్ణయం మన ప్రభుత్వ ధర్మబద్ధమైన పాలనను మరోసారి చాటి చెప్పింది. కాగా, ఖమ్మం జిల్లాలో ఇదే నదిపై కొత్తగా నిర్మించతలపెట్టిన దుమ్ముగూడెం బరాజ్‌కు 'సీతమ్మ సాగరం' అని పేరు పెట్టాలని కోరుతూ తెలంగాణ నీటిపారుదల శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించినట్లు తెలుస్తున్నది.

అర్థం పరమార్థం

శివరాత్రి సమం నాస్తి వ్రతా నా ముత్తమం వ్రతమ్
అజ్ఞానాత్ జ్ఞానతోవా పి కృత్వామోక్ష మవాప్నుయాత్ ॥

- శివరాత్రి వ్రత శ్లోకం



'శివరాత్రి వ్రతం' గొప్పతనాన్ని వెల్లడించే శ్లోకమిది. ఉత్తమ వ్రతాలన్నింటిలోకీ అత్యుత్తమమైందీ ఇదే. తెలిసి చేసినా, తెలియక చేసినా, జ్ఞానంతో అయినా, అజ్ఞానంతో అయినా దీనిని ఆచరించిన వారికి మోక్షప్రాప్తి తథ్యమని పురాణాలు చెబుతున్నాయి. అటు భక్తిని, ఇటు ముక్తిని ప్రసాదించే వ్రతం ఇదొక్కటే.

తత్వదర్శనం

పరమోన్నత పారవశ్యం!

మహాగురుదేవులు రామకృష్ణ పరమహంస 184వ జయంతి (18వ తేది) సందర్భంగా వారి గొప్పతనాన్ని తెలిపే చిన్న ప్రస్తావన.

అనేకమందికి స్వామి వివేకానంద గురించి తెలిసినంతగా ఆయన గురుదేవులు రామకృష్ణ పరమహంస దివ్యతత్వం తెలియదు. శిష్యుడే అంత గొప్పవారైతే, తనను సృష్టించిన ఆ గురువు ఇంకెంత మహనీయులై ఉంటారు! రామకృష్ణులకు ధ్యానసాధనను నేర్పించిన తోతాపురి స్వామి మరెంత మహోన్నతులో కదా!! ఏమైనా ఈ ముగ్గురూ 'ఒకరిని మించిన వారొకరు'. మనిషిలోని సహజశక్తులను ప్రపంచానికి చాటిచెప్పిన అద్భుత యోగిపుంగవులు రామకృష్ణులు. వీరి స్పర్శామాత్రంతోనే 'దివ్యశక్తి ప్రసరణ' జరిగేదన్న సంగతి సామాన్యులకైతే నమ్మశక్యం కాదు.


దక్షిణేశ్వర్

స్వయంగా వివేకానంద స్వామికి తనలోని దైవిక సంబంధమైన 'అంత:శక్తి'ని గురుదేవులు రామకృష్ణులు అనుభవంలోకి తెచ్చిన సంగతి మనకు తెలిసిందే. 'మీరు దేవుణ్ణి చూశారా?' అని స్వామి వివేకానంద అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఏకంగా దైవశక్తినే వారి అనుభవంలోకి తెచ్చారాయన. అయితే, సరిగ్గా ఇదే విధమైన 'శక్తి ప్రసరణ' అదృష్టానుభవం ఆయన మరొక శిష్యులైన స్వామి సుబోధానంద వారికీ కలిగించినట్లు తెలుస్తున్నది. (ఈ విషయాన్ని స్వామి చేతనానంద గ్రంథం How to live with god in the company of Sri Ramakrishna లో నమోదు చేశారు. దీని తెలుగు సేత: స్వామి జ్ఞానదానంద).

రామకృష్ణులు వంటి మహానుభావులకు మాత్రమే సాధ్యమయ్యే 'నిర్వికల్ప సమాధి' స్థితి వారి గురువు తోతాపురి స్వామినే ఆశ్చర్యపరిచింది. మూడురోజులపాటు సమాధిలోనే ఎలా ఉన్న మనిషి అలా కదలక మెదలక వుండిపోయారాయన. తోతాపురి వారు నమ్మలేక నిశ్చేష్టులయ్యారు. స్వామి సుబోధానంద తమ పరిచారకుడితో వెల్లడించినట్లుగా చెబుతున్న ఆనాటి దక్షిణేశ్వర్‌లోని నిజజీవిత ఘటనను మాటలుగా చదువండి.


తోతాపురి స్వామి


స్వామి సుబోధానంద

''ఆ రోజు గురుదేవులతో కలిసి నేను శివాలయం మెట్లపై కూర్చున్నాను. అప్పుడు ఆయన నాకు ఆధ్యాత్మిక ఉపదేశాలు చేస్తూ, తన చేత్తో నా తలను, శరీరాన్నీ తడిమారు. కాసేపట్లోనే ఏదో (కుండలినీ శక్తి) నా తలలోకి ఎగిసినన్ను ముంచెత్తి వేసింది. నేను దాదాపుగా స్పృహ కోల్పోయాను. కాసేపయ్యాక, గురుదేవులు తన చేతితో నా తలను తడిమారు. అప్పుడు మామూలు స్థితికి వచ్చాను.''

రామకృష్ణులు ఎంతటి దైవసమానులో చెప్పడానికి ఇలాంటి సన్నివేశాలు ఎన్నో. కాళికాదేవి విగ్రహంతో ఆయన ప్రత్యక్షంగా సంభాషించే వారన్నది కట్టుకథ ఎంత మాత్రం కాదు. ఒకరోజు ఓ భక్తుడు కొత్త కాలి అందెలు బహుకరిస్తే గురుదేవులు వాటిని అమ్మవారి కాళ్లకు సమర్పించారు. తర్వాత ఓ రోజు నిజంగానే అమ్మవారు వాటిని ధరించి ఆలయశిఖరంపైన వారికి దర్శనమిచ్చింది! ఆమె నడుస్తూ ప్రాంగణం వైపు అడుగులు వేయడం చూసిన రామకృష్ణులు ''ఇంకా ముందుకు పోవద్దు. నువ్వు పడిపోతావమ్మా'' అని గట్టిగా కేకలు వేయడాన్ని చూసిన వారెందరో.

సావధాన శర్మ

పండుగ ప్రత్యేకం

మహాశివ ధ్యానరాత్రి!

'మహాశివరాత్రి' నాటి లింగోద్భవ కాలాన్ని మోక్షదాయకమైన 'అమృత ఘడియలు'గా భారతీయ ఆధ్యాత్మిక వేత్తలు అభివర్ణిస్తుంటే, పద్మవిభూషణ్ గ్రహీత, ఆధునిక యోగి, 'ఈశా ఫౌండేషన్' వ్యవస్థాపకులు జగ్గీ వాసుదేవ్ ఇందులోని శాస్త్రీయాంశాన్ని కూడా వెల్లడించారు. ఆనాటి రాత్రివేళ గ్రహస్థానాలు (planetary positions) మానవులలోని అంతర్గత (సహజ) శక్తులను ఊర్ధ్వాభిముఖంగా ఎదిగేందుకు బాగా దోహదపడతాయని అంటున్నారు. 'ఏడాదికి ఒకసారి మాత్రమే లభించే ఈ అరుదైన అద్భుత అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలి. ఆ వేళ చేసే ధ్యానయోగం ఆధ్యాత్మిక పరంగానేకాక భౌతికంగానూ అత్యంత ప్రయోజనకరం' అని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ధ్యానసాధన విశేషాలను క్లుప్తంగా తెలుసుకొందాం.



నిర్మలమైన, నిశ్చలమైన మనసుతో చేసే 'ధ్యానం' (meditation) మనిషిలోని అంత:చేతన (consciousness)ను తట్టి లేపుతుందన్న సత్యాన్ని భారతీయ ఋషులు ఏనాడో ఆవిష్కరించారు. కానీ, ఇవాళ్టికీ ఇంకా గత కొంతకాలంగా అసలు 'ధ్యాన'మంటేనే అదేదో 'మతసంబంధమైన వ్యవహారం'గా పలువురు భావిస్తున్నారు. దీనికి కారణాలు ఏమైనా, 'పరిస్థితిని ఇలాగే కొనసాగిద్దామా? లేక ఆరోగ్యకరమైన మార్పును సాధిద్దామా?' అన్నది ఎవరికి వారు నిర్ణయించుకోవాలి. ఎందుకంటే, ధ్యానం వ్యక్తిగతమైంది. దాని ఫలితమూ మతాలకు అతీతమైంది కనుక. అది ఏకాంతంలో అయినా, సామూహికంలో అయినా ఫలితం సాధకుని నిష్ఠపైనే పూర్తిగా ఆధారపడి ఉంటుంది. ఏకాంతంలో లభించే ప్రశాంతత, నిశ్శబ్ద వాతావరణం సామూహికంలోనూ లభించినప్పుడు అదనంగా మరొక ప్రయోజనమూ కలుగుతుంది. అదేమిటంటే, గుళ్లలో ఎలాగైతే అత్యధిక దైవసంబంధ ప్రకంపనలు (Vibrations) ఉంటాయో అలాగే, 'సామూహిక ధ్యానం'లోనూ సంభవిస్తాయని ఆధ్యాత్మిక అనుభవజ్ఞులు అంటారు.

అసాధారణ మానవీయ ఆత్మశక్తిని అతీత స్థాయిలో నిద్ర లేపే అవకాశం ధ్యాన సాధనతో పుష్కలంగా ఉంటుందని భారతీయ ప్రామాణిక ఆధ్యాత్మిక గ్రంథాలు వెల్లడిస్తున్నాయి. కాకపోతే, దాని ఆచరణ, అందులోని నిష్ఠ ఇక్కడ ఎంతో ముఖ్యం. ఏది ధ్యానం? దానిని ఎలా ఆచరించాలి? మన అంతర్గత శక్తిని మేల్కొల్పగల స్థాయిలో యోగస్థితి ఎలా సాధ్యం? ప్రపంచంలో మరే జాతివారికీ లేనంత సుసంపన్నమైన ఆధ్యాత్మిక, ధార్మిక చరిత్రను పుణికిపుచ్చుకొన్న భారతీయ ఋషులు అవలంభించిన తప:సిద్ధిలోని సమాధి దశ నిజంగా సాధ్యమేనా? కుండలినీ శక్తిని జాగృత పరచడం ఎలాంటి వారివల్ల అవుతుంది? ఇవీ ఇప్పుడు ప్రతి ఒక్కరూ తెలుసుకోదగ్గవి.

ప్రతీ సంవత్సరం 'మాఘమాసం కృష్ణపక్ష చతుర్దశి' నాడు మహాశివరాత్రి. ఆనాటిదే 'లింగోద్భవ కాలం'. 'శివ-శక్తి' (పురుషుడు-ప్రకృతి) కలయిక (పార్వతీ పరమేశ్వర కళ్యాణం)ను సూచించే దివ్యసమయం ఇదేనని వేదపండితులు అంటారు. శివుని జన్మనక్షత్రం ఆరుద్ర. రుద్రుడు ఆ రోజు లింగాకారంలో ఆవిర్భవించాడని 'శివపురాణం' చెప్పింది. 'శివ లింగోద్భవ' ఘడియల గొప్పతనాన్ని గురించి 'శృతి-స్మృతులూ' వెల్లడించాయి. 'ఆ రోజు భూమి ఉత్తరధ్రువంలోని గ్రహస్థానాలు ఎంతో ప్రబలంగా ఉంటాయి. అది మానవాళి ధ్యానసాధనకు మంచి ఉత్ప్రేరకంగా అని పనిచేస్తాయని' వారు పేర్కొంటారు. ఆ రోజు చేసే శివార్చన (తెలిసి చేసినా, తెలియక చేసినా)లు అమోఘమైన పుణ్యఫలాన్నిస్తాయని వారంటారు. ఒక్క 'శివరాత్రి వ్రతం' (పొద్దంతా ఉపవాసం వుండి రాత్రి జాగరణ చేయాలి. బిల్వపత్రయుక్త రుద్రాభిషేకం, 'నమ:శ్శివాయ' పంచాక్షరి మంత్రోపాసన, భక్తిపూర్వక ఆరాధనలు, పారాయణాలు శక్తిమేర కేవలం ఆరోగ్యవంతులు మాత్రమే ఆచరించాలి) పాటించడం వల్ల వెయ్యేండ్లు కాశీక్షేత్ర నివాసపుణ్యం, లక్షసార్లు శ్రీకృష్ణ జన్మాష్టమి వ్రతాన్ని ఆచరించిన ఫలం సిద్ధిస్తుందని వారు చెబుతున్నారు. ఇవన్నీ దైవిక, వైదిక కోణంలోని మహాశివరాత్రి వేళా విశేషాలు.

ఆత్మోద్దీపన (ఆత్మసాక్షాత్కారం) తద్వారా సత్యాన్వేషణల కోసం కర్మ, జ్ఞాన, కర్మసన్యాస, ఆత్మసంయమ, విభూతి, భక్తి తదితర మొత్తం 18 యోగాలను 'భగవద్గీత' ప్రబోధించింది. ఇందులోని 'ఆత్మసంయమ' యోగాన్నే 'ధ్యానయోగం'గానూ చెప్తారు. అలా యావత్ ప్రపంచానికే మార్గదర్శకమైన జీవన, ఆధ్యాత్మిక తత్వాన్ని అందించిన ఈ ప్రామాణిక గ్రంథం ద్వారా అత్యంత శాస్త్రీయంగా మానవాళికి 'ధ్యానమార్గం' ఆవిర్భవించింది. బుద్ధిజీవులైన మానవులకు బాగా అందివచ్చిన ధ్యానం ఎంత సరళమో అంత సంక్లిష్టం. వయోవర్గ భేదాలకు అతీతం. సర్వమతాలూ దీనిని ఆమోదించాయి. 'ధ్యానం' ఇవాళ అనేకమందికి ఎంతగానో చేరువైంది. ఇంకా ప్రతి ఒక్కరికీ ఇది నిత్యజీవితంలో భాగం కావలసి ఉంది. కర్మ, జ్ఞానాది ఇంద్రియాలు, మానసిక దౌర్బల్యాలు, దుర్గుణాలు, కామక్రోధమోహ మదమాత్సర్యాలు, శారీరక దుష్కర్మలు అన్నీ కలిగించే ఒత్తిళ్ల లోంచి మనుషుల్ని బయటపడేసే అద్భుత 'శాంతికమలం'గా ధ్యానం ప్రపంచ వ్యాప్తంగా భాసిల్లుతున్నది. అంతర్జాతీయ స్థాయిలో పలు రకాల రుగ్మతలను రూపుమాపే దివ్యౌషధంగానూ ధ్యానసాధన పనిచేస్తున్నట్టు ఇటీవలి పలు పరిశోధనలూ నిరూపిస్తున్నాయి.

ధ్యానాన్ని సర్వవ్యాప్తం చేయడంలో భారతీయ యోగులు, ఆధ్యాత్మికవేత్తలు, వేదవిజ్ఞానులు, కవులు, రచయితలు, పండితులు నిర్వర్తిస్తున్న పాత్ర ఎంతో కీలకం. మనలోని సహజశక్తుల ప్రేరణకు ధ్యానమే శరణ్యమని, మనిషి సకల సమస్యలకూ పరిష్కారాలు ఇందులోనే ఉంటాయని వేల సంవత్సరాలుగా భారతీయ చరిత్ర అనేక సందర్భాలలో నిరూపిస్తూనే ఉంది. ఒకప్పటి ఋషులనుంచి నేటి ఆధ్యాత్మికవేత్తల వరకు ఎందరో పలు ధ్యాన విధానాలను అవలంభిస్తున్నారు. నమ్మశక్యం కాని కుండలినీ, అతీతశక్తుల విద్యలనుంచి మనసుకు కాసింత ప్రశాంతతను, ఉపశమనాన్ని ఇచ్చే 'ప్రాణాయామం' తదితర ఆసనాల క్రియలు అన్నీ ధ్యానంలో భాగమే. వ్యక్తిత్వాన్ని పరిపక్వం చేసే మనోవికాస ప్రక్రియలెన్నో ఇందులో ఇమిడి వున్నాయి. దేశవ్యాప్తంగా ప్రసిద్ధులైన యోగులెందరో ఇప్పటికీ నిష్కళంకమైన, నిరాడంబరమైన ధ్యానపద్ధతులను కోట్లాదిమంది ప్రజలకు అందిస్తూనే ఉన్నారు. అలాంటి అగ్రగణ్యుల్లో ఒకరే సద్గురు జగ్గీ వాసుదేవ్. వారు స్థాపించిన 'ఈశా ఫౌండేషన్' ఇవాళ ఎందరికో అందిస్తున్న ఆధ్యాత్మిక జ్ఞానం వెలకట్టలేనిది.

ధ్యానం కేవలం 'దైవ సంబంధం' మాత్రమే కాదు. దేవుణ్ణి నమ్మనివారు కూడా చక్కగా తమ శరీర అంతర్గత శక్తుల్ని ప్రేరేపింపజేసుకోవడానికి వీలు కలిగించే మానసిక సాధనం. 'ధ్యానం' పరమార్థాన్ని అర్థం చేసుకొంటే, దానిపట్ల కొందరికిగల అపోహలన్నీ తొలగిపోతాయి. ఇంతకూ, ధ్యానం ఎలా చేయాలి? మనసును స్థిరంగా, ఆలోచనల రహితంగా కేంద్రీకరింపజేయడమే 'ధ్యానం'. పరధ్యాస పెద్ద అవాంతరం. చిత్తాన్ని చెదరనిస్తే 'ఆలోచనలు' సుడిగుండాల్లా చుట్టుకొంటాయి. కనుబొమల నడుమ దృష్టిని నిలిపి ఓం కారం, మరేదైనా బిందువు లేదా ఏదో దేవతారూపం, విగ్రహ రూపాన్ని తలచుకొంటూ 'స్థిరం'గా ఉండిపోతే సరి. మొత్తంగా ఇదొక అంత:దృష్టి. 'స్వీయ అన్వేషణ'.

'ధ్యానయోగ' ఇవాళ అంతర్జాతీయంగా కులమతాలకు అతీతంగా విస్తరిస్తున్నది. ఆధ్యాత్మిక పరంగా దీని సాధన అత్యంత కష్టసాధ్యం. అందరికీ తేలిగ్గా సాధ్యమయ్యేదీ కాదు. మనిషిలోని వెన్నెముక పొడవునా ఏడు చక్రాల (మూలాధార, స్వాధిష్ఠన, మణిపూర, అనాహత, విషుద్ధి, ఆజ్ఞా, సహస్రార) ద్వారా సర్పాకారంలో చుట్టుచుట్టుకొని ఉండే 'కుండలినీ శక్తి'ని జాగ్రత పరచడం కఠోర సాధనగానే చెప్తారు. మూలాధారం లోంచి దానిని జాగృత పరిచి, ఊర్ధ్వముఖంగా శరీరంపైకి ఒక్కో దశను దాటిస్తూ, శిరస్సు వరకూ చేర్చగలగడం మనిషి అత్యుత్తమ జీవన లక్షణాలపై ఆధారపడి ఉంటుందనీ అంటారు. ఈ పద్ధతిలో 'ఆత్మసాక్షాత్కారం' మాటల్లో చెప్పినంత సులువు కాదని ఆధ్యాత్మికవేత్తలు అంటారు. ఏమైనా, ధ్యాన సాధనతో మన వ్యక్తిత్వ సుగుణాలు ఇనుమడించే అవకాశమూ ఉంటుందని అనుభవజ్ఞులు అంటారు. భౌతిక శ్రమను తగ్గించి, శరీరానికి కావలసిన కొత్త శక్తిని తిరిగి పొందేలా (రీచార్జి) చేస్తుంది. 'ధ్యానం' అంటే ఏదో కాసేపు మౌనంగా కళ్లు మూసుకొని టైంపాస్ చేయడం కాదని, మనలోని దుర్గుణాలకు మూలమైన దుష్ట ఆలోచనలకు స్వస్తి చెప్పడమేనని వారంటారు.

దోర్బల బాలశేఖరశర్మ

మహాశివరాత్రి *(12 గంటల వేళ)* అన్ని రోజుల మాదిరి కాదని, విశ్వాత్మ (universal consciousness) *సంబంధమైన అంతర్గత (సహజ) శక్తులు అప్పుడు ధ్యానయోగ సాధన చేసేవారిలో జాగృతమయ్యే అవకాశాలు చాలా ఉంటాయని భారతీయ యోగి పుంగవులు జగ్గీ వాసుదేవ్ తెలిపారు. ఏడాదికొకమారు మాత్రమే వచ్చే ఈ అవకాశాన్ని కులమతాలకు అతీతంగా అందరూ వినియోగించుకోవలసిందిగా ఆయన కోరారు. తమిళనాడులోని కోయంబత్తూరుకు దగ్గర్లోని వెల్లియాంగిరి పర్వత సానువుల్లో వెలసిన 'ఈశాయోగా కేంద్రం' ధ్యానసాధనకు అత్యంత అనుకూలం. అక్కడ లింగోద్భవ వేళ అపకేంద్ర శక్తి* (centrifugal force) *దాదాపు నిట్టనిలువుగా ప్రసరిస్తుందని, భూమి వంపు, భ్రమణ* అక్షం (spin axis) *లోని కచ్చితత్వంతో భారత భూభాగం 11 డిగ్రీల అక్షాంశం వద్ద నెలకొని ఉండడమే దీనికి అసలు కారణమని ఆయనన్నారు. ఈ పరిస్థితులకు తోడు అక్కడి అత్యంత ఉల్లాసభరితమైన, ఆదర్శవంతమైన వాతావరణమూ సాధకులను ఆధ్యాత్మికపరంగా గొప్ప అనుభూతికి లోను చేస్తుందని సద్గురు జగ్గీ వాసుదేవ్ వివరించారు. కనుక, అంతర్గత శక్తిని మేల్కొల్పుకోవలసిందిగా వారు పిలుపునిచ్చారు. అయితే, కోయంబత్తూరు వరకు రాలేని వాళ్లు ఎంతమాత్రం నిరాశపడనవసరం లేదు. అక్కడి ధ్యానసాధన తీరును మహాశివరాత్రి నాడు ఆన్‌లైన్‌లో కానీ లేదా పలు టీవీలలో లైవ్ ప్రసారాల ద్వారా తెలుసుకొనే అవకాశం ఉంటుందని ఈశాఫౌండేషన్ ప్రకటించింది.*

ఎందరో యోగులు, ఎన్నో అనుభవాలు!

'ధ్యానం' అనగానే ప్రపంచవ్యాప్తంగా ప్రతీ ఒక్కరికి గుర్తుకువచ్చేది భారతదేశమే. ఎందుకంటే, ప్రపంచంలోనే ఇంత సుసంపన్నమైన ఆధ్యాత్మిక వారసత్వాన్ని, సమస్త మానవాళికి ఆదర్శప్రాయమైన అద్వైత సిద్ధాంతంతో ప్రామాణిక పౌరాణిక సాహిత్యాన్ని ప్రోది చేసుకోగలిగింది మనమే కాబట్టి. దేశవ్యాప్తంగా ధ్యానసాధనలో పండిపోయిన యోగులు ఎందరో. వారినుండి తెలుసుకోవాల్సిన అనుభవాలు ఎన్నో. ప్రఖ్యాత భారతీయ యోగి స్వామి వివేకానందకు ధ్యానసాధనలో ఒక జ్యోతి కనిపించేది. 'అది కనుబొమల మధ్య రంగులు మారుతూ పెద్దదవుతూ గుండ్రని బంతిలా అయ్యేదని, చివరికది పేలిపోయి తన దేహమంతా (పాదాల నుంచి శిరస్సు వరకు) తెల్లని ద్రవీభూత కాంతితో కప్పి వేసేదని' వారే ఒకానొక సందర్భంలో వెల్లడించారు. వివేకానంద స్వామికి విద్యార్థి దశలో ధ్యానంలో ఉండగా, ఏకంగా 'గౌతమబుద్ధుని దర్శనమైనట్లు' కూడా చెప్పారు. వీరి గురువు రామకృష్ణ పరమహంస రోజుల తరబడి ధ్యానసమాధిలోకి వెళ్లిపోయేవారు. పూర్వకాలపు ఋషులైతే నెలలు, సంవత్సరాల తరబడి, తిండీ తిప్పలు లేకుండా తపస్సులు చేసి దేహాన్ని హింసించుకొన్న సందర్భాలూ ఉన్నట్టు పౌరాణిక సాహిత్యంలో చదివాం. వారి చుట్టూ పుట్టలు పెరగడం, వారి తపోనిష్ఠను చెదరగొట్టడానికి అప్సరసలు రావడం వంటి కథనాలూ ఎన్నో. అలాంటి వారు యోగవిద్యతో దివ్యదృష్టి వంటి శక్తులను పొందినట్టు విన్నపుడు అవన్నీ కట్టుకథలుగా కొట్టిపారేసే వాళ్లు ఎందరో. కానీ, మన వెనుకటి తరం వారి కండ్లముందే ధ్యానసాధనలో ఎంతో శక్తిని కనబరిచిన వారిని గురించి వింటున్నప్పుడు అంతర్గత శక్తుల గొప్పతనం అర్థమవుతుంది. ధ్యానంలో పరిసరాలను, లోకాన్నే మరిచిపోయేవాళ్లు ఇప్పటికీ ఎందరో. కానీ, ఆ వేళ వారి శ్వాస, నాడీ స్పందనలు మాత్రం యథాప్రకారం ఉంటాయి. మొత్తంగా అదొక సమాధి స్థితి.

నిపుణ — విద్య ఉద్యోగ సమాచారం

హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి (డీఎంహెచ్‌వో) బస్తీ దవాఖానాల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేశారు.

ఎయిర్‌ఫోర్స్‌లో

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఏఎఫ్)లో కింది పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

- **మొత్తం ఖాళీలు:** 5
- **పోస్టులవారీగా ఖాళీలు:** జూనియర్ క్లర్క్, అసిస్టెంట్ మేనేజర్.
- **అర్హతలు:** సంబంధిత సబ్జెక్టుల్లో డిగ్రీ ఉత్తీర్ణత, కంప్యూటర్ నాలెడ్జ్, అనుభవం ఉండాలి.
- **వయస్సు:** మార్చి 30 నాటికి 25 ఏండ్లు మించరాదు.
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 17
- **వెబ్‌సైట్:** https://indianairforce.nic.in

బస్తీ దవాఖానాల్లో ఖాళీలు

- **మొత్తం ఖాళీలు:** 152
- ఈ పోస్టులు నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కింద మంజూరుయ్యాయి.
- **పోస్టు:** మెడికల్ ఆఫీసర్లు-94
- **అర్హతలు:** ఎంబీబీఎస్ ఉత్తీర్ణత. టీఎస్/ఏపీ మెడికల్ కౌన్సిల్‌లో రిజిస్టరై ఉండాలి.
- **జీతం:** నెలకు రూ.42,000/-
- **పోస్టు:** స్టాఫ్ నర్స్-58 ఖాళీలు
- **అర్హతలు:** జీఎన్ఎం లేదా బీఎస్సీ నర్సింగ్ ఉత్తీర్ణత. నర్సింగ్ కౌన్సిల్‌లో రిజిస్టర్ అయి ఉండాలి.
- **జీతం:** నెలకు రూ. 21,000/-
- **వయస్సు:** 2020, జూలై 1 నాటికి 18- 24 ఏండ్లు మించరాదు. ఎస్సీ/ఎస్టీ, బీసీలకు ఐదేండ్లు, పీహెచ్‌సీ అభ్యర్థులకు పదేండ్లు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక విధానం:** రాతపరీక్షలో సాధించిన మార్కులు, వయస్సు ఆధారంగా.
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 24
- **చిరునామా:** జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి కార్యాలయం, నాలుగో అంతస్తు, ఎన్‌టీపీసీ బిల్డింగ్, ప్యాట్నీ, సికింద్రాబాద్, హైదరాబాద్ జిల్లా.
- **వెబ్‌సైట్:** https://hyderabad.telangana.gov.in

రంగారెడ్డి జిల్లాలో

రంగారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి (డీఎంహెచ్‌వో) బస్తీదవాఖానాల్లో ఒప్పంద ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.

- **మొత్తం ఖాళీలు:** 52
- **పోస్టులవారీగా ఖాళీలు:** మెడికల్ ఆఫీసర్లు-21, స్టాఫ్ నర్స్-31.
- **అర్హతలు:** స్టాఫ్ నర్స్ పోస్టులకు జీఎన్ఎం/బీఎస్సీ నర్సింగ్, మెడికల్ ఆఫీసర్ పోస్టులకు ఎంబీబీఎస్ ఉత్తీర్ణత, అనుభవం.
- **ఎంపిక విధానం:** రాతపరీక్షలో సాధించిన మార్కులు, వయస్సు ఆధారంగా.
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 24
- **వెబ్‌సైట్:** http://www.rangareddy.telangana.gov.in

ఎన్ఆర్ఆర్ఎంఎస్‌లో

నేషనల్ రూరల్ రిక్రియేషన్ మిషన్ సొసైటీ (ఎన్ఆర్ఆర్ఎంఎస్) దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ కింద తెలంగాణలో కాంట్రాక్టు ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 1466
- **పోస్టులవారీగా ఖాళీలు:** డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ ఆఫీసర్-16, అకౌంట్స్ ఆఫీసర్-19, టెక్నికల్ అసిస్టెంట్-33, డేటా మేనేజర్-48, ఎంఐఎస్ మేనేజర్-62, ఎంఐఎస్ అసిస్టెంట్-214, మల్టీ టాస్కింగ్ అఫీషియల్-228, కంప్యూటర్ ఆపరేటర్-312, ఫీల్డ్ కోఆర్డినేటర్-278, ఫెసిలిటేటర్లు-256.
- **అర్హతలు:** పోస్టుని బట్టి డిప్లొమా, గ్రాడ్యుయేషన్, సంబంధిత సబ్జెక్టుల్లో పీజీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** రాతపరీక్ష, కంప్యూటర్ ప్రొఫిషియన్సీ టెస్ట్ ద్వారా
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 5
- **వెబ్‌సైట్:** https://www.nrrmsociety.com

40 ఓవర్లలో 406

భారీ స్కోర్ల మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై ఇంగ్లండ్ గెలుపు

డర్బన్: ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న టీ20 సిరీస్ రసవత్తరంగా సాగుతున్నది. తొలి మ్యాచ్‌లో ఒక పరుగు తేడాతో సఫారీ జట్టు విజయం సాధిస్తే.. రెండో టీ20లో రెండు పరుగుల తేడాతో ఇంగ్లిష్ జట్టు గెలుపొందింది. శుక్రవారం రాత్రి జరిగిన భారీ స్కోర్ల మ్యాచ్‌లో మొత్తం 28 సిక్సర్లు నమోదు కాగా.. ఇంగ్లండ్ బౌలర్ టామ్ కరన్ ఇన్నింగ్స్ చివరి రెండు బంతులకు వికెట్లు పడగొట్టడంతో పర్యాటక జట్టు విజయం సాధించింది. దీంతో సిరీస్ 1-1తో సమమైంది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత ఓవర్లలో 7 వికెట్లకు 204 పరుగులు చేసింది. బెన్ స్టోక్స్ (47 నాటౌట్; 4 ఫోర్లు, 2 సిక్సర్లు), రాయ్ (40; 3 ఫోర్లు, 2 సిక్సర్లు), మొయిన్ అలీ (11 బంతుల్లో 39; 3 ఫోర్లు, 4 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. అనంతరం లక్ష్యఛేదనలో దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 7 వికెట్లకు 202 పరుగులు చేసింది. కెప్టెన్ డికాక్ (22 బంతుల్లో 65; 2 ఫోర్లు, 8 సిక్సర్లు), డసెన్ (43; 2 ఫోర్లు, 3 సిక్సర్లు) విజృంభించినా చివర్లో ఒత్తిడికి లోనైన ప్రొటీస్ జట్టు ఓటమి పాలైంది.

బుమ్రా (2/18)

బౌలర్లు భళా

షమీ (3/17)

అదరగొట్టిన షమీ, బుమ్రా, ఉమేశ్

న్యూజిలాండ్ ఎలెవన్ 235 ఆలౌట్.. భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 59/0

హామిల్టన్: బ్యాటింగ్‌లో ఒకరిద్దరు మినహా మిగిలిన వాళ్లు విఫలమవడంతో ఓ మోస్తారు స్కోరుకే పరిమితమైన భారత్.. బౌలింగ్‌లో సమిష్టిగా సత్తాచాటింది. ఫలితంగా ప్రాక్టీస్ మ్యాచ్ (మూడు రోజులు) తొలి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ ఎలెవన్ 235 పరుగులకు ఆలౌటైంది. మహమ్మద్ షమీ (3/17), జస్ప్రీత్ బుమ్రా (2/18), ఉమేశ్ యాదవ్ (2/49), నవ్‌దీప్ సైనీ (2/58) ధాటికి ఆ జట్టు వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయి తక్కువ స్కోరుకే పరిమితమైంది. కూపర్ (40) టాప్ స్కోరర్. స్వింగ్‌కు సహకరిస్తున్న పిచ్‌పై బుమ్రా, షమీ ప్రత్యర్థిని ఆటాడించారు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్.. శనివారం ఆట ముగిసే సమయానికి 7 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 59 పరుగులు చేసింది. చేతిలో 10 వికెట్లు ఉన్న భారత్ ప్రస్తుతం 87 పరుగుల ఆధిక్యంలో ఉంది.

బెంబేలెత్తించిన బుమ్రా, షమీ

వన్డే సిరీస్‌లో ఒక్క వికెట్ పడగొట్టలేకపోయిన యార్కర్ కింగ్ జస్ప్రీత్ బుమ్రా ప్రాక్టీస్ మ్యాచ్‌లో అదరగొట్టాడు. రెండో ఓవర్‌లోనే యాంగ్ (2)ను ఔట్ చేసిన అతడు.. అలెన్ (20) వికెట్ కూడా తన ఖాతాలో వేసుకున్నాడు. తొలి స్పెల్‌లో ఉమేశ్ యాదవ్ భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. దీంతో బంతి నందుకున్న షమీ తన తొలి ఓవర్‌లోనే సీఫర్ట్ (9)ను పెవిలియన్ బాట పట్టించాడు. మధ్యలో ఉమేశ్ యాదవ్.. రవీంద్ర (34)ను ఔట్ చేయడంతో ఆ జట్టు 82 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో బ్రూస్ (31), కూపర్ కాస్త పోరాడారు. ఐదో వికెట్‌కు 51 పరుగులు జోడించాక సైనీ ఈ భాగస్వామ్యాన్ని విడదీశాడు. కాసేపటికి షమీ వరుస ఓవర్లలో కూపర్, నీషమ్ (1)ను ఔట్ చేసి న్యూజిలాండ్ ఎలెవన్‌ను గట్టి దెబ్బకొట్టాడు. టెయిలెండర్లతో కలిసి కొన్ని విలువైన పరుగులు జోడించిన కెప్టెన్ డారిల్ మిషెల్ (32)ను ఉమేశ్ యాదవ్ డగౌట్ బాట పట్టించాడు. కాసేపటికి సైనీ.. క్లీవర్ (13) ఆట కట్టించగా.. సోధి (14) వికెట్ పడగొట్టిన అశ్విన్ న్యూజిలాండ్ ఎలెవన్ ఇన్నింగ్స్‌కు తెరదించాడు. దీంతో భారత్‌కు 28 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది.

దంచికొట్టిన ఓపెనర్లు

మొదటి ఇన్నింగ్స్‌లో విఫలమై తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న ఓపెనర్లు పృథ్వీ షా, మయాంక్ అగర్వాల్ ఈసారి విజృంభించారు. వచ్చీ రావడంతోనే బౌండ్రీలతో విరుచుకుపడి.. పరుగుల వరద పారించారు. టిక్నర్ వేసిన తొలి ఓవర్‌లో పృథ్వీ రెండు ఫోర్లు బాదితే.. అతడి మరుసటి ఓవర్‌లో మయాంక్ అదే శిక్ష వేశాడు. ఈ సారి కుగ్‌లిన్ ఓవర్‌లో షా 6,4 దంచితే.. అతడి మరుసటి ఓవర్‌లో మయాంక్ 6,4,4 కొట్టాడు. ఫలితంగా రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ వికెట్ నష్టపోకుండా 59 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కలుపుకొని టీమ్‌ఇండియా ఓవరాల్‌గా 87 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. ఆదివారం ఆటకు ఆఖరి రోజు.

అప్పుడే విమర్శలా..

రెండు, మూడు మ్యాచ్‌ల్లో రాణించలేకపోవడంతోనే జస్ప్రీత్ బుమ్రా ప్రతిభను తక్కువ అంచనా వేయడం సరైంది కాదని సహచర పేసర్ మహమ్మద్ షమీ పేర్కొన్నాడు. వన్డే సిరీస్‌లో ఆకట్టుకోలేకపోయినప్పటికీ బుమ్రా ప్రమాదకర బౌలర్ అని, గతంలో ఎన్నో మ్యాచ్‌ల్లో జట్టుకు విజయాన్నందించాడని గుర్తుచేశాడు. 'గత కొన్ని మ్యాచ్‌ల్లో అతడి ప్రదర్శన గొప్పగా సాగకపోవచ్చు. కానీ అంతకుముందు అతడు ఎన్నో అద్భుత ప్రదర్శనలు చేసి ఒంటి చేత్తో మ్యాచ్‌లు గెలిపించాడు. అతడు సాధించిన ఘనతలను అంత త్వరగా ఎలా మర్చిపోతారో అర్థం కావడం లేదు. ఒకరిపై కామెంట్ చేయడం చాలా సులువు. గాయం తర్వాత తిరిగి పుంజుకోవడం ఎంత కష్టమో నాకు తెలుసు. అనుభవం పెరుగుతున్న కొద్ది సవాళ్లను ఎదుర్కొనే శక్తి వస్తుంది. సైనీ చక్కటి బంతులేస్తున్నాడు. అతడిని సానబెడితే మరింత మెరుగవుతాడు' అని షమీ పేర్కొన్నాడు.

వన్డే, టీ20 ప్రపంచకప్ కంటే అదే ఎక్కువ..

ఐసీసీ టెస్టు చాంపియన్‌షిప్‌పై పుజారా వ్యాఖ్య

అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) తొలిసారి ప్రవేశపెట్టిన టెస్టు చాంపియన్‌షిప్ నెగ్గడం.. వన్డే, టీ20 ప్రపంచకప్‌లు సాధించడం కంటే పెద్ద ఘనత అని భారత టెస్టు బ్యాట్స్‌మన్ చతేశ్వర్ పుజారా అభిప్రాయపడ్డాడు. చాంపియన్‌షిప్‌లో ఇప్పటి వరకు ఆడిన అన్ని మ్యాచ్‌లూ నెగ్గి 360 పాయింట్లతో పట్టికలో అగ్రస్థానంలో ఉన్న భారత్.. ఈ నెల 21 నుంచి న్యూజిలాండ్‌తో రెండు టెస్టుల సిరీస్ ఆడనుంది. ఈ నేపథ్యంలో పుజారా మాట్లాడుతూ.. 'టెస్టు చాంపియన్‌షిప్ నెగ్గితే.. నా దృష్టిలో అది వన్డే, టీ20 ప్రపంచకప్‌ల కంటే ఎక్కువే. ఎందుకంటే క్రికెట్‌లో అత్యుత్తమ ఫార్మాట్ టెస్టులే. దిగ్గజ ఆటగాళ్లెవరిని అడిగినా మీకు ఇదే సమాధానం వస్తుంది. మాజీ, తాజా ఆటగాళ్లు కూడా టెస్టులే బెస్ట్ అని ఒప్పుకుంటారు. చాంపియన్‌షిప్‌లో కేవలం స్వదేశంలో మ్యాచ్‌లు నెగ్గితే సరిపోదు. పాయింట్లు సాధించాలంటే విదేశాల్లో కూడా సత్తాచాటాల్సిందే. రెండేండ్లు నిలకడైన ప్రదర్శన చేసిన జట్టే ఫైనల్ చేరుతుంది' అని చెప్పుకొచ్చాడు.

స్కోరు బోర్డు

భారత్ తొలి ఇన్నింగ్స్: 265, **న్యూజిలాండ్ ఎలెవన్ తొలి ఇన్నింగ్స్:** యాంగ్ (సి) పంత్ (బి) బుమ్రా 2, రవీంద్ర (సి) పంత్ (బి) ఉమేశ్ 34, సీఫర్ట్ (సి) పంత్ (బి) షమీ 9, అలెన్ (బి) బుమ్రా 20, కూపర్ (సి) మయాంక్ (బి) షమీ 40, బ్రూస్ (బి) సైనీ 31, డారిల్ (సి) పృథ్వీ (బి) ఉమేశ్ 32, నీషమ్ (బి) షమీ 1, క్లీవర్ (బి) సైనీ 13, కుగ్‌లిన్ (నాటౌట్) 11, సోధి (సి) పుజారా (బి) అశ్విన్ 14, **ఎక్స్‌ట్రాలు:** 28, **మొత్తం:** 74.2 ఓవర్లలో 235 ఆలౌట్. **వికెట్ల పతనం:** 1-11, 2-36, 3-70, 4-82, 5-133, 6-155, 7-161, 8-204, 9-213, 10-235, **బౌలింగ్:** బుమ్రా 11-3-18-2, ఉమేశ్ 13-1-49-2, షమీ 10-5-17-3, సైనీ 15-2-58-2, అశ్విన్ 15.2-2-46-1, జడేజా 10-4-25-0.

భారత్ రెండో ఇన్నింగ్స్: పృథ్వీ షా (నాటౌట్) 35, మయాంక్ (నాటౌట్) 23, **ఎక్స్‌ట్రాలు:** 1, **మొత్తం:** 7 ఓవర్లలో 59/). **బౌలింగ్:** టిక్నర్ 3-0-19-0, కుగ్‌లిన్ 3-0-34-0, జాన్సన్ 1-0-6-0.

భావనకు ఒలింపిక్స్ బెర్త్

20కిలోమీటర్ల రేస్‌వాక్‌లో టోక్యో విశ్వక్రీడలకు అర్హత

జాతీయ చాంపియన్‌షిప్‌లో 'రికార్డు' స్వర్ణం

రాంచీ: 20 కిలోమీటర్ల రేస్ వాకర్ భావన జాట్ చరిత్ర సృష్టించింది. ఎలాంటి అంచనాలు లేకుండా బరిలోకి దిగిన ఆమె టోక్యో ఒలింపిక్స్‌లో బెర్త్ దక్కించుకుంది. జాతీయ రికార్డును సైతం బద్దలు కొట్టి.. విశ్వక్రీడలకు ఈ విభాగంలో అర్హత సాధించిన రెండో భారతీయ మహిళా అథ్లెట్‌గా నిలిచింది. ఆదివారం ఇక్కడ జరిగిన జాతీయ చాంపియన్‌షిప్ 20కిలోమీటర్ల రేస్‌వాక్‌లో భావన జాట్ గంటా 29నిమిషాల 54సెకన్లలోనే లక్ష్యాన్ని చేరుకొని ఒలింపిక్స్ అర్హత సమయాన్ని(1:31:00) సునాయాసంగా అందుకుంది. జాతీయ రికార్డును నెలకొల్పడంతో పాటు స్వర్ణ పతకంతో మెరిసింది. గతేడాది అక్టోబర్‌లో జరిగిన జాతీయ ఓపెన్ చాంపియన్‌షిప్‌లో (1:38.30)లో నమోదు చేసిన ప్రదర్శన కంటే.. ఎనిమిది నిమిషాలను భావన మెరుగుపరుచుకోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ప్రియాంక గోస్వామి (1:31.36) కాస్తలో ఒలింపిక్స్ బెర్త్‌ను మిస్ చేసుకొని, రజతంతో సరిపెట్టుకుంది. పురుషుల విభాగంలో సందీప్ కుమార్ స్వర్ణం సాధించినా.. ఒలింపిక్స్ మార్క్‌ను అందుకోలేకపోయాడు.

జోష్నకు 18వ నేషనల్ టైటిల్

చెన్నై: స్టార్ స్క్వాష్ ప్లేయర్ జోష్నా చినప్ప 18వసారి జాతీయ చాంపియన్ టైటిల్ గెలుచుకుంది. తమిళనాడు వేదికగా జరిగిన సీనియర్ నేషనల్ చాంపియన్‌షిప్ మహిళల సింగిల్స్ ఫైనల్లో జోష్న 3-1 (8-11, 11-6, 11-4, 11-7)తో తన్వీ ఖన్నాపై విజయం సాధించింది. దాదాపు రెండు దశాబ్దాలుగా భారత స్క్వాష్‌ను ముందుండి నడిపిస్తున్న జోష్న శనివారం జరిగిన తుదిపోరులో తొలి గేమ్ కోల్పోయాక అద్భుతంగా పుంజుకొని మూడు గేమ్‌లు నెగ్గి విజేతగా నిలిచింది. పురుషుల విభాగంలో సౌరవ్ ఘోషల్ 3-0 (11-6, 11-5, 11-6)తో అభిషేక్‌పై గెలిచి 13వ సారి విజేతగా నిలిచాడు.

హైదరాబాద్‌కు డిమోషన్

పాయింట్ల పట్టికలో ఆఖరి స్థానంతో గ్రూపు-సికి.. విదర్భతో మ్యాచ్ డ్రా

హైదరాబాద్: ప్రతిష్ఠాత్మక రంజీ ట్రోఫీ 2019-20 సీజన్‌లో 8మ్యాచ్‌ల్లో ఒక్కటంటే ఒక్కటి గెలిచిన హైదరాబాద్ జట్టు ఎలైట్ ఏ,బీ గ్రూపు నుంచి ఉద్వాసనకు గురైంది. ఈ గ్రూప్ పాయింట్ల పట్టికలో చిట్టచివరి స్థానంలో నిలువడంతో గ్రూప్-సికి పడిపోయింది. ఇక్కడి ఉప్పల్ మైదానంలో విదర్భతో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌ను హైదరాబాద్ డ్రా చేసుకున్నా ఫలితం లేకపోయింది. మ్యాచ్ చివరి రోజైన శనివారం కొల్లా సుమంత్(65నాటౌట్), మహమ్మద్ సిరాజ్(46) రాణించడంతో ఆతిథ్య జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 244 పరుగులు చేసి ఆలౌటైంది. 184 పరుగుల లక్ష్యఛేదనలో విదర్భ చివరికి మూడు వికెట్లు కోల్పోయి 116 పరుగులు చేయడంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. కాగా, గుజరాత్, బెంగాల్, కర్ణాటక, సౌరాష్ట్ర, ఆంధ్ర, జమ్ముకశ్మీర్, ఒడిశా జట్లు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాయి.

ఎందుకీ దుస్థితి..?

ఘనమైన క్రికెట్ చరిత్ర.. భారత్‌కు ఎందరో దిగ్గజాలను అందించిన ఘనత.. గులాం అహ్మద్, ఎంఎల్ జయసింహా లాంటి లెజెండ్‌లు ఆడిన చరిత ఉన్న హైదరాబాద్ రంజీ జట్టు పరిస్థితి ప్రస్తుతం దీనావస్థకు చేరుకుంది. ఈ సీజన్ లీగ్ దశలో 8 మ్యాచ్‌ల్లో ఆరింటిలో ఓడి చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా అవమానకరంగా టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఇందులో మూడు ఇన్నింగ్స్ ఓటములు ఉండడం మరింత బాధాకరం. ఓ మ్యాచ్ మాత్రమే గెలిచి, మరొకటి డ్రా చేసుకొని కేవలం ఏడు పాయింట్లతో 18 జట్లు ఉన్న ఎలైట్ గ్రూప్-ఏ,బీ పట్టికలో హైదరాబాద్ ఆఖరి స్థానంలో నిలిచింది. దీంతో ఎలైట్ గ్రూప్ నుంచి ఉద్వాసనకు గురై గ్రూప్-సికి పతనమైంది. కాగా, రెండుసార్లు చాంపియన్ హైదరాబాద్ రంజీ జట్టుకు ఈ దుస్థితి ఎందుకు పట్టిందన్నది ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది. అర్హత లేని అర్జున్ యాదవ్‌ను కోచ్‌గా నియమించడం వల్లే హైదరాబాద్ జట్టు వరుస పరాజయాలు మూటగట్టుకుంటున్నదని ఈ సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. విజయ్ హజారే ట్రోఫీ, ముస్తాక్ అలీ టోర్నీల్లోనూ జట్టు పేలవ ప్రదర్శన చేసినా అర్జున్ యాదవ్‌నే కొనసాగించడంపై అప్పట్లోనే ఎన్నో ప్రశ్నలు తలెత్తాయి. అర్జున్‌తో పాటు సహాయక సిబ్బందిని కొనసాగించడంపైనా కొందరు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. దీంతోపాటు, హెచ్‌సీఏలో రాజకీయాల వల్ల అంబటి రాయుడు వంటి ప్రతిభావంతుడైన సీనియర్ ప్లేయర్ వెళ్లిపోవడమూ జట్టును దెబ్బతీసింది. కోచ్‌ను మార్చాలని అతడు చెప్పినా ఎవరూ పట్టించుకోలేదు. రాయుడు ఉదంతంతో హెచ్‌సీఏలో రాజకీయాలు ఏ స్థాయిలో జరుగుతున్నాయో అర్థమవుతుందన్నదని, ఇలాగైతే జట్టుకు కష్టమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. హెచ్‌సీఏ అధ్యక్షుడిగా గతేడాది పీఠమెక్కిన మహమ్మద్ అజారుద్దీన్ పరిస్థితులు చక్కదిద్దుతాడని, కఠిన నిర్ణయాలు తీసుకొని జట్టును గాడిలో పెడతారని అందరూ ఆశించినా... దురదృష్టవశాత్తు అలాంటిది జరగలేదు. పరిపాలనాపరంగా నియామకాలు, హామీలు నెరవేర్చడం వంటి అంశాలపైనే ఆయన దృష్టి సారించడంతో హైదరాబాద్ రంజీ జట్టు ఘోర ప్రదర్శనను కొనసాగించింది.

- నమస్తే తెలంగాణ క్రీడా విభాగం


శనివారం ముంబై లాక్మే ఫ్యాషన్ వీక్‌లో ర్యాంప్‌పై హొయలొలికిస్తున్న భారత వన్డే కెప్టెన్ మిథాలీ రాజ్

లక్ష్యసేన్ అదరగొట్టినా..

ఆసియా టీమ్ చాంపియన్‌షిప్ సెమీస్‌లో భారత్ ఓటమి

మనీలా(ఫిలిప్పీన్స్): ఆసియా గేమ్స్ చాంపియన్ జొనాథన్ క్రిస్టీని యువ షట్లర్ లక్ష్యసేన్ మట్టికరిపించినా భారత పురుషుల జట్టుకు ఓటమి తప్పలేదు. దీంతో ఆసియా టీమ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో మన జట్టు కాంస్యంతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. శనివారం ఇక్కడ జరిగిన సెమీ ఫైనల్లో భారత్ 2-3తేడాతో డిఫెండింగ్ చాంపియన్ ఇండోనేషియా చేతిలో ఓడింది. సింగిల్స్‌లో భారత యువ షట్లర్, 31వ ర్యాంకర్ లక్ష్యసేన్ 21-18, 22-20తో ఏడో ర్యాంకర్ జొనాథన్‌ను రెండో మ్యాచ్‌లో మట్టికరిపించాడు. అంతకుముందు సాయిప్రణీత్ 6-21తో గింటింగ్‌పై మ్యాచ్‌లో వెనుకబడిన సమయంలో గాయం కారణంగా మధ్యలోనే వైదొలిగాడు. డబుల్స్‌లో అర్జున్ - ధ్రువ్ జోడీ 10-21, 21-14, 21-23తో అహ్సన్ - సెటివాన్ జంట చేతిలో ఓడింది. ఆ తర్వాత శుభంకర్ డే 21-17, 21-15తో హిరెన్ రుస్టావిటోకు షాకివ్వడంతో భారత్ 2-2తో స్కోర్లను సమం చేయగలిగింది. నిర్ణయాత్మక పురుషుల డబుల్స్‌లో భారత జోడీ చిరాగ్ శెట్టి - లక్ష్యసేన్ 21-6, 13-21తో ప్రపంచ నంబర్‌వన్ జంట ఫెర్నాడి - సంజయ సుకాముల్జో చేతిలో ఓడిపోయింది. దీంతో భారత జట్టు కాంస్య పతకంతో సరిపెట్టుకుంది.